ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
29-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 57, పేజీలు : 12 వెల : 6.50

18 ఔషధ కంపెనీల లైసెన్స్‌లు సస్పెన్షన్

వడదెబ్బకు విద్యార్థి మృతి: రూ.115 కోట్ల పరిహారం



# ఆకాశంలో అద్భుతం

## భూమికి చేరువగా 5గ్రహాలు

## ఒకే కక్ష్యలోకి వచ్చిన బుధుడు, శుక్రుడు, అంగారకుడు, బృహస్పతి, యురేనస్

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఆకాశంలో అద్భుతం గోచరించింది. మంగళవారం సాయంత్రం ఐదు గ్రహాలు ఒకే కక్ష్యలో కనువిందుచేసాయి. సూర్యాస్తమయం తర్వాత చంద్రడికి చేరువగా ఈ గ్రహాలను వీక్షించేవిధంగా కనిపించాయి. గురుడు, బుధుడు,శుక్రుడు, అంగారకుడు, వరుణగ్రహాలు దర్శనమిచ్చినట్లు ఖగోళ నిపుణులు వెల్లడించారు. ఈ గ్రహాలు రాత్రిపూట ఆకాశంలో కనిపించినప్పటికీ ఇవి ఒకే సరళరేఖపై కనిపించలేదు. బూమికి చేరువగా ఉండే గ్రహమైన శుక్రుడు, సౌరవ్యవస్థలో పెద్దగ్రహమైన గురుడు మరోసారి ఆకాశంలో కనువిందుచేసారు. గతంతో పోలిస్తే ఈసారి ఒకదానికొకటి దూరంగా ఈ రెండు గ్రహాలు కనిపించినట్లు ఖగోళ శాస్త్రజ్ఞులు అంచనా వేసారు. రాత్రిపూట తక్కువ వెలుతురు ఉండే గ్రామీణ ప్రాంతాల్లో వీటిని ≫2

# నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

రాష్ట్ర స్థాయిలో వర్సిటీ, జిల్లా స్థాయిలో సంస్థలు
175 నియోజకవర్గాల్లో 192 కళాశాలలు
స్కిల్ డెవలప్‌మెంట్‌కు బడ్జెట్‌లో రూ.1167 కోట్లు: సిఎం జగన్



**విజయవాడ. మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి విద్యకు ఏపీ ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుంది. తాజా బడ్జెట్‌లో స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1167కోట్లును రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది.రాష్ట్రంలో మానవవనరులను సద్వినియోగం చేసే దిశలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు సీఎం వైఎస్ జగన్ స్థిర నిర్ణయంతో ఉన్నారు.యువతరం విద్య పూర్తయిన తరువాత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లేని వ్యవస్థను రాష్ట్రంలో తీసుకుని వస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిస్పష్టం చేసారు. ఆ దిశలో అధికారులకు సీఎం జగన్ ఎప్పటికి ఆదేశాలు జారీ చేస్తున్నారు.ఈ సందర్భంలో ఆయన యువతకు చదువులు పూర్తయిన వెంటనే ఉపాధి,ఉద్యోగ అవకాశాలు లభించేరీతిల చర్యలు చేపట్టాల్సి వుందన్నారు.ఇందులో భాగంగా జిల్లా (పార్లమెంటు నియో జక వర్గం) ఒక నైపుణ్యాభివృద్ధి,కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 33కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలన్నారు.రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం,జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు, 175 నియోజకవర్గాల్లో 192 నైపుణ్య కళాశాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు.కళాశాల విద్యను పూర్తి చేసుకుని వచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధి అవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.వీటన్నింటి ద్వారా వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోర్సులు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవ ≫2



## అమరావతిపై విచారణ జులై 11కు వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విషయంలో విచారణను త్వరగా చేపట్టాలన్న ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం స్పందించలేదు. ఈ కేసు విచారణను జూలై11న తొలికేసుగా విచారణకు తీసుకుంటామని జస్టిస్ కేఎం జోసెఫ్, జస్టిస్ బివి నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి రాజధానిని నిర్ణయించే అధికారం లేదన్న హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని ఏపీ ప్రభుత్వ న్యాయవాదులు మంగళవారం ఈ కేసు విచారణ సందర్భంలో ధర్మాసనాన్ని అభ్యర్థించారు.అందుకు ధర్మాసనం నిరాకరించింది.ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో రద్దు చేసిన చట్టాలపై తీర్పు ఇవ్వడం సహేతుకం కాదని,రాజ్యాంగం ప్రకారం మూడు వ్యవస్థలు తమ అధికార పరిధుల్లో పనిచేయాలన్నారు. శాసన, పాలన వ్యవస్థ అధికారాల్లోకి ≫2

## వైద్యం వికటించి ఒకరు మృత్యువాత

### నెల్లూరు జిల్లాలో దారుణం

**సైదాపురం(నెల్లూరు), మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సైదా పురంలో ఆర్ఎంపి వైద్యుడు ఇచ్చిన ఇంజక్షన్ వికటించి ఓ వ్యక్తి మృతి చెందాడు.పోలీసుల కథనం మేరకు మండల పరిధిలోని లింగసముద్రం గ్రామ అరుంధతీయవాడకు చెందిన తాడి శ్రీనివాసులు(56) కాలుకు పాతగాయం ఉండటంతో చికిత్స కోసం సైదాపురంలోని ప్రజావైద్యశాల నిర్వాహకుడు ఆర్ఎంపి ప్రసాద్‌ను ఆశ్రయించాడు.అయితే ఇంజక్షన్ అంటే భయం ఉందని గాయం తగ్గేందుకు మందులు రాసివ్వాలని అడిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే గాయం మానాలంటే ఇంజక్షన్ తప్పదని ≫2

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీగ్రూప్-1మెయిన్స్ పరీక్ష వాయిదా పడింది. ఏప్రిల్23 నుంచి 29వ వరకు జరగాల్సిన గ్రూప్-1 మెయిన్స్‌ను జూన్ మొదటివారానికి ఏపీపీఎస్సీ వాయిదా వేసింది. జూన్ 3 నుంచి 9 వరకు ఈ పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది.2022 సివిల్స్ ఫేజ్-3 ఇంటర్వ్యూలు ఏప్రిల్ 24 నుంచి మే 18 వరకు ప్రకటించడంత గ్రూప్-1 మెయిన్ వాయిదా వేయాల్సి వచ్చిందని ఏపీపీఎస్సీ తెలి పింది.ఈ ఇంటర్వ్యూల షెడ్యూల్‌ను యూపీఎస్సీ విడుదల చేసినట్లు ≫2

# జోరుగా 'అసాంఘికం'

విచ్చలవిడిగా గుట్కా, గంజాయి, అక్రమ మద్యం అమ్మకాలు
రాత్రి పగలూ తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా



నెలనెలా వసూళ్లు చేస్తుండడం వల్లనే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు

**తుళ్లూరు, మార్చి28, ప్రభాతవార్త:** కృష్ణమ్మ పరవళ్ల మధ్య..ఇసుక తెన్నెల్లో..జూదంజోరుగాసాగు తుంది. పేక ముక్క కోతలు..గ్లాసుల గలగల మధ్య.. ఇసుక అక్రమ రవాణా..కోడి పందేలు కూడా పెట్రేగిపోతున్నాయి.అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తుండడంతో అడిగేవారె వరూ.. అడ్డుకునేదవరూ.. అన్నట్టు సాగుతుంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎటువంటి జంకు గొంకు లేకుండా ఇసుక దిబ్బల్లో విందుసౌకర్యాల మధ్య సేద తీరుతూ పందేలకు సై అంటున్నారు. ఈ వ్యవహారాల్లో స్థానిక అధికారులకు వాటాలు కూడా ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల ఉదాసీన వైఖరితో అధికార పార్టీ నేతల సహకారంతో ఇష్టానుసారంగా ఉద్దండరాయునిపాలెం,వెంకటపాలెం, లింగాయపాలెం, బోరుపాలెం, అబ్బరాజుపాలెం, వడ్డమాను, విట్ యూనివర్శిటీ సమీప గ్రామాల్లో భారీఎత్తున కోతముక్క, కోడిపందేలు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం మద్యాన్ని మాఫీ చేస్తాం, జూదాన్ని అణిచివేస్తాం, అసాంఘిక కార్యకలాపాలను అరికడతామని కట్టుదిట్టమైన చట్టాలు తీసుకురావడమే కాక ప్రత్యేకబృందాలను సైతం తీసుకొచ్చారు. కానీ సీఎం జగన్ నివాసానికి కూతవేటు దూరంలో ఉన్న తుళ్లూరు మండలంలో పలువురి అండతో పేకాట, లోన బయట,కోతముక్క, కోడిపందేలు జరగు తుండడంతో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.

**అర్జన కోసం అడ్డదారులు:** అక్రమార్జన కోసం అధికారులు అడ్డదారులు తొక్కుతున్నారన్న విమర్శలు వెల్లువత్తుతున్నాయి. గుట్కా, గ్యాంబ్లింగ్, చౌకబియ్యం, ఇసుక అక్రమరవాణా తదితర వాటిని ఆదాయ వనరులుగా మలుచుకున్నారు. పేదల బియ్యాన్నిఅక్రమంగా తరలించే క్రమంలో ఆ బియ్యాన్ని పట్టుకున్న సందర్భంలో లోతైన విచారణ చేయకుండా పట్టుబడిన వారిని అరెస్టు చూపి, ఆ బియ్యాన్ని సంబంధిత అధికారులకు అప్పజెప్పడంతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇక్కడే భారీ ఎత్తున కాసులు మారుతున్నాయన్న విమర్శలున్నాయి.

పగలూ,రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా రాజధాని ప్రాంతంలోని పలు గ్రామాల నుంచి అక్రమ ఇసుక రవాణా 24 గంటలు జరుగుతుంది. పట్టపగలు ప్రధాన రహదారులపై భారీ ఎత్తున లారీలు వెళుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.రాత్రుళ్ల రాజధాని గ్రాముల్లో నల్లమట్టి తవ్వకాలు చేస్తూ అక్రమంగా అమ్మేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా అక్రమ మద్యం రవాణా సాగుతుంది. ఇతర రాష్ట్రాలనుంచి అక్రమంగా దిగుమతి చేసుకున్న మద్యం రాజధాని గ్రామాల్లో అధిక ధరలకు విక్రయిస్తూ పెద్ద మొత్తంలో సొమ్ముకుంటున్నారు. దీనికి తోడు గ్రామాల్లో బెల్టు షాపులు కూడా అందుబాటులో ఉంటున్నాయి. అక్రమ మద్యం, బెల్టుషాపు నిర్వాహకులు నెలనెలా స్థానిక అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవే కాకుండా గుట్కా, గంజాయి వ్యాపారాలు బహిరంగంగానే జరుగుతున్నాయి.

పక్కా సమాచారం వస్తే దాడులు చేస్తున్న ఎస్ఈబీ స్థానిక యంత్రాంగం చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నందువలనో..నెలనెలా వసూళ్లు చేయడం వలనో.అసాంఘిక కార్యాకలాపాలపై ఎస్ఈబీ అధికారులకు పక్కా సమాచారం వెళ్లినప్పుడల్లా వారు ఆకస్మిక దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. స్థానిక పోలీసులకు తెలియకుండా ఎస్ఈబీ అధికారులు వచ్చి పేకాట శిబిరాలు, కోతముక్కలు, అక్రమ ఇసుకరవాణాపై కేసులు నమోదు చేస్తున్నారంటేపరిస్థితి ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. స్థానిక పోలీసులు అరకొర కేసులు నమోదు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఉన్నతాధికారులు ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలుతీసుకుని.. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తారని స్థానికులు ఆశిస్తున్నారు.

**పూర్తి వివరాలు తెలుసుకుని వివరణ తెలియజేస్తా: పోతురాజు, తుళ్లూరు డీఎస్పీ:** రాజధాని పరిధిలో ఇసుక అక్రమ రవాణా, కోతముక్క, కోడిపందేలు తదితర అంశాలపై పూర్తి వివరాలు తెలుసుకుని వివరణ తెలియజేస్తాను. ప్రస్తుతం కార్యాలయంలో అందుబాటులో లేను.



మంగళవారం సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ అన్బురాజన్

# పులివెందులలో కాల్పుల కలకలం

## ఒకరు మృతి, మరొకరికి తీవ్రగాయాలు

నిందితుడు వివేకా హత్యకేసులో ప్రధాన ముద్దాయికి దగ్గరి బంధువు

రూ.70వేల అప్పుకోసం నిండు ప్రాణం బలి





మృతిచెందిన దిలీప్‌కుమార్, కాల్పులు జరిపిన భరత్‌కుమార్ యాదవ్

**పులివెందుల, మార్చి 28, ప్రభాతవార్త :** పులివెందుల పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం తుపాకీ కాల్పుల సంఘటన కలకలంరేపింది. ఈ సంఘటనలో దిలీప్ కుమార్ (26)అనే యువకుడు మృతిచెందగా మహ బూబ్‌బాషా అనే మరో వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు.ఈ సంఘటన కేవలం రూ.70వేలఅప్పు కోసం నిండుప్రాణంబలైపోయింది. వివరాల్లోకి వెళ్తే పులివెందుల పట్టణంలో నివసిస్తున్న భర ≫2



మంగళవారం విశాఖలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశంలో పాల్గొన్న సిఎం జగన్

# విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ భేటీలు

## 57మంది అంతర్జాతీయ ప్రతినిధులు హాజరు

**విశాఖపట్నం, మార్చి 28,ప్రభాతవార్త :** జి20 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్‌గ్రూప్‌మీటింగ్ విశాఖ నగరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి 14 సభ్యదేశాలు, 8 అతిధిదేశాలు, 10 అంతర్జాతీయ సంస్థల నుండి 57 మంది ప్రతినిధులు హాజరయ్యారు. జి20ఐడబ్ల్యుజి సమావేశాలు భారత జి20 ప్రెసిడెన్సీలో 2023 ఇన్‌ఫ్రాస్టక్చర్ ఎజెండాపై చర్చలను మరింత ముందుకు తీసుకెళ్ళే లక్ష్యంతో ఉన్నాయి. ఐడబ్ల్యుజి సమావేశం యొక్క మొదటిరోజున 2023 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎజెండాలో వివరించిన ఇతరప్రాధాన్యతలతో పాటు, రేపటి ఆర్థిక నగరాలు,కలుపుకొని, స్థితిస్థాపకంగా, స్థిరమైన అనేప్రధాన ప్రాధాన్యతమై చర్చలు జరిగాయి. ఫైనాన్సింగ్ సిఈస్‌ఆఫ్ రేపటి కలుపుకొని, స్థితిస్థాపకంగా, సి ్థరమైన యొక్కప్రధానమైన నగరాలను ఆర్థిక వృద్ధికి ఆర్థిక కేంద్రాలుగా చేయడం,పట్టణ మౌలిక సదుపాయాలకు ఆర్థికసహాయం చేయడం, భవిష్యత్‌సిద్ధమైన పట్టణ మౌలిక సదుపాయాలను నిర్మించడం మొదలైన వివిధ అంశాలను చర్చించింది భవిష్యత్ నగరాలను రూపొందించడానికి మౌలిక సదుపాయాల పెట్టుబడి (క్యూఐఐ) సూచికల సంభావ్య అప్లికేషన్ గురించి చర్చించడం వంటి ఇతర ముఖ్యమైన అంశాలను కూడా సమావేశంలో చర్చించారు. మైలిక సదుపాయాల ప్రాజెక్టుల అంతటా. మరోవైపు, మౌళిక సదుపాయాల వర్గీకరణలను చరి ్చంచడానికి అంతర్జాతీయ సంస్థల రౌండ్‌టేబుల్‌తో సమావేశం కూడా జరిగింది. 13 మంది అంతర్జాతీయ నిపుణులు మెరుగైన డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడంలో మౌలిక సదుపాయాల వర్గీకరణలను చర్చించడానికి ఇది ఉపకరిస్తుంది. కీలక అంతర్జాతీయ సంస్థల నుండి నిపుణుల భాగస్వామ్యానికి సాక్షిగా నిలిచింది. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్టాటస్టిక్‌స అండ్ జియోగ్రఫీ, మెక్సికో, ఆఫీస్ ఫర్ అణస్త్రనల్ స్టాటస్టిక్స్, యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధులు జాతీయ మౌలిక సదు పాయాల వ్యయాన్ని మెరుగుపరచడంపై కేస్ స్టడీస్‌ను సమర్పించారు.సాయంత్రం, ఆంధ్రప్రదేశ్ ≫2

# 40మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

టచ్‌లో ఉన్నారంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
హైదరాబాద్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశం
ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు
తెలంగాణలో 119 స్థానాల్లో పోటీ: కాసాని
మే 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరంలో మహానాడు



మంగళవారం చంద్రబాబు అధ్యక్షతన హైదరాబాద్‌లో టిడిపి పొలిట్ బ్యూరో సమావేశ దృశ్యం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి28:** ఆంధ్రప్రదేశ్‌లో ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా వైస్సార్సీపీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్లు వచ్చిన ఆరోపణలను టిడిపి పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. మంగళవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన పార్టీ పొలిట్ బ్యూరో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల అధ్యక్షులు, పొలిట్‌బ్యూరో సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు, ఎక్స్ అఫీషియో సభ్యులు మొత్తం 32 మంది సభ్యులు పాల్గొన్నారు. రెండు రాష్ట్రాల్లో కలిపి మొత్తం 17 అంశాలపై సమావేశంలో దాదాపు రెండు గంటలపాటు చర్చించి పలు తీర్మానాలు చేశారు. మూడు ప్రధాన కమిటీలను సైతం ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. పొలిట్‌బ్యూరో తీసుకున్న నిర్ణయాలను టిడిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు మీడియాకు వెల్లడించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగనే మర్చిపోయి టిడిపికి ఓటేశారేమో ఎవరికి తెలుసు? అని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీక్రెట్ ఓటింగ్ జరుగుతుందని,మరి సీక్రెట్ ఓటింగ్ వివరాలు ఎలా ఎల్లడయ్యాయో సజ్జల చెప్పాలని అన్నారు. వైసీపీ పిచ్చి ప్రేలాపనలు ఆపాలని హితవు పలికారు. టిడిపి నుంచి గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలను ఎంతకు కొన్నారో జగనే చెప్పాలని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ నుంచి సస్పెండ్ అయిన ఎమ్మెల్యేలు తమను సంప్రదించలేదని అన్నారు. కాగా, 40 మంది వెస్సార్సీపీ ఎమ్మెల్యేలు టిడిపితో టచ్‌లో ఉన్నారని, వారు టిడిపిలోకి వస్తామని కోరుతున్నారని ఆయన వెల్లడించారు. అన్ని అంశాలు సరి చూసుకున్న తర్వాతే ఎవరిని చేర్చుకోవాలో ఎవరిని చేర్చుకోకూడదో నిర్ణయించుకుంటామని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మేనిఫెస్టో రూపకల్పనపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేయాలని పొలిట్‌బ్యూరో సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. లో మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ నేతలతో చంద్రబాబు చర్చించారు. ప్రతి పేదవాడి జీవితం మారేలా మేనిఫెస్టో రూపొందించాలని పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సంక్షేమానికి నాంది పలికింది తెలుగుదేశం పార్టీయేనని,పేదలకు ఇప్పుడు అందుతున్న దాని కంటే రెట్టింపు సంక్షేమం అందించేలా మేనిఫెస్టో ఉండాలని సూచనలు చేశారు. ఈసారి ఎన్నికల మేనిఫెస్టో భిన్నంగా రూపొందించేందుకు కసరత్తు చేస్తోంది. ఆర్థిక తారతమ్యం లేకుండా ఆదాయాన్ని అందరికీ పంచే విధంగా మేనిఫెస్టో రూపకల్పన చేయాలని టిడిపి అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ≫2



మంగళవారం విశాఖలో జరిగిన జి-20 వర్కింగ్ గ్రూప్ సమావేశానికి హాజరవుతున్న సిఎం జగన్

## విశాఖలో జి-20 వర్కింగ్ గ్రూప్ భేటీలు

యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించడానికి, స్థానిక వంటకాలను ఆస్వాదించడానికి ఇక అవకాశాన్ని అందించడానికి రాత్రి భోజ్‌ఫర్ సవాదవాద్ (విందుపై సంభాషన) కోసం కూడా ప్రతినిధులకు ఆతిథ్యం ఇవ్వబడింది. మొత్తం మీద ప్రతినిధులు ఉత్పాదక సమావేశాఅలనుకల్గి ఉన్నారు. విశాఖపట్నం అందించే సాంస్కృతిక అనుభవాలను ఆస్వాదించారు. రెండోరోజు ప్రెసిడెన్సీ బీచ్‌ఫ్రంట్‌లో త్రపినిధులకోసం ఆరోగ్య తిరోగమనం, కూడా ప్లాన్‌చేసింది. తిరోగమన సమయంలో, ప్రతినిధులకు యోగా, ధ్యానం, సాత్తిక ఆహారాన్ని పరిచయం చేస్తారు. ఆ తర్వాత, ఐడబ్ల్యుజి మిగిలిన ఎజెండాను చర్చిస్తూనే ఉంటుంది.

## అమరావతిపై విచారణ జులై 11కు వాయిదా

న్యాయవ్యవస్థ చొరబ డటం రాజ్యాంగ మౌలిక వ్యవస్థకు విరుద్ధమని వాదించింది. తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించుకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనమని తెలిపింది,

తమ రాజధానిని రాష్ట్రాలే నిర్ణయించకోవడం సమాఖ్య వ్యవస్థకు నిదర్శనం అని ఏపీ ప్రభుత్వ దేశ సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. ఈ కేసును త్వరగా విచారించాలని ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును అభ్యర్ధించింది. అయితే సుప్రీం కోర్టు విచారణను నేడు జులై11కు వాయిదా వేసింది. పిటిషన్ దాఖలు చేసిన వారిలో కొంత మంది రైతులు చనిపోయారని వారి తరపున ప్రతివాదులుగా ఉండేందుకు అనుమతినివ్వాలని న్యాయవాదులు కోరగా అందుకు సుప్రీం కోర్టు ధర్మాసనం అంగీకరించింది. వారికి నోటీసులు పంపాలని ప్రభుత్వం తరపు న్యాయవాదులను ఆదేశించింది.

## వైద్యం వికటించి ఒకరు మృత్యువాత

ఆర్ఎంపి ప్రసాద్ ఇంక్షన్ చేయడంతో తాడి శ్రీనివాసులు అప స్మారకస్థితి వెళ్లాడు. నోట్లో నురుగవచ్చి మృత్యువాతకు గురయ్యాడు. శ్రీనివాసులు మృతిచెందడంతో కుటుంబ సభ్యులు ఆర్ఎంపి ప్రసాద్‌ను నిలదీయడంతో సైదాపురంలో ఘర్షణ వాతావరణం నెలకొంది.

మృతుని కుటుంబ సభ్యులు ఆందోళన చేయడంతో సైదాపురం ఎస్ఐ నాగబాబు సంఘటన స్థలికి చేరుకుని పోలీసుసిబ్బంది సహకారంతో ఆర్ఎంపి ప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు. మృతదేహాన్ని శవపంచనామ నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా కేసును దర్యాప్తు సాగుతుందన్నారు.

## 40మంది వైఎస్సార్సీ ఎమ్మెల్యేలు టిడిపిలోకి?

దీని కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా 100 సభలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మే 28లోపు రెండు నెలల్లోలోపు రెండు రాష్ట్రాలు కలిపి 42 పార్లమెంట్ నియోజకవర్గాల్లో 42 సభలు, మిగతా సభలు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో విదేశాల్లోనూ ఎన్టీఆర్ శతజయింతి వేడుకల సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభల్లో 41 ఏళ్లుగా టిడిపి సాధించిన విజయాలను, పరిపాలనా తీరులను, ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన సందర్భాన్ని ఈ సభల్లో తెలియజేస్తామని పేర్కొన్నారు. కొత్త తరానికి తెలుగుదేశం ఆవశ్యకతను తెలుపుతామని పేర్కొన్నారు. ఈసారి మహానాడు రెండు రోజుల పాటు నిర్వహించనున్నామని, మే 27,28 తేదీల్లో రాజమహేంద్రవరం వేదికగా మహానాడు ఘనంగా నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించిందని అచ్చెనాయుడు తెలిపారు. మహానాడు కోసం మరో కమిటీని ఏర్పాటు చేశామన్నారు.

**5వేల రూపాయాలతో శాశ్వత సభ్యత్వం:** ఆంధ్రప్రదేశ్‌లో బాదుడే బాదుడు కార్యక్రమానికి కొనసాగింపుగా... ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యాక్రమాన్ని ఏప్రిల్ ఆఖరి వరకూ నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో నారా లోకేశ్ ఆధ్వర్యంలో యువగళం కార్యక్రమం విజయంవంతంగా సాగుతోందని, ఏపీలో తెచ్చిన జీవో నెంబర్ 1పై పోరాటం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని పొలిట్‌బ్యూరో భావించింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సంసిద్ధంగా ఉండాలని పార్టీ కేడర్, లీడర్‌లకు దిశానిర్దేశం చేసింది. తెలంగాణలో పార్టీ ఆవిర్భావ సభ నిర్వహణ సహా... అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు అండగా ఉండాలని పొలిట్‌బ్యూరో సమావేశంలో చర్చించినట్లు పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తెలిపారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం వేగవంతం చేయాలని అంశంపై చర్చించినట్లు పేర్కొన్నారు. వీటితో పాటు పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయడం, జీవితకాల(లైఫ్‌టైమ్) మెంబర్‌షిప్‌ను చేర్చాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు రూ.5వేల రుసుముగా పొలిట్‌బ్యూరో నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 119 స్థానాల్లో పోటీ చేస్తామని, ఎవరితోనూ పొత్తు ఆలోచన లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి రెండు రాష్ట్రాల ప్రజల సమస్యలు, విభజన హామీలు నిలబెట్టుకునే అంశాలకు సంబంధించి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని నిర్ణయించామన్నారు. నేతల నుంచి కార్యకర్త వరకు ఇక క్షేత్రస్థాయిలో పనిచేసే విధంగా పొలిట్‌బ్యూరో కార్యాచరణ ప్రణాళిక రూపొందించిందని తెలిపారు.

## ఆకాశంలో అద్భుతం

సులువుగా వీక్షించవచ్చని చెపుతున్నారు. ఆకాశంలో పశ్చిమంవైపు చూస్తే ఇవి కనిపిస్తాయని, చంద్రడితోపాటు శుక్రగ్రహం ఎక్కువ ప్రకాశవంతంగా కనిపిస్తుందని, అంగారక గ్రహం చంద్రుడికి చేరువగా ఉంటుందని, భూమినుంచి దూరంగా ఉండటం వాటిప్రస్తుత కక్షను బట్టి అంగారకుడు గురుగ్రహాలు కాస్త మసక చీకటిలో ఉన్నట్లు కనిపించినట్లు గ్రహపరిశోధకులు చెపుతున్నారు. గురు, శుక్ర, అంగారకగ్రహాలు ప్రకాశిస్తాయని అందువల్ల వాటిని సాధారణ కంటితోనే చూడవచ్చని వరుణగ్రహం భూమినుంచి 3.05 వందలకోట్ల కిలోమీటర్లదూరంలో ఉంటుందని, ఆ గ్రహాన్ని గుర్తించడానికి టెలిస్కోపులు అవసరమనం ఖగోళ నిపుణులు చెపుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పలుదేశాల్లో ఈగ్రహాలను వీక్షించినట్లు కూడా భారత ఖగోళ శాస్త్రజ్ఞులు చెపుతున్నారు.

## గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వాయిదా

ఏపీపీఎస్సీ వివరించింది. యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూలకు ఏపీ నుంచి దాదాపు 25 మంది గ్రూప్-1 అభ్యర్థులు హాజరవుతున్నారు. దీంతో ఈ ఇంటర్వ్యూల కారణంగా గ్రూప్-1 మెయిన్స్‌ని జూన్‌లో నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయం తీసుకుంది. సివిల్స్ ఇంటర్వ్యూలకి ఎంపికైన అభ్యర్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకున మెయిన్స్‌ను వాయిదా వేసినట్లు ఏపీపీఎస్సీ సభ్యులు సలాం బాబు తెలిపారు, యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులకు ఈ వాయిదా వెసులుబాటును కలి ్రస్తోందన్నారు. మెయిన్స్‌కు హాజరయ్యే అభ్యర్థులకు గ్రూప్-1 మెయిన్స్‌కు మరింతగా సంసిద్ధమయ్యేందుకు అవకాశం చిక్కుతుందన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/03/23

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:180 | DAY - KUIL SERIES Dr No:180 |
| 1st Prize Rs.100000/- 944141 | 1st Prize Rs.100000/- 736238 |
| 2nd Prize Rs.7000/- 90225 | 2nd Prize Rs.7000/- 21210 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09040 18385 28888 35169 37232 | 05993 14539 32404 52450 56145 |
| 39250 49585 50350 82492 92343 | 64131 72462 83615 86957 97065 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0328 1468 2583 2915 2938 3862 4200 | 0539 0641 0762 1497 2662 3727 3838 |
| 6901 7525 9499 | 6056 7330 9650 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1172 2179 2280 2803 5040 5270 5994 | 1451 1680 1819 2239 2687 3314 4028 |
| 7318 7798 9791 | 5682 6876 9313 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1272 3090 4538 5661 6864 9101 | 0155 1868 2852 4081 5690 7714 9015 |
| 0138 1669 3091 4591 5677 7054 9383 | 0234 1998 2878 4106 5756 7788 9209 |
| 0169 1710 3143 4796 5687 7063 9405 | 0278 2008 2895 4216 5919 7982 9216 |
| 0188 1711 3197 4901 5823 7124 9534 | 0478 2036 2901 4511 5997 8021 9341 |
| 0212 1808 3251 4909 5846 7540 9551 | 0528 2160 3013 4562 6015 8030 9553 |
| 0214 2026 3387 4981 5954 7617 9558 | 0565 2162 3049 4668 6062 8075 9554 |
| 0393 2184 3580 5018 6090 7728 9686 | 0569 2231 3188 4993 6123 8300 9774 |
| 0628 2336 3604 5174 6160 7748 9740 | 0609 2348 3451 5175 6269 8336 9853 |
| 0674 2382 3783 5271 6282 7788 9804 | 1124 2421 3596 5180 6545 8369 9926 |
| 0816 2397 3793 5350 6301 7818 9920 | 1194 2590 3603 5372 6753 8577 9938 |
| 0893 2461 3934 5381 6460 7904 | 1355 2634 3748 5397 7017 8603 |
| 0990 2472 4218 5480 6506 8487 | 1369 2665 3760 5496 7075 8723 |
| 1157 2523 4335 5493 6543 8777 | 1383 2753 3849 5547 7113 8745 |
| 1166 2641 4470 5553 6584 8950 | 1675 2811 3886 5578 7270 8905 |
| 1167 2872 4485 5577 6721 9013 | 1863 2848 4076 5597 7708 8918 |

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/03/23

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:180 | DAY - DEAR SERIES Dr No:180 |
| 1st Prize Rs.100000/- 582483 | 1st Prize Rs.100000/- 487329 |
| 2nd Prize Rs.7000/- 28792 | 2nd Prize Rs.7000/- 70164 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00394 03896 09571 15449 24757 | 02387 11765 26461 37490 40571 |
| 25123 40279 48576 48662 92399 | 65116 65879 69954 82759 94895 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0289 1605 1750 2974 5478 7371 7490 | 0129 2789 3808 4621 4772 5766 6348 |
| 7627 8073 8201 | 7558 9257 9829 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0630 1651 3568 3609 5327 8045 8616 | 0820 1184 1320 2345 2919 3955 4305 |
| 9415 9454 9807 | 4884 5799 7391 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0163 1113 3054 5060 6135 7203 8941 | 0059 2139 3704 5427 6693 7489 8971 |
| 0180 1141 3278 5071 6167 7209 9024 | 0218 2262 3830 5527 6742 7539 9061 |
| 0215 1163 3471 5111 6183 7289 9348 | 0295 2304 4147 5542 6759 7557 9062 |
| 0289 1165 3502 5211 6254 7302 9368 | 0316 2738 4236 5671 6820 7892 9356 |
| 0423 1291 3576 5352 6284 7368 9404 | 0333 2756 4372 5684 6921 7942 9404 |
| 0482 1610 3637 5419 6390 7794 9442 | 0604 3112 4460 5823 6925 7947 9623 |
| 0507 1724 3734 5554 6427 7875 9494 | 0615 3242 4495 5903 6942 8007 9681 |
| 0616 1997 3750 5598 6533 7896 9670 | 0998 3286 4550 6109 7007 8133 9770 |
| 0658 2028 3865 5628 6536 8207 9697 | 1080 3299 4673 6111 7054 8210 9771 |
| 0673 2110 4659 5675 6547 8219 9889 | 1113 3371 4847 6334 7069 8502 9775 |
| 0800 2227 4679 5743 6754 8240 | 1317 3452 4858 6391 7126 8652 |
| 0812 2551 4867 5893 6793 8376 | 1360 3485 4897 6395 7136 8849 |
| 0829 2609 4955 5924 6824 8753 | 1499 3542 5240 6492 7139 8863 |
| 0837 2891 5009 5948 6874 8799 | 1757 3587 5274 6582 7150 8885 |
| 1003 2994 5023 6057 7171 8902 | 2098 3697 5331 6620 7337 8960 |

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/03/23

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:180 | DAY - VAIRAM SERIES Dr No:39 |
| 1st Prize Rs.100000/- 641397 | 1st Prize Rs.50000/- 865452 |
| 2nd Prize Rs.7000/- 87929 | 2nd Prize Rs.7000/- 92003 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12530 20300 25972 31952 36784 | 03545 15086 15551 36647 38480 |
| 84381 86170 89157 94224 97796 | 44215 78379 99380 99838 99998 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0074 0337 0475 3338 4032 5355 6958 | 1312 2725 2965 3422 4219 4340 5456 |
| 7327 9658 9879 | 6781 8052 9731 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0387 1179 1487 1728 4979 6893 7285 | 0586 2662 3565 3934 4759 6089 6242 |
| 7925 7945 9173 | 6258 6510 9288 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 1441 2208 3903 5474 7494 8703 | 0046 1233 3096 5614 6972 8025 9162 |
| 0191 1522 2781 4023 5681 7564 8927 | 0061 1321 3216 5704 7131 8095 9293 |
| 0212 1523 2878 4050 5999 7582 8960 | 0149 1362 3275 5725 7170 8104 9495 |
| 0265 1541 2892 4149 6107 7631 8983 | 0217 1491 3296 5755 7173 8116 9511 |
| 0283 1641 2944 4304 6243 7635 9135 | 0263 1772 3311 5826 7422 8141 9699 |
| 0293 1680 2979 4561 6343 7728 9159 | 0419 1789 3532 5838 7521 8276 9727 |
| 0336 1740 3139 4682 6857 7852 9183 | 0513 2148 3717 5863 7659 8394 9813 |
| 0502 1744 3356 4786 6944 7933 9276 | 0595 2162 3998 5880 7734 8512 9870 |
| 0624 1817 3601 4797 6954 7977 9631 | 0637 2278 4007 6440 7759 8763 9884 |
| 0630 1851 3675 4884 6983 8258 9766 | 0800 2289 4153 6467 7763 8797 9916 |
| 0821 1878 3683 4918 7107 8342 | 0809 2441 4377 6766 7791 8892 |
| 0844 2011 3736 4923 7279 8404 | 0889 2473 5018 6806 7844 8909 |
| 1323 2184 3755 5136 7299 8538 | 0938 2673 5060 6826 7986 8933 |
| 1334 2190 3871 5173 7343 8620 | 1119 2702 5121 6834 8012 9155 |
| 1346 2194 3879 5273 7367 8689 | 1132 2956 5575 6862 8022 9161 |

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/03/23

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:180 | DAY - MANI SERIES Dr No:39 |
| 1st Prize Rs.50000/- 326371 | 1st Prize Rs.50000/- 193458 |
| 2nd Prize Rs.7000/- 53226 | 2nd Prize Rs.7000/- 80072 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13051 32486 35358 38033 39668 | 01626 16100 32864 42082 50552 |
| 40435 49279 63348 68579 98670 | 52257 63698 66887 68392 73278 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0424 1985 2623 3268 4365 4540 6090 | 0593 2255 3396 3582 4480 4570 4748 |
| 7052 7600 8111 | 6366 6823 7711 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0406 1275 1461 2394 2731 5113 5473 | 0333 2332 3258 3969 5501 5561 6378 |
| 7592 9261 9283 | 6985 8166 9699 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0135 1331 2782 4310 5340 6957 8442 | 0045 1953 3541 4505 5976 7490 8888 |
| 0144 1543 3331 4366 5549 7040 8516 | 0080 2058 3583 4676 6013 7655 8916 |
| 0225 1609 3435 4441 5691 7205 8596 | 0089 2070 3591 4694 6451 7670 9248 |
| 0230 1656 3542 4480 5782 7339 8608 | 0269 2186 3603 4770 6470 7778 9344 |
| 0235 1975 3568 4490 5854 7387 8849 | 0432 2427 3620 5449 6494 7827 9403 |
| 0305 2137 3711 4498 5884 7455 9057 | 0830 2455 3727 5494 6584 7842 9416 |
| 0395 2139 3871 4720 6143 7499 9610 | 0939 2926 3806 5581 6608 7886 9492 |
| 0600 2216 3922 4796 6187 7570 9674 | 0974 3024 3817 5622 6636 8278 9858 |
| 0692 2246 4055 4797 6590 7613 9795 | 1412 3106 3882 5710 6638 8318 9896 |
| 0796 2315 4084 4801 6611 8147 9978 | 1723 3121 3974 5757 6689 8402 9999 |
| 0809 2332 4178 4877 6702 8267 | 1787 3138 4024 5795 6756 8489 |
| 0881 2361 4258 4993 6715 8283 | 1808 3190 4177 5837 6774 8581 |
| 0919 2488 4288 5033 6766 8299 | 1827 3194 4371 5896 6950 8691 |
| 1126 2495 4289 5283 6810 8372 | 1914 3351 4466 5910 7191 8817 |
| 1196 2697 4298 5330 6944 8392 | 1934 3459 4481 5975 7205 8849 |

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/03/23

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:180 | DAY - VISHNU SERIES Dr No:180 |
| 1st Prize Rs.50000/- 965652 | 1st Prize Rs.50000/- 763424 |
| 2nd Prize Rs.7000/- 67934 | 2nd Prize Rs.7000/- 52996 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07818 08612 10124 25606 38762 | 04003 15283 26899 41715 45478 |
| 50583 60529 70378 71986 75065 | 49108 57656 63616 66300 83468 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0688 0924 1785 1933 2322 4183 5350 | 0108 0885 1417 2054 2375 2439 4246 |
| 5784 8410 8819 | 5210 8399 9524 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1074 4010 5108 5437 5943 6340 6427 | 1585 2665 2741 4174 4811 5148 5867 |
| 6835 7641 8550 | 8219 8589 9209 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0169 1316 3322 4468 6355 7693 8850 | 0301 2158 3849 4872 6523 7878 9142 |
| 0242 1383 3344 4494 6425 7816 8993 | 0310 2292 3867 4897 6628 8108 9208 |
| 0245 1503 3524 4557 6437 8008 9163 | 0329 2315 3900 5130 6685 8129 9267 |
| 0334 1533 3580 4581 6502 8015 9444 | 0356 2382 3909 5267 6942 8135 9292 |
| 0372 1708 3682 4703 6818 8025 9477 | 0424 2400 3981 5271 6982 8152 9332 |
| 0442 1983 3704 4894 6829 8032 9600 | 0450 2726 3982 5342 7062 8217 9450 |
| 0574 2100 3840 5021 6845 8108 9605 | 0723 2795 4055 5388 7240 8230 9564 |
| 0628 2195 3946 5376 6870 8143 9618 | 0808 2921 4120 5521 7478 8394 9600 |
| 0648 2337 3998 5411 7027 8166 9825 | 1033 3098 4124 5650 7529 8419 9659 |
| 0704 2439 4160 5416 7039 8374 9938 | 1130 3267 4135 5690 7578 8479 9692 |
| 0908 2648 4169 5441 7282 8378 | 1369 3429 4297 5803 7589 8553 |
| 0926 2823 4198 5663 7309 8420 | 1599 3530 4342 6290 7613 8677 |
| 1098 2953 4227 5742 7357 8459 | 1616 3577 4347 6314 7764 8941 |
| 1146 3050 4247 6112 7570 8506 | 1808 3789 4550 6371 7815 8980 |
| 1307 3224 4401 6150 7665 8679 | 2107 3840 4551 6452 7843 9129 |

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/03/23

| | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:180 | DAY - LION SERIES Dr No:39 |
| 1st Prize Rs.50000/- 638327 | 1st Prize Rs.50000/- 237189 |
| 2nd Prize Rs.7000/- 49675 | 2nd Prize Rs.7000/- 19356 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19476 24578 45678 46882 52835 | 13253 25854 35723 43875 46962 |
| 63424 78052 78561 86760 93463 | 59678 63789 73136 85654 92505 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2798 2962 3401 4976 4986 7225 7732 | 1684 1713 1935 3239 4567 6612 6794 |
| 7810 7943 8190 | 8016 9391 9540 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0356 0710 2183 2185 2849 3367 4151 | 0445 1307 1435 2295 3622 5695 5826 |
| 6583 8583 8587 | 6123 8775 9335 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0234 1322 2992 4464 5794 7615 9254 | 0147 1348 2856 4249 6700 7664 8893 |
| 0355 1546 3064 4726 5813 7688 9284 | 0160 1502 2924 4728 6747 7666 8955 |
| 0424 1561 3071 4753 6002 7738 9356 | 0428 1512 3027 5007 6857 7798 9159 |
| 0460 1612 3154 4759 6050 7827 9400 | 0611 1568 3247 5227 6886 7821 9311 |
| 0462 1909 3191 4785 6188 7837 9428 | 0661 1768 3337 5238 6907 7961 9410 |
| 0466 1983 3200 4836 6387 8064 9517 | 0682 1866 3412 5467 6937 8022 9527 |
| 0533 2027 3219 4924 6432 8264 9560 | 0772 1907 3437 5564 6945 8027 9845 |
| 0580 2035 3222 4998 6465 8316 9597 | 0894 1967 3441 5704 7092 8072 9859 |
| 0617 2084 3386 5136 6553 8318 9764 | 0918 2042 3497 5713 7192 8074 9920 |
| 0620 2276 3642 5535 6794 8391 9997 | 0928 2147 3632 5726 7336 8108 9932 |
| 0685 2285 3650 5632 6934 8461 | 0950 2313 3906 5823 7441 8342 |
| 0724 2289 4046 5652 7209 8603 | 1128 2378 3996 6208 7491 8364 |
| 0957 2605 4200 5687 7300 8796 | 1150 2513 4046 6307 7554 8518 |
| 1051 2633 4251 5729 7316 9112 | 1300 2586 4185 6374 7645 8526 |
| 1057 2767 4317 5756 7531 9136 | 1329 2844 4200 6596 7646 8820 |

## నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట

సరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధి కారులు తెలిపారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు. సింగపూర్ పాలిటెక్నిక్, జీఐజెడ్, వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సెన్సెస్, డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు. మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు. మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు. ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ, టీసీఎస్, ఐబీఎం, బియోకాన్, టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు. వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం, వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సీఎం వైఎస్ జగన్ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఆర్థికశాఖ అధికారులతో కూర్చుని నిర్మాణానికి ప్రణాళికను సిద్ధం చేసుకుని పనులు సత్వరం జరిపించాలన్నారు. హైఎండ్ స్కిల్స్‌తో పాటు ప్రతి కాలేజీలో కుడా ఏసీలు, ప్లంబింగ్, భవన నిర్మాణం తదితర పనులపైన యువతకు శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అలుపెరగని పోరాటం చేస్తుందన్నారు. తద్వారా భారీగా ఉద్యోగవకాశాలు వస్తున్నాయన్నారు. ఆ ప్రక్రియను కొనసాగిస్తునే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనా న్నరు. భవనాల నిర్మాణం అత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఉండే విధంగా రాష్ట్రంలో 25 కళాశాలల నిర్మాణం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కళాశాలకు తోడుగా మరో అయిదింటిని కలిపి మొత్తం 30 నైపుణ్యాభివృద్ధి కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.. నైపుణ్యాబివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితరంశాల ప్రగతిపెముఖ్యమంత్రి జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా చట్టం తీసుకుని వచ్చామన్నారు.. ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. మౌలిక సదుపాయాలు, నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు, పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం, అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం., వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర్యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఉత్తమ మానవ వనరులను, పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో క్రమంగా నిరుద్యోగ సమస్యను పూర్తి స్థాయిలో నియంత్రిస్తామన్నారు.

## పులివెందులలో కాల్పుల కలకలం

త్‌కుమార్ యాదవ్ ఒక దినపత్రిక నందు పాత్రికేయునిగా పనిచేస్తున్నాడు. పట్టణంలోని నగరిగుట్టలో నివసిస్తున్న దిలీప్ కుమార్‌తో చాలా రోజులుగా స్నేహబంధం ఉంది. అయితే భరత్‌కుమార్‌కు దిలీప్ రూ.70వేలు అప్పు ఉన్నాడు. ఏడాదిగా ఆర్థిక లావాదేవీల విషయంలో పలుమార్లు గొడవపడినట్లు సమా చారం. మంగళవారం పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో అప్పు విషయమై దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్ యాదవ్ అడగగా ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇదే సమయంలో దిలీప్ కుమార్‌తో పాటు పక్కనే ఉన్న అతని మేనమామ మహబూబ్‌బాషా ఘర్షణను సద్దుమనిచి పంపాడు. ఇదే ఘర్షణ పడిన ప్రదేశంలో నుండి భరత్‌కుమార్ యాదవ్ ఇంటికి వెళ్లి తన వెంట లైసెన్సు తుపాకీని తీసుకువచ్చి అక్కడే ఉన్న దిలీప్‌కుమార్‌పై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో దిలీప్‌కుమార్ ఉదర భాగంలో బులెట్ పోవడంతో అక్కడికక్కడే కిందపడ్డాడు.



గాయపడ్డ మహబూబ్ బాషా

అడ్డుకోబోయిన మహబూబ్‌బాష మీద కూడా కాల్పులు జరపడంతో అతనికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. భరత్ అక్కడే మూడుసార్లు కాల్పులు జరపడంతో చుట్టుపక్కల ఉన్న వాళ్లు కూడా భయబ్రాంతులకు లోనై పక్కకు తరలివెళ్లారు. సంఘటనా స్థలం నుండి భరత్‌కుమార్ యాదవ్ తాను కాల్చిన బుల్లెట్ కప్స్ కూడా తీసుకుని సంఘటనా స్థలం నుండి వెళ్లిపోయి పోలీసుస్టేషన్‌లో లొంగిపోయాడు. సంఘటనా స్థలంలో గాయాలతో పడిపోయిన దిలీప్‌కుమార్‌ను మెరుగైన చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలిస్తుండగా వేంపల్లె సమీపంలో మృతిచెందాడు. దీంతో మృతదేహాన్ని వేంపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలపాలైన మరో వ్యక్తి మహబూబ్‌బాషా చేతికి బుల్లెట్ తగలడంతో మెరుగైన వైద్య చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ సంఘటన జరిగిన విషయం తెలుసుకున్న జిల్లా ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ అన్బురాజన్ సంఘటనా స్థలానికి వచ్చి ఆరా తీశారు. అనంతరం క్లూస్ టీం వచ్చి పరిసరాలన్నింటినీ పరిశీలించారు. రెండేళ్ల కిందట దిలీప్ కుమార్‌కు భాను అనే యువతితో వివాహమైంది. మూడు నెలల క్రితం వీరికి పాప కూడా పుట్టింది. దిలీప్ మృతితో ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నాకు, నా పాపకు దిక్కెవరంటూ దిలీప్‌కుమార్ భార్య రోధించిన తీరు అందరినీ కలచివేసింది. **ఆర్థిక లావాదేవీలే ఘర్షణకు కారణం:** దిలీప్‌కుమార్‌ను భరత్‌కుమార్ యాదవ్ ఆర్థిక లావాదేవీల కారణంతో తుపాకీతో కాల్చినట్లు ప్రాథమిక సమాచారం అందిందని, గతంలో భరత్‌కుమార్ యాదవ్ తనకు ప్రాణహాని ఉందని ప్రెస్‌మీట్ ఇవ్వడం, అలాగే వైఎస్ వివేకా హత్య కేసులో సీబీఐకి లేఖ రాయడం వలన లైసెన్సు తుపాకీ ఇవ్వడం జరిగిందని ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

**గతంలో కూడా తుపాకీతో బెదిరించిన వైనం:** భరత్‌కుమార్ యాదవ్ గతంలో కూడా తుపాకీతో పలువురిని బెదిరించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. గత రెండు వారాల క్రితం ఆర్.తుమ్మలపల్లె గ్రామానికి చెందిన వారితో పట్టణంలోని నూతన బస్టాండు ఎదురుగా ఉన్న స్థల వివాదంలో ఘర్షణ పడినప్పుడు వారిని కూడా తుపాకీతో కాలుస్తానంటూ భరత్‌కుమార్ యాదవ్ బెదిరించినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో లైసెన్సు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకోకుండా వదిలేశారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పోలీసు అధికారులు స్వాధీనం చేసుకుని ఉంటే నేడు నిండు ప్రాణం బలి అయి ఉండేది కాదని ఇది కేవలం పోలీసుల నిర్లక్ష్యమేనన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి.

**ఆవేదన వ్యక్తం చేసిన దిలీప్ భార్య:** భరత్‌కుమార్ యాదవ్ జరిపిన కాల్పుల్లో మృతిచెందిన దిలీప్ భార్య భాను వేంపల్లెలో విలేకర్ల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.



మంగళవారం పార్లమెంటులో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ ఎంపీలు కేశరావు, సంతోష్ తదితరులు

## పాన్-ఆధార్ గడువు 3 నెలలు పొడిగింపు

**న్యూఢిల్లీ, మార్చి 28:** పాన్-ఆధార్ అనుసంధానికి గడువును కేంద్రం పొడిగించింది. మార్చి 31తో గడువు ముగియాల్సి ఉండగా, మరో మూడు నెలలు పెంచుతూ జూన్ 30 వరకు అనుసంధానికి అవకాశం ఇచ్చింది. పన్ను చెల్లింపుదారులకు మరింత సమయం ఇచ్చే ఉద్దేశంతో గడువు పొడిగిస్తున్నట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు తెలియచేసింది. నిర్దేశిత గడువులోగా పాన్-ఆధార్ అనుసంధానం పూర్తి చేయకుంటే జులై 1 నుంచి పాన్ నిరుపయోగంగా మారనుంది. పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. రూ.1000 అపరాధ రుసుముతో మార్చి 31లోపు అనుసంధానానికి చివరి అవకాశం ఇచ్చింది. తాజాగా ఆ గడువును మరో మూడు నెలలు పొడిగించింది. చెల్లుబాటులో లేని పాన్‌తో బ్యాంకు ఖాతా, డీమ్యాట్ ఖాతాల్లాంటివి తెరవలేదు. మ్యూచువల్ ఫండ్లలో మదుపు చేసేందుకూ నిబంధనలు అడ్డువస్తాయి. ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం చట్టపరమైన చర్యలు బాధులు అవుతారు. ఇప్పటికే 51 కోట్ల పాన్‌లు ఆధార్‌తో అనుసంధానం అయ్యాయని సిబిడిటి పేర్కొంది.

## అమలాపురం ఘటనలో కేసుల ఉపసంహారణకు ఎపి ప్రభుత్వం నిర్ణయం

తాడేపల్లి, మార్చి 28: అమలాపురం ఘటనలతో ఏర్పడ్డ సామాజిక విభేదాల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆయా సామాజిక వర్గాల మధ్య శాంతి నెలకొలిపే దిశగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అమలాపురం ఘటనలో నమోదైన కేసులను ఉపసంహరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మంగళవారం సిఎం క్యాంపు కార్యాలయంలో కోనసీమ నేతలు, సామాజిక వర్గాల నాయకులతో జగన్ సమావేశం నిర్వహించారు. సిఎం జగన్ నిర్ణయంపై కోనసీమ నేతలు హర్షం ప్రకటించారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



### వారం - వర్జ్యం

29-3-2023 బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
అష్టమి రా.09-52; ఆరుద్ర రా.08-59
వర్జ్యం లేదు
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. వ్యాపారులకు లాభం.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** సంతోషంగా గడుస్తుంది. ఆర్థిక వ్యవహారాలు ఆశాజనకం.

**తుల:** రుణాలు లభిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పనులు పూర్తవుతాయి.

**ధనస్సు:** బంధువులను కలుసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఉద్యోగులు సంయమనం పాటించడం అవసరం.

**కుంభం:** సామాన్య ధన లాభం. ఊహించని వార్తలు వింటారు.

**మీనం:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. విద్యార్థులకు విజయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వైఎస్సార్సీని వీడను..జగన్‌తోనే నా పయనం

## కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

**నెల్లూరు (కోవూరు,) మార్చి28పభాతవార్త :** నా తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు నెల్లూరు బ్యారేజీకి పెట్టడమే కాకుండా నా కుటుంబానికి ఎంతో మేలు చేసి తనను ఒకసోదరుని వలె భావించే ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వెంటే నా పయనమని, ఇందులో ఎటు వంటి మార్పులేదని, చివరి రక్తపు బొట్టు వరకు జగన్ తోనే నా ప్రయాణం అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కరాఖండిగా పేర్కొన్నారు. కోవూరు నియో జకవర్గంలోని విడవలూరులో ఏర్పాటు చేసిన సమా వేశంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇదంతా చంద్రబాబు ఆడుతున్న మైండ్ గేమ్ అని, కొన్ని సోషల్ మీడియాలను ఆయన గుప్పెట్లో పెట్టుకుని తన ఇష్టాను సారంగా ఆడిస్తున్నారన్నారు. కేవలం తనను ఇబ్బం దులు పాలు చేసేందుకే పార్టీ మారుతున్నాననే వార్త లను తమ ఇష్టానుసారంగా ఏ విధంగా పెడతా ర న్నారు. ఆరు సార్లు శాసనసభ్యునిగా ఒకసారి మంత్రిగా పనిచేసిన సీనియర్‌గా అనుభవమున్న తనను సంప్రదించకుండా ఇటువంటి తప్పుడు వార్తలను ఏ విధంగా వైరల్ చేస్తారన్నారు. చంద్రబాబు ఇచ్చే డబ్బులకు కక్కుర్తిపడి కొన్ని సోషల్ మీడియాలు ఈ విధమైన అబద్ధపు వార్తలను ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనను పిలిచి రానున్న ఎన్నికల్లో వేరే అభ్యర్థిని పెడతా నని చెప్పినా ఆ వ్యక్తిని గెలిపించే బాధ్యత తీసుకుం టానే తప్ప ఎట్టి పరిస్థితిలో పార్టీని వీడనని కరాఖం డిగా పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి తనపై ఉన్న నమ్మకంతో కోవూరు నియోజ కవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులను విడుదల చేస్తున్నారన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ చివరిరోజు కూడా తాను ముఖ్యమంత్రిని కలిసి కోవూరు నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం ముఖ్యమంత్రి మంచిత నానికి నిదర్శనమన్నారు. ఒకవేళ తాను చనిపోయినా తన కుమారుడు రజిత్‌కుమార్‌రెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి తోనే వైసీపీలోనే కొనసాగుతాడే తప్ప ఎట్టి పరిస్థితిలో కూడా పార్టీ మారేపరిస్థితి లేదన్నారు. నెల్లూరు జిల్లాలో చాలా మంది మంత్రులు చేశారు. ముఖ్యమంత్రులు చేశారు. ఎమ్మెల్యేలుగా చేశారు.. ఎవరు కూడా నల్ల పరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేరు గుర్తు పెట్టుకోలేదన్నారు. నా తమ్ముడు అనిల్‌కుమార్ యాదవ్ మంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరు బ్యారేజీకి శ్రీనివాసులురెడ్డి పేరు పెడతామని నా దగ్గరకు వచ్చి ముఖ్యమంత్రిని కలిసి పేరు ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వం లోనే తాను గానీ, మా నాయకులు గానీ కార్యకర్తలుగా ఉంటామే తప్ప ఎట్టి పరిస్థితిలో కూడా చెత్త పార్టీలైన టీడీపీ, జనసేన, బీఆర్ఎస్, బీజేపీలో చేరే పరిస్థితి లేదన్నారు. ఇపపటికైనా అటువంటి సోషల్ మీడియా చానెళ్లు చంద్రబాబు మాయలో పడి ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని ఘాటుగా పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఆప్కాఫ్ చైర్మన్ కె. అనిల్‌బాబు, రాష్ట్ర వ్యవ సాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, నల్లపరెడ్డి రజిత్ కుమార్‌రెడ్డి, వైసీపీ నాయకులు పి.అచ్యుత్ కుమార్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, తదితరులు ఉన్నారు.

# అల్లూరిజిల్లాలో రూ.40 కోట్లు స్త్రీనిధి రుణాలు : ఎజిఎం కామరాజు



టి.కామరాజు

**రాజవొమ్మంగి, మార్చి 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22మండలాల్లో గల మహిళా సమైఖ్య సభ్యు లకు ఈఏడాది రూ.40 కోట్లు స్త్రీ నిధి రుణాలను ఇవ్వనున్నట్లు స్త్రీనిధి సహకార పరపతి సమైఖ్య జిల్లా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టి.కామరాజు అన్నారు. మం గళవారం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయానికి ఆయన వచ్చారు. అనంతరం విఓఏలతో సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన వారికి స్త్రీనిధి రుణ అర్జీ చేసుకున్న 48గంటలలోపు ఇవ్వడం జరుగుతుందన్నారు. రుణవసూలు లక్ష్యం 91 శాతం ఉందన్నారు. రెండు సంవత్సరాలలోపు స్త్రీనిధి రుణాన్ని చెల్లించేవారికి ఇవ్వాల న్నారు. మూడునెలలు వాయిదాలను కట్టకపోతే ఎన్‌పిఎ లోకి వెళ్తుందన్నారు. చిరువ్యాపారాలతో ఆర్థిక ప్రగతికి స్త్రీనిధి రుణం తోడ్పాటు నందిస్తుందని, బ్యాంక్ కంటే తక్కువ వడ్డీ అని అన్నారు. లక్ష్యం లోపు రుణాన్ని చెల్లిస్తే తిరిగి లబ్ధిదారుని వడ్డీ సొమ్మును ఇవ్వడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులతో మాట్లాడుతూ మండలానికి రూ.2కోట్లు వంతున స్త్రీనిధి రుణాలను 22 మం డలాల్లో సంఘానికి ఐదుగురువంతున ఒక్కొక్కరికి రూ.50వేలు ఇస్తామన్నారు. స్త్రీనిధి రుణవసూలను సకాలంలో చేసే విఓ ఏలకు ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందన్నారు. అడ్డతీగల, గంగవరం, వై. రావవరం మండలాల్లో స్త్రీ నిధి రుణవసూలు లక్ష్యంలో బాగా వెనకబడి ఉ న్నారు. ఈకార్యక్రమంలో స్త్రీనిధి డివిజన్‌మేనేజర్ ప్రవీణ్‌కుమార్, రాజవొమ్మంగి ఏపిఎం ఆదినా రాయణ, సిసిలు గౌరమ్మ, నిర్మల, పూర్ణిమ, సింహా చలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది అనూష, రాజశేఖర్ విఓఏలు పాల్గొన్నారు.

# 30న సీతారాముల కల్యాణోత్సవం: ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్



మంగళవారం సీతారాముల కల్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్ అంజూరి శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాల యానికి అనుబంధంగా ఉన్న సీతారాముల కళ్యా ణాన్నిఈ నెల 30ననిర్వహించుటకు అర్చకులు నిర్ణ యించినట్లు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. ఇక్కడ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు.గత రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలలో ఏకాంతంగా జరిపిన కళ్యాణో త్సవాన్ని ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిం చుటకు చర్యలు తీసుకున్నారు. దాంతో గత ఏడాది అనుభవాలతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అం జూరు తారక శ్రీనివాసులు ఏర్పాట్లు చేపట్టామన్నారు. నెహ్రూవీధిలో నిర్మించిన ఆలయంలో మొదటి సారి భక్తులందరి కోసం కళ్యాణ వేదికను సర్వాంగ సుం దరంగా తీర్చి దిద్దనున్నట్లు చైర్మెన్ వివరించారు. పట్టా భిరామస్వామి ఆలయంలో నిర్వహించే నవమి ఏర్పా ట్లను శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. నవమి రోజు దేవస్థానం తరపున సీతా రాముల కళ్యాణం నిర్వహించాల్సి ఉండటంతో కళ్యాణ నిర్వహణపై సమాలోచనలు జరిపినట్లు వివరించారు. గతంలో ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో కళ్యా ణోత్సవం నిర్వహించే వారని అయితే నెహ్రూవీధిలో పట్టాభిరామస్వామి ఆలయం నిర్మాణం జరిగిన తరు వాత మొదటి సారి ఇక్కడ నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. మంగళవారం శ్రీనివాసులు పోలీసు అధికా రులతో చర్చించారు. నెహ్రూరోడ్డులో భక్తులందరు సీతారాముల కళ్యాణాన్ని వీక్షించే విధంగా కళ్యాణ వేదికను ఏర్పాటు చేస్తున్నామని ఆరోజు ట్రాఫిక్‌కు సంబంధించి చర్చించారు. దేవస్థానం బహి రంగంగా నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డిలు పోలీసులతో చర్చించామన్నారు. చివరకు పోలీసులు అంగీకరించారని తెలిపారు. ఇక్కడ తూర్పువైపు కళ్యాణ వేదికను ఏర్పా టు చేసి పెండ్లి మండపం వరకు భక్తులు కూర్చొనేం దుకు వీలుగాజర్మని షెడ్లను ఏర్పాట్లు చేయాలని ఎలాం టిఇబ్బంది లేకుండా ఇంజనీరింగ్ విభాగం చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

**30న రాకపోకలు నిషేధం:** నెహ్రూవీధిలోని రామ మందిరంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 30న రాకపోకలను నిషేధించినట్లు ప్రకటించారు. పోలీసు అధికారులుఈ మేరకు ట్రాఫిక్‌ను మళ్ళించాలని సూచించారు.ఈ నెల 29న సాయంత్రం ఆలయానికి శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కళ్యాణోత్సవం 30న ఉదయం 10గంటలకు ప్రారంభం అయి 12గంటలు అభిజిత్ లగ్నమందు మాంగల్య ధారణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆలయ అర్చకులు శ్రీనివాసశర్మ, ఇంజ నీరింగ్ విభాగానికి చెందినఎఇఇ కిషోర్‌కుమార్, రాజా, పవన్ కళ్యాణ్, స్థపతి కుమార్, సూర్యప్రసాద్,బాలాజి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల సర్వీసుల గడువు పెంపు

## బెల్గాం ఎక్స్‌ప్రెస్, పిమోగా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 28 ప్రభాతవార్త:** తెలుగురాష్ట్రాల ప్రజల విజ్ఞప్తి, ప్రయాణికుల డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుతం నడుపుతున్న పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు సర్వీసులను జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లురైల్వే వర్గాలు తెలిపాయి. బెల్గాంనుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07335 రోజువారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 30 వరకు పొడిగించారు. అలాగే సికింద్రా బాద్ నుంచి బెల్గాంవెళ్లే నెంబర్ 07336 రోజు వారి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రుఐలును జులై ఒకటో తేది వరకు పొడిగించారు. పిమోగా నుంచి చెన్నై వెళ్లే నెంబర్06223 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును జూన్ 27 వరకు, చెన్నై నుంచి పిమోగా వెళ్లే నెంబర్ 06224 బై వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీ సును జూన్ 28 వరకు పొడిగించారు. **మచిలీపట్నం-కర్నూలు ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ కూడా పొడిగింపు:** మచిలీపట్నం-కర్నూలు-మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07067/68 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఏప్రిల్ 30 వరకు పొడిగించారు. మచిలీపట్నం నుంచి కర్నూలు వెళ్లే నెంబర్ 07067 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 1నుంచి 29 వరకు ప్రతి శని, మంగళ, గురువారాల్లో మచిలీప్నటం నుంచి కర్నూలుకు బయల్దేరు తుండగా, తిరుగుప్రయాణంలో కర్నూలు నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్07068 ట్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులు ఏప్రిల్2 నుంచి 30 వరకు ప్రతి ఆది, బుధ, శుక్ర వారాల్లో నిర్ణీత వేళల్లో బయల్దేరి నిర్ణీత వేళల్లో గమ్య స్థానాలకు చేరుకుంటాయి. ఈ రైళ్లు మార్గంమధ్యలో గుడివాడ,విజయవాడ, గుంటూరు,నర్సరావుపేట, దొనకొండ, మార్కాపురం,కంభం, గిద్దలూరు, నంద్యాల, డోన్ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# వెంకన్నకు ఆర్‌బిఐ జరిమానా అన్యాయం

## భక్తుల నుంచి తీవ్రవిమర్శలు

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి దేశవిదేశాల్లోని భక్తులు మొక్కుబడుల్లో భాగంగా ముడుపు కట్టి హుండీకి చెల్లించే కానుకల నగదు, ఆన్‌లైన్‌లో ఈ హుండీ ద్వారా విదేశాల్లోని భక్తులు విరాళాలందిస్తే వాటికి ఆధారాలు లేవని ఆర్‌బిఐ జరిమానా విధించడం అన్యాయమని పలువురు శ్రీవారి భక్తులు విమర్శలు గుప్పిస్తున్నారు. భక్తులు స్వామివారికి కానుకలుగా సమర్పించే విరాళాలకు టిటిడి స్వీకరించేందుకు కేంద్రహోంశాఖ నుంచి ఎఫ్‌సిఆర్‌ఎ గడువు ముగిసి రెన్యువల్ అనుమతులు కేంద్రం నుంచి రాకపోవడంతో ఆర్‌బిఐ జరిమానా విధించడం భక్తుల్లో ఆవేదన కలిగిస్తోంది. భక్తులు కానుకలుగా ఇచ్చే మొక్కుబడులకు జరిమానా విధించడం మంచిదికాదని శ్రీవారిభక్తుడు ,రాయలసీమ పోరాట సమితి కన్వీ నర్ పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. ప్రతిరోజూ ఇద్దరు ముగ్గురు కేంద్రమం త్రులు తిరుమలకు వస్తుంటారని, వారంతా వెంకన్న భక్తులుగానే స్వామివారి దర్శనంచేసుకుంటూన్నారన్నారు.అయితే ఎఫ్‌సిఆర్‌ఎ అనుమతులకు ప్రయ త్నించకపోవడంశోచనీయమన్నారు. రాష్ట్రప్రభుత్వం, టిటిడి పాలక మం డలి,ఉన్నతాధికారులు, ఢిల్లీలోని స్థానిక సలహామండలి సభ్యులు, కేంద్ర హోం, ఆర్థికశాఖల మంత్రులతో కలసి ఆర్‌బిఐ ఉన్నతాధికారులను నేరుగా కలసి జరిమానా ఉపసంహరించుకొకునేలా చూడాలన్నారు.

# రూ.450కోట్లతో 10,960 డిజిటల్ లైబ్రరీలు

## వర్సిటీలలో ఏప్రిల్ 5 నుండి విజనరీ జగన్ పేరుతో సెమినార్లు

## ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

**సచివాలయం, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధం గా ఆంధ్రప్రదేశ్‌లో డిజిటల్ గ్రంధాలయాలను ఏర్పాటు చేశామని ఆంధ్ర ప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు అన్నారు. విజ యవాడ ఠాగూర్ గ్రంధాలయంలో రాష్ట్రంలోని గ్రంధాలయ అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో పుస్తకాల కొనుగోలు, డిజిటల్ గ్రంధాలయాల ఏర్పాటు బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రతి పేద వానికి విద్యతో పాటు విజ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో విద్యా శాఖలో పలు సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అన్ని గ్రామాల్లో డిజిటల్ గ్రంధాలయాలు ఏర్పాటు చేయాలనే సీఎం జగన్ ఆలోచనలకు అనుగుణంగా రూ.450 కోట్లతో 10,960 డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కడపలో మొదటి డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశామన్నారు. పల్లె పల్లెకు విజ్ఞాన వీచికలు అందాలనే లక్ష్యంతో గ్రంధాల యాలను బలోపేతం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అన్ని యూనివర్సీ టీలలో ఏప్రిల్ 5 నుండి విజనరీజగన్ పేరుతో సెమినార్‌లు నిర్వహి స్తున్నామన్నారు. గత సంవత్సరం బడ్జెలో రాష్ట్రంలో గ్రంధాలయాల్లో పుస్తకాల కొనుగోలు చేయుటకు రూ.15.75 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటి వరకు రూ.10 కోట్లతో పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంధాలయాలకు అందించామన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్రంలోని గ్రంధాలయాలను నిర్వీ ర్యం చేశాయన్నారు. సామాజిక, విజ్ఞాన విషయాలకు సంబంధించి కొత్తగా ప్రచురింపబడిన (2021, 2022, 2023 సంవత్సరాల) పుస్తకాల నమూ నా ప్రతులను రచయితలు, ప్రచురణ కర్తల నుండి కోరుచున్నామన్నారు. ఈ నెల 27 నుండి ఏప్రిల్ 26 వరకు రచయితలు, ప్రచురణ కర్తల నుండి పుస్తకాలు నమూన ప్రతుల రిజిస్ట్రేషన్ కొరకు పుస్తకాల శాఖా గ్రంధాలయ భవనం, మొదటి అంతస్తు, శివాలయం ప్రక్కన, మెట్ల బజారు, పౌర గ్రంధాలయ సంచాలకుల వారి కార్యాలయ ం, మంగళగిరి నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ల్లో (పని దినాలు) ఉ.11 గంటల నుండి సా.4 గంటల వరకు నమూన ప్రతులు, పోస్ట్ ద్వారా గాని స్వయంగా గాని అం దజేయవచ్చునన్నారు. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ బుక్స్ చట్టంలోని నిబం ధనల ప్రకారం ముద్రించిన పుస్తకాలు మూడు ప్రతులను అందజేయవలసి ఉందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ, సంస్కృతం, కన్నడ, తమిళం మరియు ఒరియా సంబంధించి ప్రచురించబడిన పుస్తకాలు ఈ ఏంపికకు అవసరమైవున్నవని ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ ఎం.మందపాటి శేషగిరిరావు తెలపారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ పరిషత్ సభ్యులు జి.మహేష్, శ్రీమతి రెడ్డి పద్మావతి, వై.నర సింహరావు, అమిరుద్దీన్, పౌర గ్రంధాలయ సంస్ద ఉప సంచాలకులు సి.శ్రీనివాసరెడ్డి, 13 ఉమ్మడి జిల్లాల కార్యదర్శులు తదితర అధికారలు పాల్గొన్నారు.

# జంట నగరాల నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా అరిసికెరకు వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 28 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికులు డిమాండ్ మేరకు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనరాల నుంచి కర్ణాటకలోని అరసికెరకు వేసవి ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07233 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 30 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం రాత్రి 8:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, శుక్రవారం మధ్యాహ్నం 1:00 గంటలకు అరిసికెర చేరుకుటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07234 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 32 నుంచి జూన్ 30 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అరిసికెర నుంచి బయలుదేరి శనివారం ఉదయం 7:34 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చెర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్డు, గద్వాల, రాయచూరు, గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, యలహంక, చిక్‌బన్వారా, తుమకూరు రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**హైదరాబాద్-అరిసికెర-హైదరాబాద్ ప్రత్యేక రైళ్లు :** హైదరాబాద్ నుంచి అరిసికెర వెళ్లే నెంబర్ 07265 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఏప్రిల్ 4 నుంచి జూన్ 27 వరకు ప్రతి మంగళవారం రాత్రి 7:10 గంటలకు హైదరాబాద్ నుంచి బయల్దేరి బుధవారం మధ్యాహ్నం 1:00 అరిసికెర చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో అరిసికెర నుంచి హైదరాబాద్ వెళ్లే నెంబర్ 07266 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఏప్రిల్ 5 నుంచి జూన్ 28 వరకు ప్రతి బుధవారం మధ్యాహ్నం 2:00 గంటలకు అరిసికెర నుంచి బయల్దేరి గురువారం ఉదయం 8:30 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లుమార్గ మధ్యంలో సికింద్రాబాద్, కాచి గూడ, ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తిరోడ్, గద్వాల, కర్నూలు, డోన్; అనంతపురం, ధర్మవరం, యలహంక చిక్‌బన్వారా, తుమకూరు, రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# తిరుమల పవిత్రతను కాపాడు స్వామి

## అలిపిరి వద్ద టిడిపి శ్రేణుల నిరసన

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం.. శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండ పవిత్రతను కాపాడుకోవాల్సిన బాధ్యత స్వామివారిదేనని తెలుగుదేశం పార్టీ శ్రేణులు



నిరసన తెలిపాయి. తిరుమలకొండపై గంజాయి,మద్యం దొరుకుతుండటంపై తిరుపతి అలిపిరి గరుడ విగ్రహం వద్ద తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నాయకుడు నరసింహయాదవ్, జాతీయ,రాష్ట్ర కమిటీ నాయకులు మబ్బుదేవ నారాయణరెడ్డి, సూరాసుధాకర్‌రెడ్డి, పుష్పావతి యాదవ్, శ్రీధర్‌వర్మ, ఆర్‌సి మునికృష్ణ, సింగంశెట్టి సుబ్బరామయ్య, మన్నెం శ్రీనివాసులు, శ్రీధర్, వట్టికుంట శంకరనారాయణ, కంకణాల రజినీకాంత్ నాయుడు, కుమారమ్మ, తులసీరామ్, సింధుజ, మునిశేఖర్‌రాయల్ తది తరులు గంజాయి,మద్యంకు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతబట్టి గోవింద నామాలతో నిరసన తెలిపారు. వైసిపి ప్రభుత్వం తిరుమల పుణ్యక్షేత్రాన్ని వదలిపెట్టడం లేదని, పవిత్రతను దెబ్బతీసేవిధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంకటేశ్వరస్వామి చెంత నిస్సిగ్గుగా గంజాయి తీసుకువచ్చి విక్రయాలు జరుగుతున్నాయంటే ఈ ప్రభుత్వం ,పాలకమండలి తీరు ఏ పాటిదోనని ఆందోళన చెందారు. వెంకన్న కొండ పవిత్రతను స్వామివారే కాపాడుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు.

# టిటిడి వెబ్‌సైట్‌కు వేసవి 'సెగ'!

## వర్చువల్‌సేవ టిక్కెట్లకు సాంకేతిక సమస్య 20నిమిషాల్లో పునరుద్ధరణ

**తిరుమల,మార్చి 28ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవుల రద్దీకి ముందే ఏప్రిల్ నెల వర్చువల్ విధానంలో సేవా టిక్కెట్లు కోటా విడుదలైన కొద్దిసేపటికే తిరుమల తిరుపతి దేవస్థానం వెబ్‌సైట్‌కు తాకిడి ఎక్కువైంది. ఒక్కసారిగా భారీగా భక్తులు వెబ్‌సైట్‌ను తెరవడంతో ఈ కారణంగా హెవీహిట్స్ తాకిడికి వెబ్‌సైట్ సేవలు నిలిచిపోయాయి. టిటిడి ఐటి విభాగం సిబ్బంది 20 నిమిషాల తరువాత సాంకేతిక సమస్యను పునరుద్దరించడంతో యధావి ధిగా భక్తులు సేవా టిక్కెట్లను బుక్‌చేసుకున్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశవిదేశాల్లో ఉన్న గోవిందుని భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతినెలా ఆన్‌లైన్‌లో 22వతేదీ నుంచి 28వతేదీ లోపు రానున్న మరుసటి నెలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు, ఉచిత అంగప్రదక్షణ టోకెన్లు, వర్చువల్ సేవల టిక్కెట్లు, ప్రత్యేక దర్శనాల కోటా టోకెన్లను విడుదల చేస్తుంది. ఆయా తేదీల్లో భక్తులు భారీగా తమ తమ దర్శన టిక్కెట్లకోసం టిటిడి అధికారిక వెబ్‌సైట్‌పై ఆధారప డుతారు. ఇలా రానున్న ఏప్రిల్‌నెలకు సంబంధించి వర్చువల్ సేవల టిక్కెట్లను మంగళవారం ఉదయం టిటిడి ఐటి విభాగం విడుదల చేసింది. అయితే వేసవి సెలవులు మొదలుకానుండటంతో భారీగా భక్తులు తమ దర్శన టిక్కెట్లు, వర్చువల్ సేవల టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు ముందస్తుగా వెబ్‌సైట్‌ను తెరచి అందులో టిక్కెట్లు అందుకునేలా చూస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం వర్చువల్ సేవల టిక్కెట్లుకోసం భక్తులు భారీగా వెబ్‌సైట్‌ను తెరవడంతో ఒక్కసారిగా మొరాయించింది. వెంటనే ఐటి విభాగం సిబ్బంది సమస్యను పరిష్కరించారు. రోజుకు 5వేల టిక్కెట్లు లెక్కన కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలం కారసేవల టిక్కెట్లు నెలరోజులకు 1.5లక్షలు టిక్కెట్లను టిటిడి మంగళ వారం విడుదల చేసింది. అయితే రానున్న వేసవిసెలవులతో ఈ టిక్కెట్ల కోసం భారీ స్థాయిలో భక్తులు టిక్కెట్లు బుక్‌చేసుకునేందుకు ప్రయత్నిం చారు. వెబ్‌సైట్ 20నిమిషాలు మొరాయించింది.

# టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసి రక్షణచట్టం: లోకేష్

**అనంతపురం, మార్చి 28 ప్రభాతవార్త బ్యూరో :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం నల్గొండ్రాయనిపల్లిలో యాదవ సామాజికవర్గం ప్రతి నిధులతో మంగళవారం సాయంత్రం ముఖాముఖి సమావేశంలో టిడిపి యువనేత నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాలోకేష్ మాట్లాడుతూ యాదవులకు జగన్ ప్రభుత్వం తీరని అన్యాయం చేసింది అని ఆరోపించారు. ముఖ్యమైన పదవులు అన్ని ఒకే సామాజిక వర్గానికి ఇచ్చుకున్నారు. యాదవ సామాజిక వర్గానికి ఆర్థికంగానూ, రాజకీయంగా నూ న్యాయం చేసింది టిడిపి. టిడిపి హయాంలో కేవలం యాదవుల కోసం రూ.250 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఆర్థిక శాఖ, టిడిపి చైర్మన్, తుడా చైర్మన్, ఏపి ఐఐసి చైర్మన్ పదవులు యాదవులకు ఇచ్చింది టిడిపి. ఇప్పుడు ఆ పదవుల్లో ఎవరు ఉన్నారో యావ సోదరులు ఒక్కసారి ఆలోచించాలి. బిసిలపై వైసీపీ అక్రమ కేసులు పెట్టి వేదిస్తుంది. అందుకే టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బిసిరక్షణ చట్టం తీసుకొస్తాం అన్నారు. టీడీపీ హయాంలో 80 శాతం విసి పదవులు బిసిలకు ఇచ్చారు. జగన్‌పాలనలో జరిగింది సామాజిక అన్యాయంమాత్రమే. యాదవ కార్పోరే షన్‌ని జగన్ నిర్వీర్యంచేశారు. ఒక్క గొర్రె కొనడానికి రుణం ఇవ్వలేదు. పాడిపరిశ్రమ, గోపాల మిత్ర వ్యవస్థను జగన్ చంపేశారన్నారు.



లోకేష్ పాదయాత్రలో టిడిపి నేతలు

# బైరెడ్డిపల్లెలో విషాదం

## నీటికుంటలో పడి ముగ్గురు బాలికలు మృతి

**బైరెడ్డిపల్లె,మార్చి 28,ప్రభాతవార్త:** నీటికుంటలో పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బాలికలు మృతి చెందిన సంఘటన చిత్తూరు జిల్లా పల మనేరు నియోజకవర్గంలోని బైరెడ్డిపల్లె మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. బైరెడ్డిపల్లె మండలంలోని దేవదొడ్డి గ్రామానికి చెందిన కదిరెప్ప వారి కుటుంబసభ్యులతో కలసి మండలంలోని కోట్రపల్లె గ్రామ సమీపంలోని ఓ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కదిరెప్ప కుటుంబ సభ్యులతో పాటు తమిళనాడు రాష్ట్ర అరట్లకు చెందిన బంధువులు హాజరై ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.ఈ క్రమంలో దేవాలయ సమీపంలో ఓనీటికుంటలో కదిరెప్పకుమార్తె గౌతమి (13),తమిళనాడురాష్ట్రం, అరట్లకు చెం దిన సుబ్రమణ్యంకుమారై భవ్య (17), లేట్ వెంకటరామప్ప కుమారై మౌనిక (13)లుఈతకు వెళ్లారు.అయితే ఎంతసే పటికి వారు రాకపోవడంతో తోటిపిల్లలు కుటుంబసభ్యులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని ముగ్గరు బాలికలను నీటికుంటనుండి వెలికి తీసి 108 ద్వారా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ముగ్గురు బాలికలు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.




మృతి చెందిన బాలికల (ఫైల్)

# ఆ ముగ్గురిలో ఒక్కరు గెలిచినా నెల్లూరులోనే అడుగుపెట్టను

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ సవాల్

**నెల్లూరు సిటీ,మార్చి28, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలో ఇటీవల పార్టీమారిన ముగ్గురు ఎమ్మె ల్యేలలో ఏ ఒక్కరైనా రానున్న ఎన్నిక ల్లో గెలిచి అసెంబ్లీకి వస్తే తాను నెల్లూ రు జిల్లాలోనే అడుగు పెట్టనని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్‌యాదవ్ సవాల్ విసిరారు. 44వడివిజన్ బార్కాస్ సెంటర్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా స్థానిక నేతలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే అనిల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీలో సీటు లేదని తెలిసి పార్టీ మారిన ఎమ్మెల్యేలు ముగ్గురూ ఇంటికే పరిమితం అవుతారని ఎద్దేవా చేశారు. తనది రాజకీయ కుటుంబం కాదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు రెండుసార్లుసీటు ఇస్తే ఎమ్మెల్యేగా గెలిచానని తెలిపారు. 2024లో తనకు సీటుఇచ్చినా ఇవ్వకపోయినా సీఎం జగన్ ఆదేశాలతో పని చేస్తాన న్నారు.పార్టీ గుర్తు లేకుండా ఎన్నికల్లో గెలవడం అసాధ్యమన్నారు. టిడిపిలో సీటు ఖాయం చేసుకొని మాట్లాడాలని రూరల్ ఎమ్మెల్యేకి హితవు పలికారు.



# వెంకన్న ఆలయంలో రేపు శ్రీరామనవమి ఆస్థానం

## ఎల్లుండి పట్టాభిషేకం



**తిరుమల,మార్చి 28ప్రభాతవార్త ప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవిం చారనే పురాణ గ్రంధాల ఆధారంగా తిరుమల లో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపిం చడం ఆనవాయితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ (రేపు)వెంకన్న ఆలయంలో శ్రీరామన వమి ఆస్థానం, 31న శ్రీరామపట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహిం చనున్నారు. 30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. ఇందులో పాలు,పెరుగు,తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు,చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటల వరకు బంగారువాకిలిలో శ్రీరామన వమి ఆస్థానం జరుగుతుంది.ఈ సందర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలంకారసేవ రద్దయ్యింది. 31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారు వాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామపట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు.

IDBI బ్యాంక్
CIN65190MH2004GOI148838
IDBI బ్యాంక్ లిమిటెడ్
జోనల్ కార్యాలయం: డోర్ నెం.5-9-89/1&2, చాపెల్ రోడ్, P.B. No.370, హైదరాబాద్-500001, తెలంగాణ
హైదరాబాద్ జోన్‌లో ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ ఫర్నిషింగ్ కాంట్రాక్టర్లు, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్లు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజ కన్సల్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రీ-క్వాలిఫికేషను
IDBI బ్యాంకు వారు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వారి కొత్త బ్రాంచీలు, ప్రస్తుతమున్న బ్రాంచీలు/కార్యాలయాలకు ప్రతిపాదిత ఆధునీకరణ/ఇతర ప్రదేశాల్లో ఏర్పాట్లు/ మరమ్మతుల కోసం ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ ఫర్నిషింగ్ పనుల కాంట్రాక్టర్లు, విద్యుదీకరణ పనులు, మాడ్యులార్ ఫర్నీచర్ అమ్మకందారులు & సైనేజ్ కన్సల్టర్ల ఎంప్యానెల్‌మెంట్ కోసం ప్రతిపాదించుచున్నది. దరఖాస్తుల సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 10, 2023. వివరములకు దయచేసి బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ www.idbibank.in ను దర్శించండి.
హైదరాబాద్ సం/-
మార్చి 29, 2023 డిప్యూటీ జోనల్ మేనేజరు

వార్త

నీవు దృఢంగా నిలబడే విషయాలపై నీ ప్రవర్తన, జారిపోయే అంశాలపై నీ ఖ్యాతి నిలబడతాయి.

-రాబర్ట్ క్విలన్

# ఎన్నాళ్లీ కష్టాల సాగు?

భూమిని నమ్ముకున్నవారు ఎన్నటికి చెడిపోరనేది పాతకాలం నమ్మకంగా మారిపోయింది. గ్రామాల్లో ఉంటూ భూమిపై ఆధారపడుతూ వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతకడం ఒక శాపంగా పరిణమిస్తున్న దురదృష్టపు రోజులు దాపురించాయి. రైతుల సంక్షేమమే ధ్యేయమని, వారి అభ్యున్నతికి ఏమి చేయడానికి అయినా వెనుకాడమని రాజకీయపార్టీల నేతలు, పాలకులు ఎంతగా చెప్తున్నా, మరెన్ని కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం మారడం లేదు. ఒకపక్క ప్రకృతి సహాయ నిరాకరణ, మరొకపక్క తోటిమానవుడు చేస్తున్న దోపిడీ, దగాలతో రైతులు రోజురోజుకు కృంగికృశించిపోతున్నారు. ఆత్మహత్యల పరంపర కొనసాగుతూనే ఉంది. పంటల సాగులోపడుతున్న కష్టాల మాట అటుంచి పండిన పంటలు కూడా అమ్ముకోవడం రైతులకు గగనమైపోతున్నది. గతంలో ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని పొలాల నుంచి ఉత్పత్తులు ఇంటికి చేరితే ఊపిరి పీల్చుకునే రైతులు నేడు అది అమ్ముకోవడమే కాదు చివరకు డబ్బులు చేతికి వచ్చేవరకు ఎన్నెన్నో మోసాలకు గురవుతున్నారు. అలా ఎందరో మోసపోయిన రైతులు కోకొల్లలుగా ఉన్నారు. మొన్న పొగాకు రైతులు, నిన్నపత్తిరైతులు, మిర్చి రైతులు, వరి రైతులు, ఉల్లిరైతులు, ఇలా ఒక్కరేమిటి అన్నిరకాల రైతుల పరిస్థితి దేశవ్యాప్తంగా అలానే ఉంది. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా మారిపోయింది.ప్రభుత్వాల్లో పెరిగిన అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతాలతో రైతుల జీవితాలతో ఆటలాడుకునే దళారుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నది. ఇప్పుడు ప్రకృతి కూడా రైతుపై కన్నెర్ర చేస్తున్నదేమోననిపిస్తున్నది. సాధారణంగా వర్షాకాలంలోనే వాయుగుండాలు, తుఫాన్‌లు లాంటివి దాడి చేసి వ్యవసాయ రంగానికి నష్టం కలిగిస్తుంటాయి. మారిన కాలమానపరిస్థితుల్లో రుతువులు కూడా గతులు తప్పుతున్నాయేమోననిపిస్తున్నది. దాదాపు దశాబ్దకాలంగా యాసంగి పంటల కాలంలో కూడా ఈవర్షాలు రైతులకు భారీ నష్టాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో యాసంగిలో సంభవిస్తున్న అకాల వర్షాలతో పాటు గాలిదుమారాలు, వడగండ్ల వానలు అన్నదాతల శాపాలుగా తయారవుతున్నాయి. ఈయేడాది ఈ సీజన్‌లో కూడా కురిసిన అకాల వర్షాలతో లక్షలాది రూపాయల విలువైన పంటలకు నష్టం వాటిల్లింది. వడగండ్ల వాన పడిన ప్రాంతాల్లో రైతులకు కోలుకోలేని దెబ్బతగిలింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, మిర్చి లాంటి పంటలతో పాటు మామిడి, బొప్పాయి లాంటి పండ్ల తోటలకు కూడా భారీ నష్టం జరిగింది. దాదాపు రెండున్నర లక్షల ఎకరాల్లోని పంటలకు భారీ నష్టం వాటిల్లినట్లు అధికార అంచనాలే వెలువడుతున్నాయి. రైతులను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ఎకరాకు పదివేల రూపాయలు సహాయం ప్రకటించింది. కానీ కేంద్రప్రభుత్వం నుంచి ఇప్పటివరకు అలాంటి స్పందన లేదు. గతంలో కూడా ఇలాంటి నష్టాలు జరిగినప్పుడు కేంద్రప్రభుత్వం అంతంత మాత్రంగానే స్పందిస్తున్నది. వాస్తవంగా దేశవ్యాప్తంగా కరోనా సృష్టించిన బీభత్సం ప్రభావం వ్యవసాయరంగంపై కూడా కొంత పడింది. కేంద్రప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్ ధరలు వ్యవసాయరంగంపై మోయలేనిభారం మోపాయి. పెట్టుబడులు పెరిగిపోయాయి. ఎన్ని వ్యయప్రయాసాలకులోనై పండించిన పంటలకు గిట్టుబాటు ధర అనేది కాగితా లకే పరిమితమయింది. పెరిగిన పెట్టుబడుల ప్రకారం క్వింటాలు వరిధాన్యం ఉత్పత్తికి ప్రస్తుతం ఉన్న లెక్కలను పరిగణనలోకి తీసుకుంటే ఎంత తక్కువలో తక్కువ వేసుకున్నా రైతుల శ్రమకాకుండా రెండువేలఐదువందలరూపాయల వరకు ఖర్చుఅవుతున్నది.కానీ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతుధర ప్రకారం ఏడెనిమిది వందల రూపాయలు రైతులు నష్టపోవాల్సి వస్తుంది. ఏదిఏమైనా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిస్థితులు రైతుల జీవనాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. మరొకపక్క దళారులకు ఇష్టారాజ్యంగా మారిపోయింది. ఇంకొకపక్క ప్రకృతి పెట్టే ఇక్కట్లు రైతులను కుదేలు చేస్తున్నాయి. మార్చిలో కురుస్తున్న ఈ అకాల వర్షాలు రైతులోకాన్ని అతలాకుతలం చేస్తున్నది. యేడాదికి ఒకసారి వచ్చే మామిడి పంటపై తీవ్ర ప్రభావం చూపాయి.ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువ కావడంతో తమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఓదార్పుమాటలు వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. అటు ఆర్థికంగానూ, ఇటు మానసికంగానూ కృంగిపోతున్నారు. విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అప జయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెదరడు. తప్పటడుగులు వేయడు. ముందుకుసాగిపోతూనే ఉంటాడు. అదే సన్న గిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బతగిలినా తట్టుకోలేడు. తనకు తానుగా సమిధైపోతాడు.అందుకే విశ్వాసం అనేదిమానవ జీవన పోరాటంలో అత్యంత ముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే దేశవ్యాప్తంగా రైతులు నిరాశా నిస్పృహలతో తమలో తాము కృంగికృశించి మరో గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు ఈ పరిస్థితుల్లో వ్యవసాయం చేసి నష్టపోయేకంటే 'కాడి కింద పెట్టాలనే ఆలోచనలోకి వెళ్తున్నారు. రైతులు ఆ నిర్ణయానికి వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహకే అందదు. సాంకేతికంగా ఎంత అభివృద్ధి సాధించినా, ఇతర రంగాల్లో ముందుకు దూసుకువెళ్తున్నా మానవుడు జీవించడానికి ఆహారం కావాలి. ఇంతపెద్ద జనాభాకు ఆహారం వారి 'చెమట' పుణ్యమేననే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలి.

> భగవంతునికి నీవు ఎంత దూరంలో ఉన్నావో, భగవంతుడు నీకూ అంతే దూరంలో ఉంటాడు.



రమణ మహర్షి

> దేవుడు నైపుణ్యం ఇస్తాడు కానీ దానిని మానవుడు తన చేతుల ద్వారానే ఉపయోగించుకోవాలి.



జార్జి ఇలియట్

## ప్రజావాక్కు

### దివ్యదర్శనం టోకెన్లు

తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వెళ్లే భక్తులకు ఏప్రిల్ 1 నుంచి దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని తితిదే నిర్ణయించింది. ఈ నిర్ణయం సామాన్య భక్తులకు ఆనందం కలిగిస్తుంది. కరోనాకు ముందు దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తున్న దేవస్థానం కరోనా సమయంలో వీటిని నిలిపివేసింది. అనంతరం ఇప్పుడు ఏప్రిల్ 1నుంచి ప్రయోగాత్మకంగా అలిపిరి మార్గంలో 10వేలు, శ్రీవారి మెట్టు మార్గంలో 5వేల టోకెన్లు మంజూరు చేయనున్నారు. దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేయాలని గతయేడాది నుంచి సామాన్య భక్తులుతితిదేను కోరుతున్నారు. వేసవిసెలవుల్లో శ్రీవారిదర్శనం కోసం కొండమీదకు వచ్చే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది. సర్వదర్శనం కొరకు రెండు నుంచి మూడు రోజుల పాటు కంపార్ట్మెంట్‌లలో ఎదురుచూడాల్సి ఉంటుంది. దివ్యదర్శనం టోకెన్ల మంజూరుతో సామాన్య భక్తులకు దర్శన కష్టాలు తీరనున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పోలీసులకే తలవంపులు

రాష్ట్రంలో పోలీసు సిబ్బంది కొరతతో నేరాలు, అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా సిబ్బంది నియామకాల్లేవు. ఈ నేపథ్యంలో ప్రజలకు రక్షణగా ఉండవల్సిన రక్షకభటులు నెల్లూరునగరంలో ఓ ప్రజాప్రతినిధి ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం సిగ్గుచేటు. అసలు ఫ్లెక్సీలను నిషేధించామని ప్రచారం చేసుకుంటున్న పాలకులు ఓ.సి.ఐ,స్థాయి అధికారి పర్యవేక్షణలో ఫ్లెక్సీకి రక్షణగా విధులు నిర్వహించడం రాష్ట్ర పాలనకు అద్దంపడుతున్నది మరి ఇది రివర్స్ పాలనగా భావించాలి.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### విలువల్ని పెంపొందించాలి

దేశంలో ప్రతిసారి ఏదోఒక పెద్దహత్యలేక మానభంగం జరిగిన ప్రతిసారి నూతన చట్టాలు తీసుకురావడం సాంప్రదా యమైపోయింది. నిజంగా ఆ చట్టాలవల్ల జరగాల్సిన ఆకృత్యాలు ఏమైనా ఆగాయా అని ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉంది. అసలు ఇలాంటి దారుణాలు జరగకూడదు. అంటే మారాల్సింది చట్టాలులేక మానవప్రవర్తనలో మార్పా? చట్టాలను మార్చినంత మాత్రానా మానవుని ప్రవర్తనలో మార్పు వస్తుందనుకోలేం.ముందుగా మానవుని ప్రవర్తనలో మార్పు రావాలి. ఈ క్రమంలో మానవ విలువల గురించి అవగాహనను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

### టిఎస్‌పిఎస్‌సి ప్రక్షాళన చేయాలి

ఏ వ్యవస్థలోనైనా సరైన పర్యవేక్షణ లేకుంటే ఆవ్యవస్థ లోపభూయిష్టంగా మారుతుంది. పరీక్షా పత్రాల లీకేజీల వ్యవహారంలో కూడా అదే జరిగింది. తెలంగాణ పబ్లిక్‌సర్వీస్ కమిషన్‌లో ప్రశ్నపత్రాల లీకేజీ రాష్ట్రాన్ని కుదిపేసింది. అసలు అక్కడ ఏం జరిగింది? అక్కడసిబ్బంది పనితీరు ఎలాఉంది? అని తెలుసుకునే నాథుడేలేకపోవడంతో సిబ్బంది ఇష్టారాజ్యంగా మారి, ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. వారి నిర్లక్ష్యానికి ఎంతో భవిష్యత్తు ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోతున్నారు. అధికారుల తప్పిదాల వల్ల పొరపాట్లు జరిగాయని చెప్పడం సహించరాని నేరం. ప్రస్తుతం టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేటికాలంలో లక్షలాదిమంది నిరుద్యోగులు రాసే పరీక్షా పత్రాలను గోప్యంగా ఉంచాలన్న కనీస బాధ్యత అధికారులపైన ఉంది. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులదే.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### అతివేగం అనర్థం

రాహుల్‌గాంధీపై పార్లమెంట్ అనర్హతవేటు వేయడం అనుచితం. పరువునష్టం కేసులో సూరత్‌కోర్టు ఆయనకు రెండేళ్ల జైలు శిక్ష విధించింది.అయితే వెంటనే ఆతీర్పుని, శిక్షని ఒకనెలపాటు అమలు కాకుండా సస్పెండ్ చేసింది. ఆ తీర్పుపై అప్పీల్ చేసుకునే అవకాశం ఇవ్వాలని కోర్టుఉద్దేశ్యం.ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం సుప్రీం మార్గదర్శకాల ప్రకారం ఎవరైనా చట్టసభల్లోని సభ్యుడు ఏదైనా కేసులో రెండేళ్లు, అంతకు మించి జైలు శిక్షకు గురైతే వెనువెంటనే ఆ సభ్యత్వానికిఅనర్హుడు అయ్యేవీలుంది. ఇంతకుముందు మూడు మాసాల వరకూ గడువు ఉండేది. ఇప్పుడా అవకాశం లేదు. కేసుకి సంబంధించి ఆయన రెండేళ్ల గరిష్ట శిక్షకు పాత్రుడయ్యే విషయంలో కోర్టు పరిశీలించడానికి ఎక్కువ అవకాశంఉంది. ఈ విషయాలన్నీ బేరీజు వేసుకుని పార్లమెంట్ తొందరపడకుండా ఉండాల్సింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### స్టడీ టూర్‌లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమపథకాలు అమలు చేయడానికి చాలా కృషి చేస్తుంది. ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో వివిధ అంశాలను పరిశీలన చేయడానికి పరిశీలన బృందంలో ఎమ్మెల్యేలతోపాటుగా రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డిపట్టాపొందిన వివిధఅంశాలలో సమగ్రమైన పరిశోధన అనుభవం కలిగిన వారికి కూడా అవకాశాలు ఇవ్వాలి. ప్రత్యేకంగా పిహెచ్‌డిపట్టా పొందిన వారి చేత ప్రత్యేకమైన పరిశోధన స్టడీ టూర్లు నిర్వహించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'రాజకీయ పాళి'లో నలుగుతున్న పోలవరం

***14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది. 2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీల కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా, చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతో అటు పోలవరం, ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి.***



వి.శంకరయ్య

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా ముగిసిన అధ్యాయమని ప్రకటించిన మరు రోజునే పోలవరం రిజర్వాయర్ కాకుండా ఒక బ్యారేజీగా మిగుల్చుతూ చట్ట సభసాక్షిగా కేంద్రమంత్రి ప్రకటించారు. గమనార్హమైన అంశమేమంటే ఆ రోజునే పోలవరం గురించి శాసన సభలో ముఖ్యమంత్రి అదే విధంగా ప్రకటన చేశారు. ఇద్దరూ కూడబలుకుకొని ఈ ప్రకటనలు చేసినట్లుంది. పోలవరం అంశంలో ఒక మెలికపెట్టి రాష్ట్ర ప్రజలను ముఖ్యమంత్రి భ్రమల్లో ఉంచేందుకు పూనుకున్నారు. తొలిదశలో కేంద్ర జలసంఘం నియమావళి మేరకు ప్రస్తుతం 41.15 మీటర్ల వరకే నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం చేయబడుతుందని ఆ మేరకు 15వేల కోట్ల రూపాయలు ప్రధాన మంత్రిని కోరినట్లు ముఖ్యమంత్రి శాసనసభలో వెల్లడించారు. ఏ ప్రాజెక్టుగాని ఎన్ని దశల్లో నిర్మించినా ప్రాజెక్టు మొత్తం డిపిఆర్ ముందుగా ఆమోదించి తీరాలి. కర్ణాటకకు చెందిన జాతీయ ప్రాజెక్టుగా కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించిన అప్పర్ భద్రకు రెండవ డిపిఆర్ ఆమోదించారు. కాగా నదుల అనుసంధానంపేర చేపట్టిన కెన్ బెత్వా ప్రాజెక్టుకు తుది డిపిఆర్‌ను ఆమోదించి రెండు పథకాలకు బడ్జెట్‌లో కేంద్రం నిధులు కేటాయించింది. పోలవరం అంశంలో రెండవ డిపిఆర్ ఇంతవరకు తేలలేదు. ఏనాడు కేంద్రబడ్జెట్లో నిధులు కేటాయించలేదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం 16,010.45 కోట్ల రూపాయల వ్యయంతో అప్పట్లో ప్లానింగ్ కమిషన్ పోలవరం ప్రాజెక్టు తొలి డిపిఆర్ ఆమోదించిన తర్వాత సవరించిన రెండవ డిపిఆర్ తదనుగుణంగా పెట్టుబడి అనుమతి జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించినా కేంద్రం ఆమోదించలేదు. కేంద్ర జలవనరుల శాఖమంత్రి శాసనసభలో ముఖ్యమంత్రిగాని రెండవ డిపిఆర్ గురించి ప్రస్తావించలేదు. ఇది రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టడం కాదా? రెండవ డిపిఆర్ ఆమోదానికి సమయం పడుతుందని మాత్రం ముఖ్యమంత్రి చెప్పారు. రెండవ డిపిఆర్ ఆమోదం పెట్టుబడి అనుమతి పొంది దశలవారీగా పోలవరం నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి చెప్పివుంటే సందేహించవలసి ఉండేది కాదు. 2010-11 షెడ్యూల్ రేట్ల ప్రకారం సాగునీటి వ్యయం 9,307.34 కాగా 2020లో తోక కోసి సున్నం పెట్టిన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ ప్రాజెక్టు పూర్తికావాలంటే 2017-18 షెడ్యూల్ రేట్ల ప్రకారం కేవలం సాగునీటి వ్యయం 35,950.16 కోట్లు అవసరమని చెబుతూ అదే సమయంలో కేంద్రమంత్రి వర్గం ఆమోదం మేరకు 2013-14 షెడ్యూల్ రేట్ల మేరకు 20,398.81 కోట్లుగా కేవలం సాగునీటి వ్యయంగా తేల్చి కేంద్ర ఆర్థికశాఖకు సమర్పించింది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పంపుతున్న బిల్లులను కేంద్ర ఆర్థికశాఖ 2013-14 రేట్ల ప్రకారం ఆమోదించి మిగిలిన మొత్తాన్ని తగ్గించి బిల్లులు చెల్లించుతోంది. అంటే ఈ పాటికే దాదాపు 12వేల కోట్లు కేంద్రం ఇచ్చినందున మరొక పదివేల కోట్లతో సరిపెట్టేందుకు కేంద్రం సిద్ధమవుతోంది.గతంలో పదివేల కోట్లు కావాలని రాష్ట్రప్రభుత్వం కోరింది. తాజాగా కర్ణాటకలో కొత్తగా జాతీయ ప్రాజెక్టుగా చేపట్టిన అప్పర్ భద్రకు ఈ బడ్జెట్‌లో 5,300 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం మేరకు చట్టబద్ధత గల పోలవరం ఊసేఎత్తలేదు. వాస్తవంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అభిప్రాయానికి వచ్చి నీటి నిల్వ



సామర్థ్యం తగ్గించేందుకు సిద్ధమైనట్లుంది. పోలవరం నీటి నిల్వ సామర్థ్యం 41.15 (135 అడుగులు) మీటర్లకు పరిమితం చేస్తే 119.40 టియంసిలు నీరు అంటే డెడ్‌స్టోరేజ్ మాత్రం నిల్వ ఉంటాయి. 75.20 టియంసిలు లైవ్ స్టోరేజ్ గురించి మరచి పోవలసినదే. ఇవన్నీ ముందుగా తెలిసి కాబోలు ముఖ్యమంత్రి గతంలో విశాఖ తాగునీటికి పైపులైన్ ప్రతిపాదనతోపాటు పోలవరం నుండి ఎత్తిపోతలు పథకం ప్రతిపాదించారు. అంటే పోలవరం కుడి ఎడమ కాలువల్లో వరదరోజుల్లో తప్ప గ్రావెటీ ద్వారా నీళ్లు పారించడం మరచిపోవలసిందే. గమనార్హమైన అంశమేమంటే ఈ పాటికే స్పిల్‌వే 150 అడుగుల సామర్థ్యంతో నిర్మించినందున ప్రస్తుతం నీటి నిల్వ సామర్థ్యం తగ్గించగలరే గాని ప్రాజెక్టు ఎత్తు మాత్రం సాంకేతికంగా తగ్గించలేరు. గోదావరి ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినప్పటి నుండే కృష్ణ నదిలో సాగర్ ఎగువ భాగంలో 80టియంసిల కృష్ణ నికరజలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఈ వెసులుబాటు చూసుకొని కర్ణాటక అప్పర్ భద్రకు ఇందులో నుండి తమ వాటా అని కొంత నీరు చూపెట్టి కేంద్ర జలసంఘం వద్ద ఆమోదం పొందినది.సాగర్ ఎగువ భాగంలో తమ రాష్ట్రం ఉందని కర్ణాటక మహారాష్ట్రాల వాటా పోగా మిగిలిన 45 టియంసిలు తమకు చెందుతాయని తెలంగాణ వాదిస్తోంది. గోడ దెబ్బ చెంపదెబ్బ అంటే ఇదే. పోలవరం నీళ్లురావు. కృష్ణనదిలో ఎగువ రాష్ట్రాలు నికర జలాలు వాడుకోబోతున్నాయి. కాగా ప్రత్యేక హోదా అంశంలోనూ కేంద్ర ప్రభుత్వం తొలి నుండి దొంగాట సాగించింది. అంతక్రితం ప్రత్యేక హోదా ఇచ్చిన రాష్ట్రాలకు ప్లానింగ్ కమిషన్ ప్రతి పాదనలు చేస్తే జాతీయాభివృద్ధి మండలి ఆమోదంతో మంజూరు చేయగా ఆంధ్ర ప్రదేశ్ వచ్చేసరికి విభజన చట్టంలో లేదని కొన్నాళ్లు కాలయాపన చేసింది. ఈ లోపు 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు చూపెట్టి మొత్తంగా సున్నా చుట్టింది. 2015-16 ఆర్థిక సంవత్సరం కేంద్ర బడ్జెట్ సమయంలో 14వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులోనికి వచ్చాయి.14వ ఆర్థికసంఘం ప్రత్యేకహోదా గల రాష్ట్రాలకు సాధారణ రాష్ట్రాలకు మధ్య తేడా లేకుండా సిఫార్సు చేసింది. అంతక్రితం కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలను రద్దు చేసింది. కేంద్ర సాధారణ మద్దతు, ఇతర అదనపు కేంద్ర మద్దతు, ప్రత్యేక కేంద్ర మద్దతు, ప్రత్యేక ప్రణాళిక మద్దతులను రద్దు చేసి కేంద్ర పన్నుల వాటా లభించిన తర్వాత కూడా లోటు రాష్ట్రాలకు నిధులు కేటాయించింది. ఫలితంగా 2016లో ప్రత్యేక హోదా బదులు ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ప్రకటించింది. ఇవన్నీ తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను అప్పట్లో నిలదీశారు. ఇదిలావుండగా అప్పటివరకు ప్రత్యేకహోదా పొందుతున్న రాష్ట్రాలకు 2017నుండి 2027వరకు పది సంవత్సరాలకు పారిశ్రామిక రాయితీల కింద 27,144 కోట్లు కేంద్రమంత్రి వర్గం ఆమోదం పొంది ఆ రాష్ట్రాలకు వెసులుబాటు కల్పించింది. ఇన్ని వాస్తవాలు కళ్లముందు ఉండగా 2019 ఎన్నికల్లో తనకు 25 మంది పార్లమెంటు సభ్యులను గెలిపించి ఇచ్చితే ప్రత్యేకహోదా తీసుకువస్తానని జగన్మోహన్ రెడ్డిఎలాచెప్పగలిగారు? 14వ ఆర్థిక సంఘం సిఫార్సులతో ప్రత్యేకహోదా ముగిసిన అధ్యాయమని కేంద్రం ప్రకటించడం ఇది కొత్తకాదు. ఈ అంశంఎప్పుడో బహిర్గతమైంది.2017లో ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలు కోసం కేంద్రమంత్రి వర్గ ఆమోదంతో ప్రత్యేకంగా నిధులు కేటాయించిన అంశమైనా దృష్టిలో పెట్టుకొని రాజ్యసభలో వైసిపి సభ్యులతో గట్టెక్కుతున్న కేంద్ర ప్రభుత్వాన్ని ఆ తరహాలోనే తమ రాష్ట్రానికి పారిశ్రామిక రాయితీలు ఇవ్వమని ఎందుకు అడగలేకున్నారు? ప్రత్యేకహోదా కేవలం హామీ మాత్రమైనా చట్టబద్ధతగల పోలవరం ప్రాజెక్టు రెండవ డిపిఆర్ ఆమోదం గురించి కేంద్రాన్నిముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిలదీయడంలేదు. ఏతావాతా జరిగిందేమంటే ముఖ్యమంత్రి తన బలహీనతలతోఅటు పోలవరం,ఇటు ప్రత్యేకహోదా గాలికి వదిలేశారని భావించాలి. ●

# ఆర్థిక సుడిగుండంలో చిక్కిన పాకిస్థాన్



పతకమూరు దామోదర్‌ప్రసాద్


మన దాయాది దేశం ఇస్లామిక్ మతరాజ్యం పాకిస్థాన్ ప్రస్తుతం తీవ్ర రాజకీయ సంక్షోభంలో కూరుకుపోయి దివాలా దిశలో ఉంది. భారత స్వాతంత్ర్య పోరాటం ఉధృతం కాగా బ్రిటిష్ సామ్రాజ్యవాదులు వలసపాలనను వదులుకోక తప్పలేదు. స్వాతంత్ర్యం ప్రకటన చేసినా మతప్రాతిపదికగా దేశాన్ని ముస్లిం పాకిస్థాన్, హిందుస్తాన్‌లుగా చీల్చి రెండు దేశాల మధ్య ఆరని వైషమ్యజ్వాలను రగిలించారు. స్వాతంత్ర్యానంతరం భారత ప్రజాస్వామ్యవ్యవస్థ ఎన్ని లొసుగులున్నా చట్టబద్ధపాలన సాగిస్తూ రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించిం పురోగమిస్తుండగా పాకిస్థాన్ తీవ్ర మతవిద్వేషభావనలు, ఇస్లామిక్ ఉగ్రవాదశక్తుల హింసాకాండ, అంతఃకలహాలో కొట్టుమిట్టాడుతూ కునారిల్లుతోంది. భారత వ్యతిరేకతే ప్రధానంగా సైన్యం నీడలో ప్రజాస్వామ్యపునాదులు బలహీనపడి ప్రస్తుతం కుప్పకూలేస్థితికి చేరుకొంది. ఒకవైపు బెలూచిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా చేయాలని బెలూచీల ఆందోళనలు, మరోవైపు సరిహద్దు రాష్ట్రం ఇస్లామిక్ మత తీవ్రవాద శక్తులకు నెలవై షియా, సున్నీ తెగల వైషమ్యాలకు ఆజ్యం పోసింది. తరచూ తీవ్రవాదశక్తులు బాంబు దాడులు, హింసాకాండలో వందలాది మంది హతువుతూనే ఉన్నారు. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో అమెరికా పాక్‌ను చేరదీసి ఆయుధ, ఆర్థిక సాయం అందించి భారత వ్యతిరేకతను పెంచిపోషించింది. అనేక యుద్ధాలకు కారణమైంది. సౌదీ అరేబియా, యూఏఇ తదితర ముస్లిం దేశాలు పాక్‌కు అవసరమైనప్పుడల్లా ఆర్థిక సాయం అందించి 'ఇస్లామిక్ అణుబాంబుతయారీకి తోడ్పడ్డాయి. తాజాగా చైనా బెల్డ్‌రోడ్, ఆర్థిక కారిడార్‌ల పేరుతో పాకిస్థాన్‌ను మచ్చిక చేసుకొని తన ఆర్థిక ప్రయోజనాలను నెరవేర్చుకుంటూ అరేబియా సముద్రం ద్వారా ఆఫ్రికా తదితర దేశాలకు దగ్గరి మార్గాలను ఏర్పరచుకుంటోంది. భారత్‌కు వ్యతిరేకంగా పాక్‌ను ఎగదోస్తోంది. విఫల మత రాజ్యం పాకిస్థాన్ అడలేక మద్దెల ఓడు అన్నట్లు ప్రజాస్వామ్య వ్యవస్థల నిర్వహణ లో విఫలమై అనేక అంతర్జాతీయ వేదికలలో కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావిస్తూ భారత వ్యతిరేక విషాన్ని విరజిమ్ముతూ సొంత ప్రజలనే పక్కదోవ పట్టిస్తోంది. అనేక చిన్న దేశాలు సైతం ఆధునిక ప్రజాస్వామ్యవ్యవస్థలో పురోగమిస్తుండగా పాకిస్థాన్ మాత్రం ఇస్లామిక్ మతరాజ్యంగ భారత వ్యతిరేకతే ధ్యేయంగా తన సైనిక, రక్షణ, వ్యయాన్ని పెంచి, ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో విఫలమై ఆర్థిక పతనావస్థకు చేరడం విచారకరం. పాక్ సైనిక నాయకత్వం గత పార్లమెంట్ ఎన్ని కలలో ప్రధాని నవాజ్ షరీఫ్ ముస్లింలీగ్‌ను కట్టడి చేయడానికి, ఎన్నికలలో రిగ్గింగ్‌కు తోడ్పడి ఇమ్రాన్‌ఖాన్ పార్టీ తెహ్రిక్ ఇ పాకిస్థాన్ పార్టీకి కృత్రిమ మెజారిటీ వచ్చేలా కుతంత్రాలు పన్ని, ఖాన్‌కు పాక్ ప్రధాని పదవి కట్టబెట్టింది.కొన్నాళ్లు సైనిక నాయకత్వం,ఇమ్రాన్ ఖాన్‌ల మధ్య సయోధ్య కొనసాగింది. సైనిక నేతలు పరిపాలనలో తలదూర్చి ఆజ్ఞలు జారీ చేస్తుండడం, గిట్టని ఇమ్రాన్‌ఖాన్ స్వతంత్ర వైఖరినవలంబించడంతో పాక్ సైనిక నాయకత్వం ఈసారి పీపుల్స్ పార్టీ కూటమికి మద్దతిచ్చి నవాజ్‌షరీఫ్ సోద రుడు షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేసింది. అయితే ఇమ్రాన్ ఖాన్‌కు పరిపాలనపై,ఆర్థికపరిస్థితి మెరుగుపరచడంపై తగినబాధ్యత వహించక పోవడంతో గత నాలుగేళ్లుగా పాక్ ఆర్థికపరిస్థితి క్షీణిస్తూ వస్తుందని అయితే ఈ పాపం తాజాగా ప్రధాని బాధ్యతలు చేపట్టిన షాబాజ్ షరీఫ్ ప్రభుత్వంపైపడి ప్రజల్లో ఆగ్రహం రగులుకొంది. ద్రవ్యోల్బణం, అధిక ధరలు, నిరుద్యోగం ఆర్థిక అసమానతలు పెచ్చుపెరగడం, జీవన ప్రమాణాలు క్షీణించడంతో పాక్ ప్రజల్లో దారిద్ర్యం పెరిగి బతుకు దుర్భరమవుతోంది. ఇందుకు ఇమ్రాన్ ఖాన్ అసమర్థ పాలనే ప్రధాన కారణం. కొన్ని విషయాలలో ఇమ్రాన్ స్వతంత్రించడం నచ్చక ఆయనను గద్దె దించి షాబాజ్ షరీఫ్‌ను ప్రధానిగా చేశారు. ఎవరైనా పాక్ ప్రధానులు కీలుబొమ్మలుగా ఉండాల్సిందేతప్ప స్వతంత్రంగా విధాన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛలేదు. పార్టీల నేతలు మాట వినకపోతే జియావుల్‌హక్ ముషారఫ్ వంటి సైనిక మంత్రులు స్వయంగా తామే దేశాధ్యక్షులై నిర్ణయాలు తీసుకోవడం చూశాం. అమెరికా అండతో పలుమార్లు ఈనియంతలు పరిపాలన చేయడం, యుద్ధాలకు దిగడం తెలిసిందే. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఉద్యమకారులకు ఏది న్యాయం?

మోటె చిరంజీవి

కొత్త ఒకవింత, పాత ఒక రోత అనే సామెత చందంగా మారింది ఉద్యమకారుల పరిస్థితి. పార్టీలో అనేక పదవులు అనుభవిస్తున్న వారుకూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొనలేకపోగా వ్యతిరేకించేవారే నేడు ఆయా పదవులలో వెలిగిపోతున్నారు. సీనియర్ల అనుభవాన్ని, పరిచయాలను పూర్తిస్థాయిలో పార్టీ వినియోగించుకోవడం వల్లనే అనేకమార్లు పార్టీఓటమిపాలు అవ్వడం అన్నది సత్యం. ఉద్యమంలో పోరాడిన వారికి ఎటువంటి పార్టీ పదవులు లేవు. పైరవికారులకు పదవులు,అధికారం, కాంట్రాక్టులు ఇలా అనేకరకాలుగా లాభపడుతున్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులను సైతం వీరే చేజిక్కించుకుంటూ, వీరు చెప్పినవారికి మాత్రమే అనేక సొసైటీలకు డైరెక్టర్లుగా, ఛైర్మన్లుగా,మండల,జిల్లా, రాష్ట్రస్థాయి ఛైర్మన్ పదవులు వచ్చేలా చూసుకుంటున్నారు. అసలు సిసలు ఉద్యమనాయకుల ఊసేక్కడని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇకనైనా ఉద్యమకారులను చేరదీసి వాళ్లకి సముచితస్థానం కల్పిస్తేనే బిఆర్‌ఎస్ పార్టీకి మళ్లీవచ్చే ఎన్నికలలో మనుగడ ఉంటుంది. ఉద్యమనాయకుల నుండి ఎప్పుడు పిలుపు వచ్చినా యుద్ధానికి సిద్ధమమైన సైనికులవలె ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలతో రాష్ట్రాన్ని స్తంభింపచేశారు.ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేశారు. మా తెలంగాణ మాకు కావాలంటూ నినాదాలతో హోరెత్తించారు. నీళ్లు, మా నిధులు, నియామకాలు అనే నినాదాలతో, ప్రత్యేక ఎజెండాతో తెలంగాణ రాష్ట్ర సాధనలో అనేకమంది విద్యార్థులు, ఉద్యోగస్తులు, మేధావులు, కవులు, రచయితలు కళాకారులు, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిఊది అనేక మంది ఉద్యమకారులు అసువులు బాసారు.వందలాది మంది ప్రజల బలిదానాల తర్వాత జూన్ 2వ తేదీన 2014న సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అనేక పోరాటల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో కొంతమంది నాయకులు, కార్యకర్తలు తప్ప మెజారిటీ ఉద్యమ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు మొండిచెయ్యి ఎదురైంది.లాఠీలు, తూటాలకు ఎదురొడ్డి నిలిచి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేసిన ఉద్యమ నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బతుకుదెరువు పోరాటం చేస్తున్నారు. నిజమైన ఉద్యమకారులు కంటికి కనిపించడం లేదు. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి నెలకొంది. ఉద్యమాన్ని అవహేళన చేసినవారు,ఉద్యమానికి వెన్నుపోటు పొడిచినవారు, అసలు స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నవాళ్ల ఈరోజు పదవులను,అధికారాన్ని అనుభవించడం సిగ్గుచేటు. ఉద్యమకారులు ఎవరికి వారే ప్రత్యామ్నాయ మార్గాలను వెతికే పనిలోపడ్డారు. అందుకోసం ప్రధాన రాజకీయ పార్టీలవైపు మొగ్గుచూపెందుకు సిద్ధమవుతున్నారు.వీరితోపాటు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నాయకులు సైతం నామినేటెడ్ పదవులు రాక అసంతృప్తిలో ఉన్నారు. ఉద్యమ పార్టీ అయిన టిఆర్‌ఎస్‌లో సుమారు 9ఏళ్లుగా చిన్నచిన్న స్థాయిలలో, పార్టీ హోదాలలో పనిచేసినప్పటికీ కీలకమైన నామినేటెడ్ పోస్టుల కోసంఎదురు చూస్తున్నారు కొందరు.మరి కొందరికి ఎటువంటి పదవులు



రాక ఇబ్బందిపడుతున్నారు. కానీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి, కాలం ముగిసే సమయం దగ్గర పడుతుంది. ఇప్పటికే రెండో దఫా అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ నాలుగు వసంతాలు పూర్తి చేసుకొని ఐదవ వసంతంలోకి అడుగు పెట్టింది. భారత రాష్ట్రసమితిగా జాతీయ రాజకీయాల్లోకి చేరింది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు రాను న్నాయి. పార్టీలో బలమైన నాయకులు పదవులు రాక వేరే పార్టీలవైపు చూస్తున్నారు. దీంతో తెలంగాణ ఉద్యమకారులు, పార్టీలోని అసంతృప్తివాదులు పదవులపై ఆశ పెట్టుకుని వచ్చిన వారు సైతం అసంతృప్తి సెగతో ఉన్నారు.వీరంతా ఇప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలవైపు చూస్తున్నారు.ఎవరికి వారే యమున తీరే అన్నట్టుగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రవర్తిస్తున్నారు. విద్యార్థి ఉద్యమనాయకులు, ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా ఇబ్బందిపడుతున్నారు. అంతేకాక ఉద్యమకారులపైన కేసులుపెట్టి వారిని హింసిస్తున్నారు కూడా. ఒక్క ఉస్మానియా విశ్వవిద్యాలయానికి తప్ప ఏ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన విద్యార్థి నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు.కనీసం ఎమ్మెల్యేల పరిధిలో ఉన్న దేవాలయాలు,మార్కెట్‌లు, గ్రంథాలయాలు, ఇతర వాటికి సంబం ధించిన పదవులను కూడా భర్తీచేయడంలేదు. కొంతమంది ప్రజా ప్రతినిధులు పైసలకోసం పదవులను అమ్ముకుంటున్నారన్న అపవాదు ఉంది. పక్కరాష్ట్రంలో సుమారుగా 140 రాష్ట్రస్థాయిఛైర్మన్‌లు, 1200పైగా డైరెక్టర్‌లను నియమిస్తే మన రాష్ట్రంలో అందులో సగం కూడా భర్తీ చేయలేదు. ఉద్యమకారులంతా నిరాశ,నిస్పృహలో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తే అప్పుడు తమ సత్తాచాటాలని చూస్తున్నారు. ఇప్పుడుఅధికారంలో ఉందికదా అని ఎదురుచూస్తున్నారు. కేడర్‌ను కాపాడుకోలేని లీడర్ అవసరమా అని ఆలోచిస్తున్నారు.ఉద్యమ భావజాలం నుంచి ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోనే ఉద్యమకారులకు అన్యాయం జరుగుతుందని రోధిస్తున్నారు. రాష్ట్రంలోనే న్యాయం చేయలేనివారు, దేశంలో ఏంన్యాయం చేస్తారని కెసిఆర్‌ను నిలదీస్తున్నారు. ప్రగతి భవన్‌లో ఉండే కెసిఆర్‌కు ఎమ్మెల్యేలుగానీ, మంత్రులు గాని ఉద్యమకారుల బయోడేటా పంపరు. వారు నామినేటెడ్ పోస్టు ఇవ్వరు అని, యుద్ధానికి సిద్ధం కావాలని ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. నికాసైన ఉద్యమకారుల బయోడేటాను కూడా ఇంటెలిజెన్స్ ఇస్తుందా లేదా అనేది ఆలోచించాలి. ఉద్యమపార్టీ పోయి ఉద్యమద్రోహుల పార్టీగా అవతరించిందని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నా కూడా ఉద్యమకారుల ఊసే లేకుండా ప్రగతి భవన్ లోని కొంతమంది నాయకులు చెప్పినవారికి మాత్రమే నామినేటెడ్ పదవులు ఇస్తున్నారు. 20ఏళ్లుగా పార్టీకి పనిచేసినటువంటి వారికి ఉత్తచేతులు మిగిలాయని, అవసరానికి ఆదుకునే నాథుడే కరవయ్యాడని, ఇచ్చినవారికి మళ్లీమళ్లీ పదవులు ఇస్తూ వారికే పెద్దపీట వేస్తున్నారు తప్ప మిగతావారి గురించి ఆలోచించడం లేదు కెసిఆర్. ఉద్యమ సమయంలో నిజమైన ఉద్యమకారులు ఉన్నచోట నుండి ఒక్క రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ కూడా రాలేదంటే ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉద్యమకారుల ఓట్లు అవసరం లేదా? ఉద్యమకారులతో పనిలేదా?అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు కొంతమంది. పదవులు వచ్చిన వారుమాత్రమే ఓటేస్తేనే ప్రభుత్వం ఏర్పడుతుందా అని ప్రభుత్వానికి కొంతమంది హెచ్చరికలు సైతంచేస్తున్నారు. ఇప్పటికీ పార్టీని నమ్ముకొని పనిచేసినటువంటి వారికి సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవులు ఇవ్వాలి. లేకపోతే రాబోయే కాలంలో పార్టీ పతనానికి కారణమవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ●

గుంటూరు వార్త



# ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలను పూర్తిచేయాలి

## -సమీక్షా సమావేశంలో గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

గుంటూరు, మార్చి28, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో పేదలందరికీ ఇళ్ల పథకం లేఅవుట్‌లలో ఇళ్ల నిరార్మణాలకు నిర్దేశించిన లక్ష్యాలు అధిగమనించేలా ప్రత్యేక అధికారులు, హైసింగ్, ఇతర శాఖల మండలస్థాయి అదికారులను సమన్వయం చేసుకుంటూ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు, మంగళవారంకలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో పేదలందరికీ ఇళ్ల పథకం ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. మండలాల వారీగా లేఅవుట్ల వారిగీ జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న ఇళ్లు,నిర్ధేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయలేకపోవటానికి గల



కారణాలపై ప్రత్యేక అధికారులు, హౌసింగ్ అధికారులతో వివరాలు తెలుసుకుని సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రతి పదిహేను రోజులకు నిర్దేశించిన లక్షాయలను కచ్చితంగా పూర్తిచేయాలన్నారు.. లేవుట్‌లో లబ్ధిదారుల వారీగీ సచివాలయ సిబ్బందిని మ్యాపింగ్ ఇల్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా చర్యలు తీసుక్వోఆలన్నారు. ఇళ్ల నిర్మాణాల పురోగతి తక్కువగా లేఅవుట్లపై ప్రత్యేక అధికారులు మరింతగా శ్రద్ధ తీసుకని క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన నీరు సక్రమంగా సరఫరా దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకట శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ మోహనరావు, హౌసింగ్ పీడీ సాయినాథకుమార్, పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, సిపిడిసిఎల్ ఎస్ఇ మురళీకృష్ణ, ఆర్‌డబ్ల్యుయు ఎస్ఇ సురేష్, తెనాలి మునిసిపల్‌కమిషనర్ జస్వంతరావు, ప్రత్యేక అధికారులు సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు మధుసూదనరావు, డిఆర్డీఏ పీడీ హరిహరనాదన, మెప్మా పీడీ వెంకటనారాయణ, డ్వామా పీడీ యుగంధర్‌కుమార్, చేనేత జౌళి శాఖ ఏడీ వనజ,, స్టెఫ్ సిఇఒ పల్లవి, ఉపాధి అధికారి రఘు, పరిశ్రమలశాఖ డీడీ సుధాకర్, ఎపిఎంఐపి అధికారి వజ్రశ్రీ, పశుసంవర్ధకశాఖ జెడీ శ్రీనివాసరావు, ఐసిడిఎసన పీడీ మనోరంజని, కార్మికశాఖ డీసీ శ్రీనివాసరావు, ఆర్డీవో ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు

# ఇంజనీరింగ్‌లో ముగిసిన సదస్సు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి28, ప్రభాతవార్త: వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు మంగళవారంతో ముగిసింది. రెండవ రోజు సెషన్స్‌లో డా॥.బి.విజయ్‌కుమార్, డా॥యం.గోపీకృష్ణలు బయో మెడికల్ డెంటల్ ఇంపాల్లంట్స్ యూజింగ్ కాపోజిట్ మెటీరియల్స్ అండ్ అప్లికేషన్స అనే అంశంపై మాట్లాడారు.



రెండవ సెషన్‌లో ఆచార్య సంధ్యాకోల్ బయోకాంపోజిట్ మెటీరియల్స్ అండ్ అప్లికేషన్స్ ఇన్ మెడికల్ ఫీల్డ్ అనే అంశంపై ప్రసంగించారు. మూడవ సెషల్‌లో ఆర్.వి.ఎస్.ఎస్.ఎన్.రవికుమార్ ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఇన్ మెటీరియల్ సైన్స్ అనే అంశంపై మాట్లాడారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ రెండు రోజుల సదస్సులో నేర్చుకున్న అంశాలను మీ పరిశోధనలకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వరిసటీ అధికారులు, సదస్సు కన్వీనర్, విబాగాధిపతి సి.హెచ్.తిరుమలరావు, డా॥యం.గోపీకృష్ణ, టి.సుశీల, ఎండి తౌసిఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ హ్యాక్‌థాన్‌లో వివిఐటి విద్యార్థి ప్రతిభ

పెదకాకాని,మార్చి28,ప్రభాతవార్త: బహుళజాతీయ సంస్థ వర్చునిటెక్నాలజీస్ అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన గ్లోబల్ హ్యాకథాన్ ఇంజనీరింగ్ ఈక్విటీ హ్యాక్స్ నందు వివిఐటి కళాశాలకు చెందిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విద్యార్థి మేఘన శ్రీరాం బృందంఅత్యుత్తమ ప్రదర్శన కనబరచి మొదటి స్థానం సాధించడంతో పాటు 5వేలు అమెరికన్ డాలర్లుఐ(నాలుగు లక్షల పదిహేడు వేల రూపాయిల)నగదు బహుమతిని దక్కించుకున్నట్లు కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు,రెండు విడుతలగా



ఐదురోజుల పాటు నిర్వహించిన పోటీలలో ప్రపంచవ్యాప్తంగా 67 వేలమంది విద్యార్థులు పాల్గొన్నాగా,ప్రతిభ కనబరచిన 100మంది విద్యార్థులకు రెండువ విడుతకు అర్హతసాధిచరాని,ఐదుగురు సభ్యులు గల మేఘనశ్రీరాం బృందం మొదటి బహుమతి గెలుచుకుందని వివరించారు.కళాశాల నందుఐటి విభాగంలో ఫైనలియర్ చదువుతున్న మేఘనశ్రీరాం ఇప్పటికే వర్చుసా టెక్నాలజీస్,ఇన్‌ఫోసిన్ సంస్థలలో నియామకాలు సాధించినదని పేర్కొన్నారు.అనంతరం మేఘనశ్రీరాం ను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్,ప్రిన్సిపల్ డా.వై.మల్లికార్జునరెడ్డి,డీన్ ఆఫ్ ఎకడమిక్ డా.కె.గిరిబాబు,డీన్ ఆఫ్ అడ్మిన్ డా.ఎన్.కుమారస్వామి,ఐటి విభాగాధిపతి డా.ఆళ్లకళావతి, ఉపాధికల్పనా మరియు శిక్షణాధికారి డా.యూ.మాధవయ్య,అధ్యాపకులు అభినందించారు.

# నూతన నియామకం



గుంటూరు విద్య, మార్చి 28, ప్రభాతవార్త : బిజేపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు అసెంబ్లీ కన్వీనర్లను నియమించారు.అందులో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్‌గా బిజేపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు తోట రామకృష్ణను నియమించడం జరిగింది.ఈ సందర్భంగా తోట రామకృష్ణ మాట్లాడుతూ తనను పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించిన సోము వీర్రాజు కి మరియు రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అదేవిధంగా రాబోయే రోజుల్లో పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో పశ్చిమ నియోజకవర్గంలో బిజేపి జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# పెదకాకానిలో ప్రపంచ బ్యాంకు (ఇండియా) బృందం పరిశీలన

**గుంటూరు, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** పెదకాకాని మండలం వెనిగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంగళవారం ప్రపంచ బ్యాంకు (ఇండియా) డైరెక్టర్ అగ్మ్రస్టే తనో కౌమే బృందం, స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్, నాడు-నేడు ప్రోగ్రామ్ డైరెక్టర్ కాలెబ్, స్కూల్ ఎడ్యుకేషన్ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు సుబ్బారావు పరిశీలించారు. మొదటగా, ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ ఆగస్టే తనో కౌమే 9వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.. ఈస్కూల్ మీ ఇంటి నుంచి ఎంత దూరంలో ఉందని ప్రశ్నించారు.. సమీపంలోనే స్కూల్ సౌకర్యవంతంగా ఉందని విద్యార్థినులు వివరించారు. విద్య ఎందకు అవసరమని, భవిష్యత్తులో మీకు ఏమి కావాలనుకుంటున్నారో వివరించాలని విద్యార్థులను డైరెక్ట్ర్ ప్రశ్నించారు.. అందుకు పలు విద్యర్థినులు





ఉన్నత చదువులు చేపడతామని, డాక్టర్లు, ఇంజనీర్లుగా స్థిరపడాలని ఆకాంక్షిస్తున్నట్టు వివరించారు.. అందుకు ప్రపంచ బ్యాంకు (ఇండియా) డైరెక్టర్ ఆగస్టే తనో కౌమే సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ ఉన్న లేబొరేటరీ, టాయిటెట్లను డైరెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద వండిన వంటలను పరిశీలించి విద్యార్థులకు శుచి, శుభ్రమైన మంచి పౌష్టికాహారం అందిస్తున్నారని సంతోషం వ్యక్తంచేశారు. మధ్యాహ్న భోజనం తింటున్న విద్యార్థులో భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్ డైరెక్టర్ ఆగస్టే తనో కౌమేకు వివరిస్తూ రోజుకు ఒక మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, అలాగే ఇటీవల సిఎం విద్యార్థులకు మరింత పౌష్టికాహారం అందించే భాగంగా రాగి జావను కూడ అందించటం జరుగుతుందని తెలిపారం. అనంతరం ఉపాధ్యాయులు,స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభయలతో డైరెక్టర్ అగస్టే తనోకౌమే ముఖాముఖి మాట్లాడారు. అనంతరం డైరెక్టర్ ఆగస్టే తనో కౌమే మీడియాతో మాట్లాడారు. ఇవాళ అర్బన్ హెల్త్ సెంటర్, స్కూల్‌ను పరిశీలించటం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం వైద్యం, విద్య రంగాల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలోని మానవ వనరుల అభివృద్ధిపై ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ప్రశంసించారు. ఈ రంగాల్లోని సిబ్బంది అంకితభావంతోన పనిచేస్తున్నట్టు గమనించటం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్య రంగాలను గణనీయంగా అమలుచేస్తున్న మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్‌కు తన కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. నాడు-నేడు కార్యక్రమం కింద విద్యార్థులు మంచి మౌలిక సదుపాయాలు కల్పించటం శుభపరిణామమన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి శైలజ, పెదకాకాని తహశీల్దార్ రత్నం, ఎంఇఒ ఖుద్దూస్, ఎపిసాల్‌ఖ్టి టీచ్ టూల్ టెక్నీషియన్లు వీరయ్య, గోపి, రమేష్, శ్రీధర్, స్కూల్ పేరెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మంగళవారం వట్టిచెరుకూరుగ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను పరిశీలించిన సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఫోటో: గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# ప్రాణాపాయంలో ఉన్నవారికి రక్తదానం సంజీవని

గుంటూరు కల్చరల్, మార్చి 28, ప్రభాతవార్త : రక్తదానం చేయడం ద్వారా ప్రమాద సమయాల్లో వేరొకరికి ప్రాణదానం చేయవచ్చుని చలపతి ఇనిస్టిటూ్యట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.రంగారావు పేర్కొన్నారు.మంగళవారం మోతడకలోని కళాశాల్లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరానికి




విశేషస్పందన లభించింది.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆరోగ్యంపై సమగ్ర అవగాహన పెంపొందించుకొని తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.మెడికల్ క్యాంప్‌లో న్యూ ఎలైట్ హాస్పటల్స్ కన స్లటెంట్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కొత్తమాసు దినేష్,డాక్టర్ కామేశ్వరీ,డాక్టర్ లోకేష్,డాక్టర్ కార్తీక్ కళావాల విద్యార్థులు,అధ్యాపకులకు ఆరోగ్య పరిక్షలు ఉచితంగా నిర్వహించి తగు సలహాలు అందించారు.ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వై సుజిత్‌కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు,డాక్టర్ ఆర్.అరుణ,సూట్స్ కేర్ నెట్‌వర్క్ ప్రాజెక్టు డైరెక్టర్స్,సిహెచ్ కార్తీక్,వై.వేంకట్,ఎం రాజా, జి.ప్రతాప్,అమర్ పాల్గొన్నారు.

# ఇంటల్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన



మేడి కొండూరు, మార్చి 28, ప్రభాత వార్త : మేడికొండూరు మండలం పరిధిలోని పేరేచర్ల గ్రామంలోని ఇంటల్ హైస్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్‌టచ్‌ల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం యాంటీ హ్యూమన్ ట్రాఫి కింగ్ యూనిట్ గుంటూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థుల నుద్దేశించి ఏఎస్ఐ కె.లక్ష్మి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇంటి పరసర ప్రాంతాల వారితో ఆటోలో ప్రయాణం చేసేటప్పుడు,బంధువుల దగ్గర ఎలా ప్రవరి ంచాలో అనే అంశాల్లో ఇబ్బందులు ఎదురైనప్పుడు ఎలా స్పందించాలి అనే పలు రకాల అంశాలపై సూచనలు తెలిపారు.ఇంటల్ హైస్కూల్ సెక్రటరీ కోను రాణి విజయకుమార్ మాట్లాడుతూ తమ విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదిగేందుకు తమ స్కూల్ సిబ్బంది అంకితభావంతో పనిచేయడం స్కూల్ సక్సెస్ కి కారణమని తెలిపారు.కార్యక్రమంలో జి.బేబి రాణి,స్టేట్ చైల్డ్ లైన్ నోడల్ కో-ఆర్డినేటర్ బి.సుజ్ఞానరాణి,ప్రిన్సిపాల్ కోనూరి అశోకరాణి,జయకుమార్,ప్రధానోపాధ్యాయిరాలు సుకన్య,స్టోర్ ్స ఇన్‌చార్జీ రన్ను హుస్సేన్,పలువురు అధ్యాపక సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పురుగు మందు తాగి వ్యక్తి మృతి

మేడికొండూరు, మార్చి 28, ప్రభాతవార్త : పురుగుమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం జరిగింది.ఈ సంఘటనపై మేడికొండూరు సిఐ వాసు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని యలవర్తిపాడు గ్రామానికి చెందిన పాటి బాబూరావు(55) కూలి పనులు చేసుకొని జీవిస్తున్నాడు అతను మద్యంకు బానిసై రోజు తాగుతూ ఉండేవాడు ఒక సంవత్సరం నుండి అతనికి టిబి వ్యాధి సోకింది దాని గురించి సత్తెనపల్లి ప్రభుత్వాసుపత్రిలోని టిబి వార్డు నందు చికిత్స పొందుతూ మందులు వాడుతున్నాడు సోమవారం ఉదయం 10గంటలకు కడుపునొప్ి ్ప విపరీతంగా రావడంతో అతనికి ఉన్న వ్యాధుల కారణంవగా చనిపోవాలనే ఉద్దేశ్యంతో పురుగుల మందు తాగినట్లు,అంతట అతన్ని 108అంబులెన్స్‌లో గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకొని వెళ్ళారు.అక్కడనుండి మెరుగైన వైద్యం కొరకు నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించగా సోమవారం అర్ధరాత్రి చికిత్స పొందుతూ చనిపోయాడు.ఈ ఘటనపై మృతుని కుమార్డు పాటి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దరా ్యప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# మెగా గ్లోబల్‌స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు



గుంటూరు విద్య, మార్చి 28, ప్రభాతవార్త : అఖిల భారత చిరంజీవి యువత ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేటలోని షిర్డిసాయి దీన జన సేవా సమితి వసతి గృహంలో మెగా గ్లోబల్ స్టార్,పవర్‌స్టార్ రామ్‌చరణ్ జన్మ దిన వేడుకలు అఖిల భారత చిరంజీవి యువత రాష్ట్ర నాయకులు మేకల రవీంద్రబాబు,డాక్టర్స్ బృందం,అతిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేశారు.డాక్టర్ గాదె వేణుగోపాలరావు,డాక్టర్ ఎన్‌పి చిట్టిబాబు,డాక్టర్ వై.వీరయ్య తదితరులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ రామ్‌చరణ్ మెగా పవర్‌స్టార్ నుంచి గ్లోబల్ స్టార్‌గా ఎదిగారని కొనియాడారు.రానున్న రోజుల్లో సినీపరిశ్రమకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.అనంతరం విద్యార్థులకు రవీంద్రబాబు చేతుల మీదుగా పౌష్టికాహారం అందజేశారు.పండ్లు,మిఠాయిలు,స్వీట్ కేక్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో మొఖమాటం రమేష్,సాంబశివరావు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులతో కలసి రాజ్యాధికారం లక్ష్యంగా 'రాజకీయపార్టీ



గుంటూరు కల్చరల్, మార్చి 28, ప్రభాతవార్త : భారతదేశం స్వాతంత్ర్యం సిద్ధి ంచి ఏడు దశాబ్ధాలు గడిచిన మెజార్టీ కులాలైన బిసీ,ఎసీ ్స,ఎస్టీ కులాలకు రావలసిన సమానవాట ఇవ్వడంలో పాలక పార్టీలు అవలంభిస్తునన దగాకోరు విధా నాలకు వ్యతిరేకంగా త్వరలో బహుజనుల రాజా ్యధికార పార్టీ ఏర్పాటు చేయబోతు న్నట్లు రాజా ్యధికార పారీ ్ట జాతీయ అధ్యక్షులు వి.జి.ఆర్. నారగోని పేర్కొ న్నారు.మంగళవారం స్థానిక పాతగుంటూరు నాయీబ్రాహ్మణ సామాజిక భవనంలో నాయీబ్రాహ్మణుల రాజకీయ చైతన్య సదస్సు నిర్వహించారు.సామాజిక ఉద్యమనేత ఆకురాతి మురళీకృష్ణ , బిసి మహాజనసభ రాష్ట్ర అధ్యక్షులు ఉగ్గం సాంబశివరావు ,రాష్ట్ర నాయీబ్రాహ్మణ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పి.వి.రమణయ్య ఆర్‌ఎంపి, పిఎంపి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పిల్లుట్ల ఆనంద్,నాయీబ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లుట్ల మోహనరావు,రాష్ట్ర నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు డి.సూరిబాబు,రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల ఎలమందరావు,నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు పిల్లుట్ల సుధాకర్,నవనిర్మాణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాము పలు బిసి సామాజిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో వైద్యవృత్తి విశిష్టమైంది

**-డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ కోరుకొండ బాబ్జి**

**మంగళగిరి, మార్చి 28, ప్రభాతవార్త :** సమాజంలో వైద్యవృత్తి విశిష్టమైందని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ కోరుకోండ బాబ్జి అన్నారు.మంగళగిరి పరిధి చిన్నకాకానిలోని ఎన్నారై మెడికల్ కళాశాల 2017-23విద్యా సంవత్సరంలో వైద్య విద్య పూర్తిచేసిన 143మంది విద్యార్థులకు సోమవారం రాత్రి డిగ్రీ పట్టాలు ప్రధానోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ చెప్పినట్లు లక్ష్యాన్ని నిర్ధేశించుకొని దాన్ని సాధించడానికి కృషిచేయాలని సూచించారు.లక్ష్యం సాధనలో నిరుత్సాహానికి గురికావద్దని



ఎప్పుడు సానుకూల దృక్పధాన్ని కలిగి ఉండాలన్నారు.రాష్ట్రంలో కొత్తగా 17వైద్య కళాశాలలు రాబోతున్నాయని వెల్లడించారు.వైద్యవిద్యకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందన్నారు."వృత్తి నిర్వహణలో మీ వద్దకు వచ్చే రోగులే మీకు అధ్యాపకులు" అని అన్నారు.వారిని నిర్లక్ష్యం చేస్తే నేర్చుకోవడం ఆగిపోతుంది మీ వద్దకు వచ్చే వారిని గౌరవించండి ఎదుటివారితో పాటు మీ తల్లిదండ్రులను గౌరవించడం కూడా నేర్చుకోండి అని విద్యార్థులకు ఎంతో హితబోధ చేశారు.గౌరవప్రధమైన వైద్యవృత్తిలో ఉన్నందున సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్మినిస్ట్రేటర్ మండల విష్ణువర్ధన్‌రావు,ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ,మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు,ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు,డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రభోద్,డాక్టర్ ఫణీంద్ర,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉభయ రాష్ట్రాల ఉత్తమ జర్నలిస్టుగా దయాకర్

**--తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రకటించిన ఉగాది పురస్కారం**

**తాడేపల్లి, మార్చి 28, ప్రభాతవార్త :** తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం "జంతు సంరక్షణ-బాల కార్మిక నిర్మూలన" విభాగంలో ఉత్తమ జర్నలిస్టు ఉగాది పురస్కారానికి మంగళగిరికి చెందిన సీనియర్ జర్నలిస్టు బందెల దయాకర్ ఎంపికయ్యారు.దయాకర్ తన జర్నలిజం కేరిర్‌లో ఆయన జంతు సంరక్షణ-బాల కార్మిక నిర్మూలన విభాగంలో జంతువులకు రక్షణ,బాల కార్మిక నిర్మూలనలో భాగంగా స్థానికంగా అక్రమ ఇటుక బట్టీల్లో బాల్యం ఛిద్రం అంటూ...నిండా 12ఏళ్ళు కూడా లేని వీధి బాలల మత్తులో జోగటంపై చేసిన ప్రత్యేక కథనాలతో అధికారులు స్పందించి వారిని సురక్షితంగా బాలల సంరక్షణా కేంద్రాలకు తరలించడం,కొంతమంది బాలలను తల్లిదండ్రులకు అప్పగించి,బాలలను ప్రభుత్వ పాఠశాలకు పంపేలా కౌన్సిలింగ్ నిర్వహించడం వంటి బాధ్యత వహించడం జర్నలిస్టు దయాకర్‌లో ఉన్న ప్రత్యేక సామాజిక



కోణం.జర్నలిజంలో తన భాధ్యతను గుర్తించి ఉభయ తెలుగు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ జర్నలిస్టు పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది.ఉగాది పురస్కారానికి తనపేరు ఎంపిక చేయటంపై దయాకర్ ఆనందం వ్యక్తంచేశారు.నేడు జర్నలిజంలో వస్తున్న యువత సామాజిక బాధ్యత వహించాలని కేవలం ఈ భూమండలంపై మనుషులు మాత్రమే జీవించాలనేది కాదు,జంతువులక కొన్ని సంరక్షణ చట్టాలున్నాయని ఆ చట్టాలు పరిశీలిస్తే మనం వాటిపట్ల ఎంత బాధ్యత వహించాలనేది ఒక జర్నలిస్టుగా కాకపోయిన అందరిక కర్తవ్యం అనేది మనకు తెలుసు_ందన్నారు.జర్నలిస్టుల పైన మనం సామాజిక బాధ్యత వహిస్తూ జర్నలిజంలో ముందుకు సాగాలని దయాకర్ అన్నారు.22ఏళ్ళకు పైగా జర్నలిజంలో ఉన్న దయాకర్ కి తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అతన్ని గుర్తించి ఉగాది పురస్కారాల్లో ఆయన పేరు ప్రకటించడం పై సాటి జర్నలిస్టులు,మంగళగిరి ప్రముఖులు,ప్రజా సంఘాల నాయకులు,రాజకీయ నాయకులు లాంటి పలువురు దయాకర్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు అని ఆ దిశగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పెద్ద పీఠ వేస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్నారు. 15వ వార్డు పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం మంగళవారం 2వ రోజుగా కొనసాగించారు. పాత ఆర్టీసి డిపో నుండి ప్రారంభమైన కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావులు గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శివకుమార్ మీడియాతో మాట్లాడుతూ వార్డులో 411నివాస స్థలాలను



మంజూరు చేయించామన్నారు. అదే విధంగా బ్రాహ్మణ సంఘీయులు ఎక్కువగా ఉండే వార్డు కావడంతో వారిలో అర్హులైన వారికి నివాస స్థలాలు మంజూరు చేసే విషయంలో తీసుకున్న చొరవను ఎమ్మెల్యే వివరించారు. పట్టణంలో 800మంది బ్రాహ్మణ సంఘీయులకు నివాస స్థలాలు మంజూరు చేయించామని అది వైఎస్ఆర్ ప్రభుత్వానికే ఆ ఘనత దక్కుతుందన్నారు. ఈబిసి నేస్తం క్రింద బ్రాహ్మణ పరిషత్ సహకారంతో లబ్ధిదారులకు రూ.15వేలు చొప్పున మంజూరు చేయించామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆశయాలను తూచా తప్పక అమలు చేస్తూ సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరిస్తున్నామని శివకుమార్ వివరించారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాగా వ్యవహరిస్తున్న అధికారుల పనితీరును స్థానికులను అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు. స్థానిక నేతలు వార్డులో అపరిష్కృతంగా ఉన్న కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్ళారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వార్డు కౌన్సిలర్ మాజీ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమంలో పట్టణంలోని అన్ని వార్డుల్లోను అనూహ్య స్పందన లభిస్తుందని ఎమ్మెల్యే పనితీరు పట్ల ప్రజల నుండి సానుకూల స్పందన లభించడమే కాక, మహిళలు హారతులు పడుతున్నారని ఇదంతా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అమలు చేసే పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఎమ్మెల్యే శివకుమార్ చూపుతున్న చొరవేనన్నారు. వార్డులో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు గోపిరాజ్, ఎం.రఘునాథ్, లక్ష్మణశాస్త్రి, శ్రీనివాస్, శేషగిరి, గద్దేటి ఝాన్సీ వాణి, అనీల్, అక్కిదాసు కిరణ్‌కుమార్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ పవని ప్రియాంక**

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** జీవన గమనంలో మారుతున్న కాలమాను పరిస్థితులకు అనుగుణంగా ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని హ్యాపీ హాస్పటల్ నిర్వాహకురాలు డాక్టర్ పవని ప్రియాంక అన్నారు. మండలంలోని కొలకలూరు గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా హ్యాపీ హాస్పటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మెగా వైద్య శిబిరం ఆవశ్యకతను గ్రామస్తులకు తెలియజేసి వారి



అనారోగ్య సమస్యలు తెలుసుకుని వైద్య శిబిరం ద్వారా సేవలు అందేందుకు తోడ్పాటునందించారు. కార్యక్రమ ప్రారంభ సందర్భంగా హ్యాపీ హాస్పటల్ వైద్య నిపుణురాలు డాక్టర్ పవని ప్రియాంక మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కరోనా తరువాత చోటు చేసుకుంటున్న అనేక పరిణామాలను వివరిస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సుమన్, డాక్టర్ దిలీప్, ఎఎన్ఎంలు పి.ఎన్.శిరీష, సూపర్‌వైజర్ శ్రీనివాసరావు తమ వంతు సేవలు అందించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి యు.భానుమతి, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ప్రసన్నకుమారి, నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్ కేసులలో విచారణ వేగవంతం చేయాలి

**బాపట్లరూరల్,మార్చి28,ప్రభాతవార్త :** ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్ కేసులలో విచారణ వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీస్ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసుల పై జిల్లాలోని డిఎస్పీలతో ప్రత్యేకగా సమీక్షా



సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లాలో ఇప్పటి వరకు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి యాక్ట్ ప్రకాంర నమోదైన కేసుల వివరాలను, వాటి పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు ఫైల్స్ నుస్వయంగా పరిశీలించి సదరు కేసులలో దర్యాప్తు నిందితుల అరెస్టు చార్జీషీటు దాఖలు,తదితర విషయాలో తగిన సూచనలు,సలహాలను అందించారు. ఎస్సీ.ఎస్టీ అట్రాసిటి పిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టాలన్నారు. కేసు విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా ప్రర్తించాలన్నారు. పారదర్శకంగా,నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన విచారణ పూర్తి చేసి,నిర్ధేశిత కాల వ్యవదిలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసి సమర్ధవంతమైన ట్రియిల్ ద్వారా నిందుతులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. కేసుల విషయంలో అలసత్వం వహించిన పోలీసు అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఏ.శ్రీనివాసరావు,ఎస్సీ,ఎస్టీ సెల్ డిఎస్పి ఎవి.రమణ,డిసిఆర్‌బి ఇన్స్‌పెక్టర్ పి.బాల మురళీకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మహిమలు అనంతం

**-అమ్మ ప్రేమ భావనతో నూతన సమాజాన్ని నిర్మించింది**

**బాపట్ల.మార్చి28,ప్రభాతవార్త :** అమ్మ ప్రేమ భావనతో నూతన సమాజాన్నినిర్మించిందని సిద్దేశ్వర పీఠం పిఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి స్వామి తెలిపారు. మండల పరిదిలోని జిల్లెలమూడి గ్రామంలో విశ్వజననీ జిల్లెలమూడి అమ్మ శతజయంతోత్సవ వేడుకలను మంగళవారం ప్రారంభించారు. తొలుత ఈ వేడుకలను అమ్మ తనయుడు బ్రహ్మాండం రవీంద్రరావు,మాజి ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి ఎల్‌వి బి సుబ్రమణ్యం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ వేడుకలల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సిద్దేశ్వరానంద భారతి స్వామి మాట్లాడుతూ మహా మహిమాన్విత శక్తి స్వరూపిణి జిల్లెలమూడి అమ్మ అని అన్నారు. మాజి ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి ఎల్‌విబి సుబ్రమణ్యం మాట్లాడుతూ జిల్లెలమూడి అమ్మ అందరికి మార్గనిర్ధేశం చేస్తూ ప్రతి ఒక్కరికి ఒక్కొక్క పాత్రను ,సంకల్పాన్ని ,దైర్యాన్ని



ప్రసాదించిందన్నారు. సివిల్ సర్వీస్ పరీక్షలో దేశంలో 17వ ర్యాంకు సాదనలో గుంటూరు జిల్లాకు జాయింట్ కలెక్టర్‌గా పదవి బాధ్యతలు స్వీకరణలో అమ్మ అనుగ్రహమే ప్రధాన పాత్ర వహించిందన్నారు. మరో అతిధి పి.అనురాధా మాట్లాడుతూ జిల్లెలమూడి అమ్మఅనుగ్రహం చిన్న వయస్సులో పొందటం తన అదృష్టంగా బావిస్తున్నానన్నారు.దర్శనం మాస పత్రిక సంపాదకులు ఎంవి ఆర్‌శర్మ మాట్లాడుతూ లక్షమంది మదర్ థెరిస్సాల ప్రతిరూపం జిల్లెలమూడి అమ్మ అమ్మ సంకల్పంతో దర్శనం మాసపత్రిక ప్రారంబించానన్నారు. అద్మాత్మిక శాస్త్రవేత్త విఎస్ ఆర్ మూర్తి సంపాద కత్వంలో వెలువడిన శతజయంతి విశిష్ట సంచికశారద వైజయంతిని తిరుపతి శ్రీ శక్తిపీఠం పీఠాదేశ్వరి రమ్యానంద భారతిస్వామి అవిష్కరించారు.తాడేపల్లి గూడెం వాస్తవ్యులు ముదపాక బాలసుందరం భాగవతార్ బృందం తాడేపల్లిగూడెం తిరుపతి అన్నమాచార్య ప్రాజెక్ట్ నుంచి విచ్చేసిన ప్రముఖ విద్యాంస్సులు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ బృందం నిర్వహించిన స్వర సుమాంజలి భక్తులందరిని అలరింప చేసింది.ఈ కార్యక్రమంలో విఎస్‌ఆర్‌మూర్తి,డివిఎస్‌కామరాజు,మల్లాగ్రడ శ్రీమన్నారాయణ,శ్రీ రమణ కేంద్రం, నిర్వాహకులు సద్గురు శివానందమూర్తి,శ్రీ శక్తి పీఠం పిఠాదేశ్వరీ రమ్యానంద భారతి,కోమ్మమూరి నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరికే పరిస్థితి లేదు**

**బాపట్ల.మార్చి28,ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో కనీస మౌలిక సదుపాయలు లేక ప్రజలు అనేక రకాలుగా ఇబ్బ ందులు పడుతున్నారని కాలనీలో త్వరిత గతిన మౌలిక సదుపాయాలు కల్పించాలని జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేదలందరికి ఇల్లు అని నవరత్నాలు అని పాదయాత్రలో చెప్పి అదికారంలోకి వచ్చారన్నారు.




బాపట్ల జగనన్న కాలనీలలో వారికిసెంటున్నర స్థలం ఇచ్చి ఇల్లు కట్టమంటున్నారన్నారు. ఇల్లు కట్టడానికి కనీసం రూ.10లక్షల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇసుక దొరకే పరిస్థితిలేదన్నారు. కార్పోరేట్ సంస్థలకు రియల్టర్లకు ,వెంచర్ల వేసే వారికి ఇసుక ఎక్కడ నుంచి దోరుకుంతుందన్నారు.జగనన్న కాలనీలో అదికారుల వత్తిడితో కొంతమంది అప్పులు చేసి ఇబ్బ ందులు పడుతూ ఇల్లు నిర్మించుకన్నారు. కొంతమంది ఇల్లునిర్మించుకునే పరిస్థితి లేక ఆర్ధికంగా ఇబ్బందులు పడతున్నారన్నారు. ఇల్లు నిర్మించుకోలేని వారిని ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వమే ఇల్లు కట్టించే విదంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.

# దళిత ఎమ్మెల్యే శ్రీదేవిని అవమానించడం భావ్యమా!!

**- టిడిపి మండలపార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు**

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు చేశారని ఓ దళిత ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని అవమానించి రాష్ట్రం వదలి వెళ్ళే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. స్థానిక టిడిపి



కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. నలుగురు ఎమ్మెల్యేలు వైకాపాకు వ్యతిరేకంగా ఓటు వేస్తే కేవలం ఉండవల్లి శ్రీదేవిపై విమర్శలు చేయడం ధారుణమన్నారు. దళిత మహిళా ఎమ్మెల్యే శ్రీదేవిపైనా సామాజిక మాధ్యమాల్లో వ్యతిరేకంగా అసభ్యకరంగా పోస్టులు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. ఒక దళిత మహిళా ఎమ్మెల్యే రాష్ట్రంలో ఉండడానికి భయపడి హైదరాబాదులో తలదాచుకొంటున్నారంటేనే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉన్నాయో అర్థమవుతుందన్నారు. మహిళలపై దాడులు జరిగితే గన్ కన్నా ముందు జగన్ వస్తాడని చెప్పిన వైకాపా నాయకులు దళిత ఎమ్మెల్యే శ్రీదేవి ప్రాణభయంతో వేరొక ప్రాంతంలో తలదాచుకొంటుంటే జగన్ పాలన ఏ విధంగా ఉందో అర్థమవుతుందన్నారు. మహిళా చట్టం, దిశా చట్టం ఉండవల్లి శ్రీదేవి విషయంలో నిద్రపోతున్నాయా? అని ప్రశ్నించారు. దళితుల పక్షపాతి అని చెప్పి దళితుల ఓట్లతో గెలిచిన జగన్ దళితులపై చేస్తున్న చేష్టలను ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అహమ్మద్‌ఖాన్, తోటకూర నరేష్, గర్నెపూడి అనీల్, ఆరెమండ విజయ్‌కుమార్, తమనం రవి, చిలకా రవి, తోటకూర నగేష్, గోవతోటి రాంబాబు, ముద్దు సుజన్‌కుమార్, అబ్రహం, చంటి, గాలిబ్‌ఖాన్ తదితరులున్నారు.

# సుస్థిర వ్యవసాయంతోనే ఉత్పత్తి సాధ్యం

**- సంగం సీడ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ**

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలు, పెరుగుతున్న జనాభాకు తగ్గ స్థిరమైన ఉత్పత్తిని సాధించాలంటే సుస్థిర వ్యవసాయంతోనే సాధ్యమని సంగం సీడ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ పేర్కొన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో క్లైమేట్ స్మార్ట్ అగ్రికల్చర్ అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహిస్తున్న అంతర్జాతీ



యస్థాయి కాన్ఫరెన్స్ రెండో రోజైన మంగళవారం ఘనంగా ముగిసింది. సదస్సులో డాక్టర్ ఆలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయమును సామాజిక, పర్యావరణ, ఆర్థిక రంగాలుగా విభజించవచ్చునన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను వినియోగిస్తున్నప్పుడు ఎదురయ్యే అడ్డంకులను గుర్తించడంతో పాటు వాటిని అధిగమించడానికి విద్యార్థులు కృషి చేయాలన్నారు. సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంభించడం ద్వారా రైతులు పునరుత్పాదకశక్తిపై ఆధారపడడం, రసాయన ఎరువుల వినియోగం, వనరుల కొరత తగ్గించుకోవచ్చన్నారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్ఆర్ హించినల్ మాట్లాడుతూ సీడ్ ఇండస్ట్రీలో ఉన్న అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. సీడ్ ప్రొడక్షన్‌లో ఆధునిక మెలుకవలను వినియోగించి విస్తృత పరిశోధనలు చేయాలన్నారు మరో ముఖ్య అతిథి ఐసీఎఆర్ ఐఐఓఆర్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌కె మాథూర్ మాట్లాడుతూ పెరుగుతున్న దేశ జనాభాకు అవసరమైన వంట నూనెల్లో ఎక్కువ శాతం విదేశాల నుండి దిగుమతి చేసుకొంటున్నామన్నారు. గోధుమ, వరి, ఆహార పంటలు సాగు విస్తీర్ణంతో పోలిస్తే నూనె గింజల పంటల సాగు పెరుగుదల తక్కువేనని పేర్కొన్నారు. అందువల్ల నూనె గింజల ఉత్పత్తిలో దేశ ప్రజల అవసరాలను తీర్చడానికి పెద్ద ఎత్తున వివిధ వ్యవసాయ భౌగోళిక మండలాల్లో అక్కడి వాతావరణ పరిస్థితులకు అనువైన పంటల సాగు చేపట్టడం, ఉత్పాదకత పెంచడం ఎంతో అవసరమని తెలియజేశారు. కార్యక్రమంలో రాజమహేంద్రవరంలోని ఐసీఏఆర్ సీటీఆర్‌ఐ డైరెక్టర్ డాక్టర్ ఎం.శేషు మాధవ్, విజ్ఞాన్స్ వీసి ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, డీన్ ఎస్ఏఎఫ్‌టి, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అగ్రికల్చరల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోషణ పక్వాడా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, మార్చి 28,ప్రభాతవార్త:** పోషకాహార లోపంతో తల్లులు, బిడ్డలు ఇబ్బంది పడకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అధ్యక్షురాలు భవనం మారుతీ శేషమాంబ సూచించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జరిగిన పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మలీల మాట్లాడుతూ చిరు ధాన్యాల ద్వారా పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవచ్చన్నారు. రక్తహీనత వల్ల చాలా మంది పిల్లలు, తల్లులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీరి ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా



పౌష్టికాహారాన్ని అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పౌష్టికాహారంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ మాట్లాడుతూ పిల్లలు, తల్లులు ఖచ్చింతగా పాలు, ఆకు కూరలు, పండ్లు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషక విలువలు సమకూరుతాయన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఎస్.వెంకటరమణ మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమం ద్వారా తెలుగువారి సంప్రదాయాలను కూడా తెలియజేప్పే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చిన్న పిల్లలకు అన్నప్రాసనలు, అక్షరాభ్యాస కార్యక్రమాలతో పాటు గర్భిణీస్త్రీలకు శ్రీమంతాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు తల్లి, బిడ్డ క్షేమంగా ఉండాలని పలువురు దీవెనులను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఎపిఎం గోపి, వేవేక్ ఫౌండేషన్ డాక్టర్ ఆనంద్, సాంబశివనగర్ వైద్యశాల వైద్యాధికారి షేక్ హుస్సేన్,జడ్పీటీసీ షేక్ గుల్జార్‌బేగం, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలశాల మాయంపై హైకోర్టులో ప్రజాప్రయోజనం వ్యాజ్యం దాఖలు

**తాడేపల్లి, మార్చి 28, ప్రభాతవార్త :** కాజ గ్రామంలో కోదండ రామాలయం ఆంజనేయస్వామి దేవాలయాల విమాన గోపురంపై ఉన్న అతి విలువైన పంచలోహ కలశాలను రహస్యంగా తొలగించడం ఏంటని జనసేన పార్టీ నాయకులుచిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ప్రశ్నించారు. కలశాల తొలగింపులో తనతోపాటు గ్రామప్రజల్లో అనేక అనుమానాలు ఉనా ్న యని పేర్కొంటూ ఇప్పటికి ఆయన హైకోర ్టులో ప్రజాప్రయో జన వ్యాజ్యం దాఖలుచే శారు. నిబంధనల ప్రకారం పంచలోహ కలశాలను తొలగించాలనుకునే క్రమంలోహోమం జరిపి సమాచారాన్ని



బహిర్గతం చేసి తొలగించాలని తొలగింపు సమయంలో వీడియో కూడా తీయాలని అన్నారు.అలా కాకుండా రహస్యంగా తొలగించి కలశాల్లోని వజ్రాలను కొందరు దారి మళ్ళించారని పై భాగాన్ని మాత్రం చూపుతున్నారని అన్నారు.అలా చేయడం గ్రామానికి అరిష్టమని పేర్కొన్నారు.దీనిపై నిజా నిజాలను తేల్చి బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తాను న్యాయపోరాటం చేస్తూనే ఉంటానని తేల్చి చెప్పారు.

# ఘనంగా రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

**మంగళగిరి, మార్చి 28, ప్రభాతవార్త :** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ జన్మదినోత్సవ వేడుకలను సోమవారం రాత్రి కాజ గ్రామంలో చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి ఆయన మిఠాయిలు,పండ్లు పంపిణీచేశారు.కంకాణాల శంకర్ మాట్లాడుతూ ఆర్‌ఆర్‌ఆర్‌చిత్రం ద్వారా రామ్ చరణ్ గ్లోబల్‌సా ్టర్‌గా ఎదిగారని అన్నారు.అతి తక్కువ కాలంలోనే గొప్ప విజయాలతో ప్రపంచస్థాయి గుర్తింపు పొంది తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు.రామ్‌చరణ్ మరిన్ని విజయాలు సాధించాలని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కంకణాలు ఆకాంక్షించారు.కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు,ముసలాబాజీ,పిల్లి నాగభూషణం,శివబాబు,రాఘవరావు,శ్రీను,కంకణాల నరేంద్ర,గారం సుధాకర్,మెగాస్టార్ పవర్‌స్టార్ అభిమానులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆసరా ద్వారా మహిళలకు చక్కని అవకాశాలు

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** డ్వాక్రా మహిళా సంఘాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు సమకూర్చే విషయంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా లభిస్తున్న తోడ్పాటు మహిళలు స్వయం ఉపాధి పెంపొందించుకునేందుకు చక్కని అవకాశమని ఎమ్మెల్యే అన్నాబత్తుని



శివకుమార్ అన్నారు. మూడో విడత వైఎస్ఆర్ ఆసరా నిధుల పంపిణీలో భాగంగా పట్టణంలోని 37వ వార్డు పరిధిలో మంగళవారం సాయిస్కూల్ ఆవరణలో 1824మంది సభ్యులకు కోటి 45లక్షల చెక్కును ఎమ్మెల్యే శివకుమార్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. 19,20,35,36,37,38వార్డు ల పరిధిలోని డ్వాక్రా మహిళా సంఘాల సభ్యులకు వైఎస్ఆర్ ఆసరా మూడో విడత లబ్ధిచేకూరినట్లు శివకుమార్ తెలిపారు.

# సేవకు ప్రతిరూపం మధర్‌థెరిస్సా : కలెక్టర్

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** సేవకు ప్రతిరూపం మధర్‌థెరిస్సా అని కలెక్టర్ ఎల్. శివశంకర్ అన్నారు. మంగళవారం మధర్‌థెరిస్సా విగ్రహావిష్కరణ ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాల వయస్సులోనే కొల్‌కత్తా మురికివాడలో ఆమె సేవా కార్యక్రమాలను ప్రారంభించారని తెలిపారు. సెంటర్ ఫర్ రూరల్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా మదర్‌థెరిస్సా విగ్రహ



శంఖుస్థాపన జరగడం సంతోషమన్నారు. చిన్నారులకు పదవ తరగతి మార్కులు విద్యాభ్యాసంలో కీలకమని తెలిపారు. ప్రభుత్వం కోట్ల రూపాయలను నాడు-నేడు పథకం ద్వారా విద్యార్థుల కోసం ఖర్చు చేస్తుందన్నారు. 10వ తరగతిలోనే ఏ కోర్సులో చేరాలో వారి సామర్థ్యాన్ని బట్టి అవగాహన కల్పించేందుకు భవిత అనే కార్యక్రమం ఉపయోగపడుతుందని కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిలకా జాన్సన్, గుజ్జర్లపూడి విజయకమల, ఆర్డీవో రాజకుమారి, బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ విజయసారథి, ఎంపిడిఓ సత్యనారాయణ, తహశీల్దార్ నగేష్, కమిషనర్ కె.షమ్మీ, రమణయ్య, విజయప్రసాద్, ఎలియా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను కలిసి అభినందనలు తెలిపిన ప్రముఖులు

**చిలకలూరిపేట, మార్చి 28, ప్రభాతవార్త:** శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన మర్రి రాజశేఖర్‌ను సోమవారం సాయంత్రం గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్‌లోగల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు ప్రముఖులు కలిసి అభినందనలు తెలిపారు. దుగ్గిరాల మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు, గుంటూరు బార్ కౌన్సిల్ సభ్యులు, తెలుగుభాషా సంఘ ప్రతినిధులతోపాటు వైఎస్ఆర్



కాంగ్రెస్‌పార్టీ అనుభంద విభాగాలకు చెందిన నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష ్పగుచ్ఛం అందించి శాలువాకప్పి అభినందనలు తెలియచేశారు. అదేవిధంగా కృష్ణజిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు సోమవారం ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శాలువా కప్పి అభినందనలు తెలియచేశారు.

# నియోజకవర్గ బీజెపి కన్వీనర్‌గా తాటిపర్తి జయరామిరెడ్డి నియామకం

**చిలకలూరిపేట, మార్చి 28, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ కన్వీనర్‌గా బీజెపి నాయకుడు తాటిపర్తి జయరామిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ బీజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు నియోజకవర్గ భాద్యతలను జయరామిరెడ్డికి అప్పగించారు. ఈ సందర్భంగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎవిఎస్ సూర్యనారాయణరాజు, పల్నాడుజిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబుకు, జిల్లా ఇన్‌చార్జి ఉమామహేశ్వర



రావుకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు తాటిపర్తి జయరామిరెడ్డి మంగళవారం ధన్యవాదాలు తెలిపారు.

# వైద్యులపై పోలీసులు లాఠీచార్జిని ఖండించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్

**చిలకలూరిపేట, మార్చి 28, ప్రభాతవార్త:** రాజస్దాన్‌లో శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న వైద్యులపై పోలీసులు లాఠీచార్జి చేయడం దారుణమని, పోలీసుల లాఠీచార్జిని ఖండిస్తున ్నట్లు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చిలకలూరిపేట కార్యదర్శి డాక్టర్ కందిమళ ్ల వాసుదేవ్ తెలిపారు. మంగళవారం ఐఎంఎ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజస్దాన్‌లో ప్రభుత్వ ం నూతనంగా ఆరోగ్యహక్కు చట్టం తీసుకువచ్చిందని, ఆ విధానం



ప్రకారం ప్రమాదాలకు గురిఅయిన వారికి ప్రైవేటు ఆసుప త్రులలో అత్యవసర పరిస్దితులలో ఉచిత వైద్యం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలలో మార్పులు చేసి అందరికి ఆమోదయెగ్యంగా ఉండాలని వైద్యులు కోరారని, వారు శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న సందర్బంగా వైద్యులపై అక్కడి పోలీసులు లాఠీచార్జి చేయడం జరిగిందన్నారు. వైద్యులపై జరిగిన దాడిని నిరసిస్తూ ఐఎంఎ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరస తెలియచేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఐఎంఎ సభ్యులు డాక్టర్ లావు సతీష్, డాక్టర్ లావు అరుణ, డాక్టర్ అర్వపల్లి సురేష్‌కుమార్, డాక్టర్ కొల్లా సతీష్‌కుమార్, డాక్టర్ కందిమళ్ల తేజస్వినిలు పాల్గొన్నారు.

# రాష్ట్ర చౌక్‌బాల్ చైర్మన్‌గా చేబ్రోలు మహేష్ నియామకం

**చిలకలూరిపేట, మార్చి 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ చౌక్‌బాల్ చైర్మన్‌గా పట్టణానికి చెందిన మోడరన్ విద్యాసంస్దల అధినేత చేబ్రోలు మహేష్ నియమితులయ్యారు. ఈ సందర్బంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ సుధాకర్‌రావు మాట్లాడుతూ ఈ పదవిలో మహేష్ నాలుగు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారన్నారు. చైర్మన్‌గా నియమితులైన చేబ్రోలు మహేష్‌ను పల్నాడుజిల్లా అధ్యక్షుడు చుండి విజయసారధి, సెక్రటరి వై ఫిలిప్‌రాజు, ట్రెజరర్ ఊసా సుబ్బారావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ప్రవీణ్, శ్యామ్యూల్, వ్యాయామ ఉపాధ్యాయులు పొదిలి



వెంకటేశ్వర్లు, మనోహర్, అమీర్ హుస్సేన్, శబరి, లక్ష్మీప్రసన్న తదితరులు అభినందించారు.

# పట్టుబడిన వాహనాలకు వేలంపాట నిర్వహించిన రూరల్ పోలీసులు

**చిలకలూరిపేట, మార్చి 28, ప్రభాతవార్త:** మద్యం కేసులలో పట్టుబడిన వాహనాలను సోమవారం రాత్రి రూరల్ సిఐ వై అచ్చుయ్య, ఎస్ఐ రాజేష్‌ల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు, ఉప్పలపాడు గ్రామానికి చెందిన వారు పాల్గొని టాటా మేజిక్ వాహనం రూ 1.70, ఆటో రూ50వేలు, ద్విచక్ర వాహనం రూ5వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాప్రసాద్‌కు రూ50వేలు ఆర్థిక సహాయం అందజేత

**నాదెండ్ల, మార్చి 28, ప్రభాతవార్త:** గణపవరం గ్రామానికి చెందిన జనసైనికుడు కుంచాల దుర్గా ప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురిఅయ్యాడు. ఈ విషయాన్ని ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావుకు తెలియ చేశారు. కాగా మంగళవారం దుర్గా ప్రసాద్‌కు 50వేల రూపాయిలు చెక్కును జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పంపిన చెక్కును అందచే స్తున్నట్లు వివరించారు. అనంతరం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీలో క్రియాశీలక సభ్యత్వం



తీసుకున్న నాయకులందరికి జిల్లా అధ్యక్షుడు పార్టీ కండువాలు వేసి సత్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విచ్చలవిడిగా మైనింగ్, రేషన్, గుట్కా మాఫియాలు చెలరేగిపోతు న్నాయన్నారు. రాజకీయ నాయకులు రాజకీయాలలోకి వస్తే బాగుంటుంది కానీ ఎన్ఆర్ఐలు రాజకీయాలలోకి వస్తే పావలా పెట్టి పది రూపాయిలు సంపాదించు కోవటానికి ఆరాటపడుతుంటారని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, రామచంద్రప్రసాద్, నియోజకవర్గ నాయకులు ఎస్‌కె సుభాని, పఠాన్ ఖాదర్‌భాష, బాలు, రాజేష్, వెంకట్రావు, మునీర్‌హసన్, లీలాకిషోర్, ఎం యోబు, రాజ, శంకర్, కోటేశ్వరమ్మలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# వైకాపా మహిళా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీఠ వేశారు

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీఠ వేశారని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం స్ధానిక టౌన్‌హాల్లో వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా మూడవ విడత అక్క చెల్లెమ్మలకు సంబంధించి 11,351 మందికి రూ.8 కోట్ల 97 లక్షల 96వేల 156ల చెక్కును ఎమ్మెల్యే అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవరత్నాలలో భాగంగా స్వయం సహాయక



సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు నాలుగు విడతల్లో రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు మూడు విడతల్లో మాఫీ నిధులు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. పురపాలక సంఘ పరిధిలో 1190 సంఘాలకు గాను 11,351 మందికి నగదు వారి ఖాతాలలోకి జమ చేయడం జరిగిందన్నారు. ఈ మూడేళ్ళ కాలంలో రూ.20 వేల కోట్లను ఒక్క వైఎస్సార్ ఆసరా కోసం కేటాయించి చరిత్రలో సిఎం జగన్ నిలిచారని తెలిపారు. టిడిపి మోసం చేస్తే ఎన్ని ఆర్ధిక ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి జగన్ హామీని అమలు చేశారన్నారు. ఈ ప్రభుత్వం ద్వారానే అంబేద్కర్ ఆశించిన పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, వివిధశాఖల డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సినీ హీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** సినీ హీరో రామ్‌చరణ్ జన్మదిన వేడుకలను మంగళవారం జనసేన పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. రామ్‌చరణ్ 38వ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచిపెట్టారు. జనసేన ఇన్‌చార్జి సయ్యద్ జిలానీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు జి.వి.ఎస్.ప్రసాద్, షేక్.అష్రూఫ్, అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్,



బెల్లంకొండ అనీల్, శివ, నవీన్ తదితరులు పాల్గొన్నారు. రామ్‌చరణ్ ఇప్పటికే ఆసా ్కర్ అవార్డును సాధించారని భవిష్యత్తు మరిన్ని విజయాలు సాధించాలని పార్టీ నాయకులు కోరుకున్నారు.

# ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన రూ.60 లక్షల ఆస్థిపన్ను చెల్లింపు

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలోని ఎస్ఎస్ఎన్ కళాశాల యాజమాన్యం చెల్లించాల్సిన రూ.కోటి 66 లక్షల ఆస్థిపన్ను బకాయిని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయగుప్తా మంగళవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు, రెవిన్యూ ఆఫీసర్ అబ్దుల్ జబ్బార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గిరిబాబు, అడ్మిన్ సెక్రటరీ కవిత పాల్గొన్నారు. ఇన్‌చార్జి కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ వడ్డీ మాఫీతో పన్ను వసూలు చేసుకొనుటకు



కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 21న ఎస్ఎస్ఎన్ కళాశాలకు చెందిన రూ.కోటి 6 లక్షలు చెల్లించారని, మిగిలిన రూ.60 లక్షల 75 వేలను మంగళవారం చెల్లించారని తెలిపారు. సచివాలయ అడ్మిన్‌లు, సెక్రటరీలు శ్రీరామనవమి పర్వదినం రోజున కూడా హాజరు కావాలని, అదే విధంగా ప్రజలు వడ్డీలేని ఆస్థి పన్ను బకాయిలను చెల్లించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాసరావు కోరారు.

# అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు సత్కారం

**నరసరావుపేట టౌన్, మార్చి 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు సన్మాన కార్యక్రమాన్ని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్.వి.శ్రీనివాసరావు నిర్వహించారు. ఆర్టీసీ డిపోలో జరిగిన ఈ కార్యక్రమంలో మేనేజర్లు బి.వీరాస్వామి, పిచ్చయ్య, రాంబాబు పాల్గొన్నారు. ఇంధన పొదుపు చేసిన



జె.ఆంజనేయులు, పి.ఎస్.ఎస్.రావు, కె.కె.రావులను సత్కరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.టి.రావు, ఎన్.వి.రెడ్డి, కె.ఎస్.రావు పాల్గొన్నారు.

**డ్రైవింగ్ స్కూల్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి...**

నరసరావుపేట డిపోలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణా స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ బి.వీరాస్వామి కోరారు. ఇప్పటికి 11 బ్యాచ్‌లు శిక్షణను పూర్తి చేసుకున్నాయని వారికి సర్టిఫికెట్లు అందించామన్నారు. బ్యాచ్‌కి 16 మంది మాత్రమే ఉంటారన్నారు. 9959225428 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని మేనేజర్ బి.వీరాస్వామి కోరారు.

# పోలవరం భవిష్యత్తు ప్రమాదంలో పడింది

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పోలవరం సాగునీటి ప్రాజెక్ట్ భవిష్యత్తు ప్రమాదంలో పడిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం స్ధానిక గాంధీ పార్కు వద్ద సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం, టిడిపిల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం



చారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు మారుతీవరప్రసాద్, డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, కొల్లి బ్రహ్మయ్య, విజయ్‌కుమార్, డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వర్లు, కాసా రాంబాబు, శివకుమారి, వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, అంజిరెడ్డి, సాంబయ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో పోలవరం పూర్తయ్యే పరిస్థితి కనిపించడం లేదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ఉత్తరాంధ్ర, రాయలసీమలు సస్యశ్యామలం అవుతాయన్నారు. పోలవరాన్ని ప్రస్తుత ప్రభుత్వం అటకెక్కించిందన్నారు. పోలవరాన్ని ఎత్తిపోతల పతకంగా మార్చారని ఈ సందర్భంగా వారు విమర్శించారు.

# కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విదేశీ విద్యపై అవగాహన సదస్సు

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విదేశీ విద్యపై అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు అష్లింగ్ వీరెస్, కన్సల్టింగ్ అధినేత డాక్టర్ ఎల్.ఆంజనేయులు, స్టూడెంట్ రిక్రూట్‌మెంట్ అడ్వైజర్ ఊర్విహో లాకర్, డాక్టర్ యోగేశ్వరరావు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కువ



ఖర్చు లేకుండా విదేశీ విద్య కొరకు విద్యార్థులను తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఎటువంటి మెళకువలను పెంపొందించుకోవాలో, ఎన్ని మార్కులు రావాలో ప్రసన్నలక్ష్మి తెలియజేశారు.

# మహిళా సాధికారతకు వైకాపా పెద్దపీట వేస్తుంది

## ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

**వినుకొండ, మార్చి 28, ప్రభాతవార్త:** పేద, మధ్య తరగతి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వైకాపా ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక కారంపూడి రోడ్డులోని బొల్లా



బ్రహ్మనాయుడు కన్వెన్షన్ హాలులో వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమం సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బొల్లా పాల్గొన్నారు. పురపాలక సంఘం పరిధిలోని 672 గ్రూపు సంఘాలకు గాను రూ. 4.34 కోట్ల చెక్కును అర్హులైన సంఘాలకు అందజేశారు. సీఎం జగన్మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర సంక్షేమాభివృద్ధి తెదేపాతోనే సాధ్యం

**వినుకొండ, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్ర సంక్షేమాభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని ఏపీ నూర్ భాషా సంఘం అధ్యక్షులు, తెదేపా స్టేట్ కో ఆర్డినేటర్, మాజీ ఐపిఎస్ అధికారి సెక్షావలి అన్నారు. కొత్తపేటలోని లాయర్ సిద్ధయ్య కార్యాలయంలో నూర్‌బాషా సంఘం సమావేశం నిర్వహించారు.



సిద్ధయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సెక్షావలి మాట్లాడారు. నూర్ భాషా సోదరులు ఐక్యంగా ఉండి తెదేపాకు వెన్నుదన్నుగా నిలవాలన్నారు. నియోజకవర్గంలో 20వేలకు పైగా నూర్‌బాషా సంఘం ఓటర్లు ఉన్నారని అందరూ సంఘటితంగా తెదేపాకు మద్దతుగా నిలవాలని పేర్కొన్నారు. సమావేశంలో అనంతపురం జిల్లా పామిడి మాజీ మున్సిపల్ ఛైర్మన్ గౌస్ పీరా, కె. ఈశ్వరయ్య, వేల్పూరు మస్తాన్, ఎస్ ఫరీద్, ఎస్.కె మస్తాన్, ఎస్.కె అబ్రహం పాల్గొన్నారు.

# వినుకొండ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్‌గా యార్లగడ్డ లెనిన్ నియామకం

**వినుకొండ, మార్చి 28, ప్రభాతవార్త:** బీజేపీ వినుకొండ నియోజకవర్గ కన్వీనర్‌గా యార్లగడ్డ లెనిన్ కుమార్ నియమితులైనట్లు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా యార్లగడ్డ లెనిన్ కుమార్ మాట్లాడుతూ వినుకొండ నియోజకవర్గంలో బీజేపీ బలోపేతానికి అన్ని విధాలుగా కృషి చేస్తానన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జోనల్ ఇంచార్జి సూర్యనారాయణ రాజు, జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు, జిల్లా ఇంచార్జి ఉమామహేశ్వర రాజు,



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరంట్ల సత్యనారాయణ, గుమ్మడి కోటేశ్వరరావుయాదవ్ తదితర నేతలకు లెనిన్ కృతజ్ఞతలు చెప్పారు.

# డాక్టర్ పారా లక్ష్మయ్య స్కూల్ ప్రారంభం

**వినుకొండ, మార్చి 28, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రముఖుల స్వహస్తాలతో సోమవారం ప్రారంభమైన డాక ్టర్ పారా లక్ష్మయ్య స్కూల్‌లో ఎల్‌కేజీ నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని క్లాసులకు అడ్మిషన్లు జరుగుతున్నాయని పాఠశాల ఛైర్మన్ పారా ఉదయ్‌చౌదరి, డాక్టర్ పారా లక్ష్మయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. స్టేట్ సిలబస్‌తోపాటు సెంట్రల్ సిలబస్‌లో విద్యాబోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. బోధనలో అపారమైన అనుభవం గల ఉపాధ్యాయులచే బోధన అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఐనవోలు సచివాలయాన్ని సందర్శించిన డిపివో భాస్కర్‌రెడ్డి

**నూజెండ్ల, మార్చి 28, ప్రభాతవార్త:** మండలంలోని ఐనవోలు గ్రామ సచివాలతీ యాన్ని డిపివో భాస్కర్ రెడ్డి సందర్శించారు. సచివాలయ నిర్వహణ, ఎస్‌డబ్ల్యూపిసి షెడ్ నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. పంచాయితీ పరిధిలోని పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు తదితర విషయాలపై వివరాలు అడిగి



తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈవోపిఆర్డి రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు కరిముల్లా, రామకృష్ణ, సర్పంచ్ తోక ఆంజనేయులు, ఎంపిటిసి కాసుల లక్ష్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలను తనిఖీ చేసిన డిఎల్‌డివో వెంకటరెడ్డి

**బొల్లాపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:** మండలంలోని వడ్డెంగుంట, మూగ చింతలపాలెం, బొల్లాపల్లి గ్రామాల్లోని సచివాలయాలను డిఎల్‌డివో వెంకటరెడ్డి ఆకస్మిత తనిఖీ నిర్వహించారు. సచివాలయ రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పిఎంజెఏవైఎస్‌డిజి సర్వేలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సిబ ్బంది సమయపాలన



పాటించి ప్రజలకు పౌర సేవలు త్వరితగతిన అందించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా బాధ్యతగా పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిపి బత్తిని రాములు, ఎంపిడివో పార్వతి, పంచాయితీ కార్యదర్శులు పాండురంగారావు, ఏడుకొండలు, సురేష్, శ్రీహరి, వివిధ శాఖలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మరో రూ.15లు పెంపు

**పెదకూరపాడు, మార్చి 28 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసే ఉపాధి కూలీలకు సమ్మర్ అలవెన్స్ కింద ప్రభుత్వం మరో రూ.15లను పెంచినట్లు ఏపీఓ కోటేశ్వరరావు తెలిపారు. వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉపాధిహామీ పథకం వ్యవసాయ



కూలీలకు, పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని కోటేశ్వరరావు అన్నారు. కొలతల ప్రకారం పని చేయాలని, పనికి తగిన వేతనం లభిస్తుందని కోటేశ్వరరావు తెలియజేశారు.

# పట్టణంలోని వార్డుల్లో ద్విచక్ర వాహనంపై ఎమ్మెల్యే గోపిరెడ్డి పర్యటన

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** పట్టణంలోని వార్డుల్లో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మంగళవారం పర్యటించారు. 6,7,8 వార్డుల పరిధిలో పర్యటించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బాగు చేయనటువంటి కత్వావాగు, పులివాగులను పూర్తిగా బాగు చేస్తున్నామన్నారు. సిల్ట్ తొలగింపును పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. రూ.60 లక్షలతో కొనుగోలు చేసిన ప్రత్యేక జేసిబితో డ్రైన్‌లో సిల్ట్ తొలగింపు పనులు చేపడుతున్నామన్నారు. గతంలో వర్షం వస్తే సిల్ట్ ఉండటంతో రోడ్డుపై మురుగు పారే పరిస్థితి ఉండేదన్నారు. ఆ పరిస్థితిని పూర్తిగా లేకుండా చేశామని, 150 ట్రక్కుల సిల్ట్‌ను డంపు యార్డుకు పెద్ద ఎత్తున తరలించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ డి.శ్రీనివాస రావు, డి.ఈ. ఓలేటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 1098 టోల్ ఫ్రీ నెంబర్ ఆవశ్యకతను తెలుసుకోండి

## ఛైల్డ్ లైన్ నోడల్ కో ఆర్డినేటర్ సుగుణరాణి

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** విద్యార్థినీ, విద్యార్థులు క్రమశిక్షణతో వారనుకున్న లక్ష్యం దిశగా ముందుకు సాగాలని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వ్యవహారాల్లో తలదూర్చకోడని ఈ విషయంలో 1098టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ఆవశ్యకతపై అవగాహన పెంచుకోవాలని ఛైల్డ్ లైన్ నోడల్ కో ఆర్డినేటర్ సుగుణరాణి విద్యార్థులకు సూచించారు. గుంటూరు జిల్లా ఛైల్డ్ లైన్ సేవలు స్టోన్ ఫిల్టింగ్ ఆన్ ట్రైన్స్ పై అవగాహన కార్యక్రమాన్ని మారీసుపేటలోని ఎన్సిఆర్ఎన్ఎం ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. రైల్వే ఛైల్డ్ లైన్, తెనాలి ఆర్పిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో ఛైల్డ్లైన్ సేవలు వేగంగా వెళ్ళే రైళ్ళపై రాళ్ళు విసరవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమానుద్దేశించి ఎహెచ్టియు ఎఎస్ఐ లక్ష్మి మాట్లాడుతూ బాలలు అక్రమ రవాణాకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మత్తుపదార్ధాలు, దూమపానం వంటి వ్యసనాల వల్ల జరిగే నష్టాలను విద్యార్దులకు అర్ధమయ్యే విధంగా తెలియజేశారు. ఆర్పిఎఫ్ ఎఎస్ఐ ఎం.శివరామకృష్ణయ్య మాట్లాడుతూ పిల్లలు రైల్వే ట్రాక్ దాటే సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ వేగంగా వెళ్ళే ట్రైన్పై రాళ్ళు విసిరితే ఎదురయ్యే పరిణామాల తీవ్రతను వివరించారు. ఛైల్డ్ లైన్ నోడల్ కో ఆర్డినేటర్ సుగుణరాణి మాట్లాడుతూ నిత్య జీవితంలో విద్యనభ్యశించే పిల్లలకు ఎదురయ్యే సమస్యలు, బాలబాలికల హక్కులు, లైంగిక దాడులు, బాలల అక్రమ రవాణా వంటి విషయాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ విషయంలో విద్యార్దుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు వివరించాల్సిన అంశాలను తెలియజేశారు. కార్యక్రమంలో గుంటూరు రైల్వే ఛైల్డ్లైన్ కో ఆర్డినేటర్ కిషోర్, రైల్వే ఛైల్డ్ లైన్ కౌన్సిలర్ సిస్టర్ గ్లోరియా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, ఛైల్డ్లైన్ టీం నెంబర్ వాకా లక్ష్మణ్నందన్, జెల్సియా, ఆర్పిఎఫ్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అన్నప్రసాద సేవలతో అమ్మ శత జయంతి వేడుకలు

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** మాతృశ్రీ జిల్లెళ్ళమూడి శత జయంతిని పురస్కరించుకుని బ్రాహ్మణ పరిషత్ శాఖ అన్నదాన సేవలను నిర్వహించడం ముదావహమని ఈ కార్యక్రమం ప్రారంభించే అవకాశం తనకు లభించడం అమ్మప్రసాదించిన వరమని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం బోసురోడ్డులోని సాయిబాబా గుడి సెంటర్లో అన్నప్రసాద సేవలను ఎమ్మెల్యే శివకుమార్ లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమానుద్దేశించి బ్రాహ్మణ పరిషత్ ప్రధాన కార్యదర్శి పోతావఝుల పురుషోత్తమశర్మ మాట్లాడుతూ తెలుగు బాషలో గొప్పదైన పదం అమ్మ ఒక్కటేనని మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల ద్వారా జిల్లెళ్ళమూడి గ్రామంలో ఎంతో మందికి విద్యాదాన సేవలు అందించిన మహోన్నత మూర్తి జిల్లెళ్ళమూడి అమ్మవారి కొనియాడారు. ఆమె శత జయంతి వేడుకల సందర్భంగా అన్నదాన ప్రసాద సేవలను నిర్వహించే బాగ్యం తమకు లభించడం ఆనందంగా ఉందన్నారు. మరో సంఘ సేవకురాలు భీమరాజు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విశ్వజననీ జిల్లెళ్ళమూడి అమ్మను స్మరించుకుంటూ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎంతో మందికి హక్కున చేర్చుకుని కడుపారా భోజనం పెట్టిన మహోన్నత మావతావాది జిల్లెళ్ళమూడి అమ్మ అని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత విద్వాంసులు తాడేపల్లి లోకనాథశర్మ, ఒంగోలు బ్రాహ్మణ సంఘం నాయకులు వాడపల్లి హనుమంతరావు, పరాశరం వెంకట రామగోపాల్, వడ్లమూడి ఉమామహేశ్వరరావు, త్రిపురాధిభట్ల దత్తు, వంగల మాధవరావు, చెన్నాప్రగడ శ్రీనివాస్, చిలకలపూడి గోపాలకృష్ణ, దావులూరి శామ్సుందర్శర్మ, మన్నేపల్లి ఆదిశేషగిరిరావు, భాగవతుల రామకృష్ణశర్మ, ఆనందశర్మ, లక్కరాజు లక్ష్మణరావు, శారద వరప్రసాద్, వాడపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆహ్లాదాన్ని పంచుతున్న వసంత నవరాత్రులు

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** తెలుగు వారి సాంప్రదాయ పండుగైన ఉగాది నుండి శ్రీరామ నవమి వరకు వసంత నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించడం తెనాలి పట్టణంలో ఓ ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ క్రమంలో స్థానిక బోసురోడ్డులోని హనుమాన్ చౌక్ వద్ద సీతారామ మందిరం ప్రాంగణంలో వసంత నవరాత్రోత్సవాలు ఈ సంవత్సరం కూడా సాంప్రదాయ రీతిలో కొనసాగుతున్నాయి. కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు ఆధ్యాత్మిక సేవలు సాయంత్రం సమయంలో సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆనందాన్ని పంచుతున్నారు. కాగా ఈనెల 29వ తేది బుధవారం చైత్రశుద్ద అష్టమి సందర్భంగా శ్రీమద్ రామాయణ పురాణ ప్రవచనం, బ్రహ్మశ్రీ ములుకుట్ల బ్రహ్మానందశాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. అదే విధంగా రాత్రి 8గంటలకు సీతారామచంద్రస్వామి వారి ఎదురుకోల ఉత్సవాన్ని వల్లూరి వెంకట సూర్యనారాయణమూర్తి, రాజేశ్వరి దంపతులు నేతి ఆంజనేయశాస్త్రి, లక్ష్మీప్రసన్న దంపతుల చేతుల మీదుగా విశేషంగా నిర్వహించనున్నారు. ఎంతో విశిష్టతను సంతరించుకున్న శ్రీరామ నవమి పండుగ వేళ, సీతారామ కళ్యాణాన్ని తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలి రావడం ఆనవాయితీ. వారికి లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా పంపిణీ చేసే క్రమంలో 50మంది ముత్తైదువులు లడ్డు తయారీ కార్యక్రమంలో నిమగ్నలయ్యారు. నిర్వాహక కమిటీ కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది.



# ప్రముఖ సాంఘీక నటుడు వెంకటేశ్వరరావుకు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** శకపురుషుడు శత జయంతి మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఉచితంగా ప్రదర్శించే ఎన్టీఆర్ చిత్రం ప్రదర్శనలో భాగంగా స్థానిక పెమ్మసాని ధియేటర్లో మంగళవారం దేవాంతకుడు చిత్రాన్ని ప్రదర్శించారు. శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా ప్రముఖ సాంఘీక నటులు, రచయిత, దర్శకుడు పసుపులేటి వెంకటేశ్వరరావును ఎన్టీఆర్ పురస్కారంతో ధియేటర్ కమిటీ ఘనంగా సత్కరించింది. పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కన్నెగంటి రాఘవేంద్రరావు, ఉప్పలపాటి నాగేశ్వరరావు, చావా వెంకటేశ్వరరావు, కొడాలి రమేష్లు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, సుంకర హరికృష్ణ, ఎన్టీఆర్ జగన్, ఎం.రాఘవరావు, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కాగా బుధవారం లవకుశ చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



# పోషక విలువల గల చిరు ఆధాన్యాల వినియోగంపై అవగాహన

**తెనాలి, మార్చి 28, ప్రభాత వార్త :** దైనందిన జీవితంలో తీసుకునే ఆహారం పోషక విలువలు సమృద్ధిగా లభించేది ఉండాలని చిరు ధాన్యాలను తీసుకునే ఆహారంలో చేర్చడం ద్వారా పోషక విలువలు సంపూర్ణగా లభిస్తాయని జడ్పిటిసి పిల్లి ఉమాప్రణతి అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కఠెవరం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బండికళ్ళ ప్రసాద్, ఉప సర్పంచ్ మంచాల సురేష్ల ఆధ్వర్యంలో సీడిపిఓ గీతాంజలి, జడ్పిటిసి పిల్లి ఉమాప్రణతిలు పాల్గొని చిరు ధాన్యాలు పోషక విలువల గురించి వివరించారు. అనంతరం గర్భవతులకు, బాలింతలకు, ప్రభుత్వం ద్వారా వచ్చే వైఎస్ఆర్ కిట్లలో లభించే పోషక విలువల గల ఆహారం గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ హిమబిందు, ఎఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# రాములోరి పెళ్ళికి సిద్ధం అయిన రామాలయాలు

**కొల్లిపర, మార్చి 28 ప్రభాతవార్త:** శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహణకు రామాలయాలు సిద్ధం అయ్యాయి. ఆలయాలకు రంగులతో ,చలువ పందిళ్ళతో తీర్చిదిద్దారు. ముందుగానే విద్యుత్ ధీపాలతో అలంకరించారు. పూర్వం నుంచి పల్లెసీమలలో శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరపటం ఆనవాయితీగా వస్తుంది. పుణ్య దంపతులను పీటల మీద కూర్చోపెట్టి సీతారాముల కళ్యాణం జరిపిస్తారు. వడపప్పు, పానకం, తీర్ధప్రసాదాలు భక్తులకు అందజేస్తారు. శ్రీరామనవమి పురస్కరించుకుని ఆలయాలలో భక్తులు చెక్కభజనలు చేస్తూ రామా...శ్రీరామా అనే నామంతో హోరెతిస్తారు. మండలంలోని అత్తోట, తూములూరు, కొల్లిపర, మున్నంగి, వల్లభాపురం గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలలో ఆలయాలు శ్రీరామనవమి ఉత్సవాలకు సిద్ధం అయ్యాయి.



# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**కొల్లిపర, మార్చి 28 ప్రభాతవార్త:** సచివాలయం సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపిడిఓ పి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరు, తూము లూరు, కొల్లిపర సచివాలయాలను ఆయన తనిఖీ నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు ,సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ సచివాలయానికి వివిధ పనులపై వచ్చే ప్రజలను ఇబ్బంది పెడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. సచివాలయానికి వచ్చిన ప్రతి ధరఖాస్తును పరిశీలించాలన్నారు. హౌసింగ్ ఏఈ సుబ్బారావు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది జగనన్నకాలనీల్లోని గృహ నిర్మాణాలను వేగవంతం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి సమతావాణి, పంచాయతీ కార్యదర్శులు భార్గవ్, మాధురి, ఉషా, మృత్యుంజయరావు వివిధ శాఖాధికారులు, సిబ్బంది ఉన్నారు.



# ఇంటింటికి వైద్య సేవలు

**కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్తః** దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగుల గృహాలకు వెళ్లి వైద్య సేవలు అందించే కార్యక్రమమే ఇంటింటి ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమమని డాక్టర్ విజయనాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని పెదకొదమగుండ్ల సచివాలయంలో వైద్య కార్యక్రమం నిర్వహించారు. 104 సంచార వైద్య శిబిరం వైద్య సేవలు అందించారు. రోగులకు పరీక్షలు జరిపి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వెంకటరత్నం, సీహెచ్వో రత్నకుమారి, సూపర్వైజర్ శ్రీనివాసరావు, సుధాకరరెడ్డి, సునీత, అవినాష్, ఆశావర్కర్లు శివపార్వతి, రమణ, నాగమల్లీశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.



# వాసవీ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్తః** కారంపూడి పట్టణ వాసవీ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. అధ్యక్షునిగా కర్నాటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శిగా ఆతుకూరి భాస్కర్, కోశాధికారిగా వెచ్చా ఉమమహేష్లు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారిని దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి నియామక పత్రాలను ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ బవిరిశెట్టి రామారావు, ముచ్చర్ల రామకోటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి హనుమంతురావు, కజ్జం విజయలక్ష్మి, ఆర్యపల్లి సత్యనారాయణ, జి రాజ్యలక్ష్మి, గుండా వెంకట ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్తః ప్రభుత్వం పేద విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపించకుండా అందించాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ సూచించారు. మంగళవారం స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. భోజన వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టాక్ పాయింట్లో ఉన్న నిత్యావసర సరుకులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన పథకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ కీర్తిసుధాస్రవంతి, ప్రిన్సిపాల్ వనపాల్రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



**నేడు కాచవరంలో గ్రామోదయం**

మండలంలోని కాచవరంలో బుధవారం గ్రామోదయం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మంగళవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు గ్రామోదయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి గ్రామోదయం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ కోరారు.

# శ్రీరామనవమి సందర్భంగా శోభాయాత్ర కార్యక్రమం

**కారంపూడి, మార్చి 28 ప్రభాతవార్తః** శ్రీరామ నవమి మహోత్సవం సందర్భంగా ఈనెల 30వ తేదీన కారంపూడిలో శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీరామనవమి మహోత్సవ కమిటి సభ్యులు మంగళవారం తెలిపారు. ఆంజనేయస్వామి దేవాలయం, గాంధీబొమ్మ సెంటర్ల వద్ద నుంచి శోభయాత్ర భారీ బైకు ర్యాలీ జరుగుతుందని వారు తెలిపారు. ఈ ర్యాలీలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటి సభ్యులు కోరారు.

# పార్టీ భలోపేతానికి కృషి చేస్తా

## బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నాసరయ్య యాదవ్

**మాచర్ల, మార్చి 28 ప్రభాతవార్తః** బీజేపీ భలోపేతానికి కృషి చేయనున్నట్లు ఆ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జి గుమ్మడి నాసరయ్య యాదవ్ అన్నారు. పార్టీ ఇన్చార్జిగా నాసరయ్య యాదవ్గా నూతనంగా బాధ్యతలు చేపట్టారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, జోనల్ ఇన్చార్జి వేటుకూరి సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకర్బాబు దాసం ఉమామహేశ్వరరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుమ్మడి కోటేశ్వరరావు యాదవ్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో బీజేపీని భలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నాసరయ్య యాదవ్ చెప్పారు.

# మనుబోతును వేటాడిన వ్యక్తులు అరెస్ట్

**మాచర్ల క్రైం, మార్చి 28 ప్రభాతవార్తః** విద్యుత్ తీగలు అమర్చి మనుబోతు మృతికి కారణమైన ముగ్గురు వేటగాళ్లను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వెల్దుర్తి మండలంలోని కండ్లకుంట అటవీ ప్రాంతంలో రంగానాయక్, సాయినాయక్, శీలం కొండలు అనే వ్యక్తులు విద్యుత్ తీగలు అమర్చారు. ఈ తీగలు తగిలి మనుబోతు మృతిచెందగా దాని మాంసాన్ని ముక్కలుగా కోసి విక్రయించేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న అటవీశాఖాధికారి రావు వారు ముగ్గురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.



# ఓబులేశునిపల్లెలో పిడుగుపాటు

**దుర్గి, మార్చి28, ప్రభాతవార్త :** ఓబులేశునిపల్లెలో మంగళవారం పిడుగుపడింది. మంగళవారం సాయంత్రం కురిసిన ఉరుములతో కూడిన వర్షానికి బస్టాండ్ సెంటర్లోని పురాతనమైన వేపచెట్టుపై పిడుగు పడింది. ఈ సంఘటనలో వేపచెట్టుకు స్వల్పంగా దెబ్బతినగా సమీపంలో ఉన్న ఇరువురు వ్యక్తులు స్పృహ కోల్పోయారు. వారిలో ఒకరిని చికిత్సకు నర్సారావుపేటకు తరలించగా మరొకరు దుర్గి వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. నిత్యం జన సంచారంతో ఉండే ఆ ప్రాంతం పిడుగు పడే సమయంలో సుమారు 20 మంది అక్కడే ఉన్నారు. పెద్ద ప్రమాదం తప్పింది.

# రాజానగర్లో కంటి శిబిరం

**దుర్గి, మార్చి28, ప్రభాతవార్త :** దుర్గి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం రాజానగర్లో కంటివెలుగు పథకం క్రింద ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 46 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 20 మందికి కంటి అద్దాలు అవసరమున్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ కంటి అద్దాలు అవసరమున్నవారికి వారం రోజుల్లో కళ్ళజోళ్ళు అందచేస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫా ్యమిలిడాక్టర్ వైద్యం పేదలకు ఇంటివద్దకే అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఈ రెహ్మాన్, యస్.లలితకుమార్, శ్రీలక్ష్మి , గ్రామ సర్పంచ్ శివరామకృష్ణ, కోటానాయక్, అచ్చయ్య, కృష్ణ, పద్మావతి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

# అనుమానస్పద స్థితిలో వృద్ధురాలు మృతి

**దుర్గి, మార్చి28, ప్రభాతవార్త :**

అనుమానస్పద స్థితిలో వృద్దురాలు మృతి చెందిన సంఘటన మించాలపాడులో జరిగింది. గ్రామానికి చెందిన ఎర్రాగొర్ల వెంకట్రావమ్మ(62) భర్త హనుమయ్య కుటుంబ కలహాలతో తరుచూ గొడవ పడుతూవుండేవాడు. సోమవారం భార్యభర్తలు పొలానికెళ్ళి ఇరువురు గొడవ పడి భర్త హనుమయ్య వెళ్ళిపోయాడు. సాయంత్రం చుట్టు ప్రక్కల పొలంవారు వెంకట్రావమ్మ పడి ఉండటాన్ని గమనించి బంధువులకు తెలియపరిచారు. అప్పటికే ఆమె మృతి చెందివుంది. భర్త ఆమెను చంపి వుంటారని వెంకట్రావమ్మ బంధువులు ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలాన్ని దుర్గి ఎస్సై సతీష్, కారంపూడి సి.ఐ జయకుమార్లు సందర్శించి మృతికి గల కారణాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి మాచర్లకు తరలించారు. వెంకట్రావమ్మ బంధువులు ఇచ్చిన ఫిరా ్యదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

**మాచర్ల క్రైం, మార్చి 28 ప్రభాతవార్తః**

మండలంలోని గుండ్లపాడు సమీపంలో మంగళవారం చెట్టుకు ఉరివేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని కొత్తపుల్లారెడ్డిగూడెంకు చెందిన గోపి ఇంటికి తన సోదరుడైన నరసరావుపేట మండలం పాలపాడుకు చెందిన కలికొట్ట పేరయ్య పేరయ్య (21) మూడు రోజుల క్రితం ఓ యువతితో వచ్చాడు. విషయం తెలుసుకున్న ఆ యువతి కుటుంబసభ్యులు కొత్తపుల్లారెడ్డిగూడెంకు చేరుకొని ఆ యువతిని తమ వెంట తీసుకెళ్లారు. ఈ క్రమంలో పేరయ్య మంగళవారం గుండ్లపాడు గ్రామం వద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# పల్నాడు జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలు

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలను మంగళవారం నిర్వహించారు. కలెక్టర్ ట్రోఫీలో భాగంగా సత్తెనపల్లి డివిజన్లో పోటీలను స్థానిక శరభయ్య హైస్కూల్ గ్రౌండ్లో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో రాజకుమారి హాజరయ్యారు. ఎంపిడిఓ సత్యనారాయణ, తహశీల్దార్ నగేష్, కమిషనర్ కె.షమ్మీ, నకరికల్లు ఎంపిడిఓ బండి శ్రీనివాసరెడ్డి, ముప్పాళ్ళ ఎంపిడిఓ ఎం.శ్రీనివాసరావు, రాజుపాలెం ఎంపిడిఓ శ్రీనివాసరావు, పెదకూరపాడు ఎంపిడిఓ నరసింహారావు, క్రోసూరు ఎంపిడిఓ శివరామయ్య పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీరామ్రెడ్డి, నాగిరెడ్డి, సుభాని, రియాజ్, పి.శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, చెన్నయ్య, అచ్చిరెడ్డి, వేమారెడ్డిలు పోటీలను పర్యవేక్షించారు.



# కోడెల అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** ఎన్టీఆర్ భవన్ కార్యాలయం వద్ద మంగళవారం కోడెల అన్న క్యాంటీన్ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ ఉచితంగా నిరుపేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయసాధనే ధ్యేయంగా న్న క్యాంటీన్ జరుగుతుందన్నారు. ఇస్కాన్ ఫౌండేషన్ సహకారంతో నిరుపేదలకు ఉచితంగా అన్నదానం చేస్తున్నట్లు డాక్టర్ కోడెల శివరామ్ తెలియజేశారు.

# ఎమ్మెల్యే శ్రీదేవి కార్యాలయంపై దాడి సరికాదు : టిడిపి

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే శ్రీదేవి కార్యాలయంపై దాడి సరికాదని, రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి బలహీనవర్గాలపై దాడులు పెరిగాయని టిడిపి నాయకులు అన్నారు. మంగళవారం నాయకులు ఎల్.రవి, గన్నమనేని శ్రీనివాసరావు, కందుల మనోజ్, పీలా సాంబశివరావు, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు. వైకాపా నుండి సస్పెండ్ చేసిన నాలుగురు ఎమ్మెల్యేలలో శ్రీదేవి డబ్బులు తీసుకుందని కార్యాలయంపై దాడి చేశారన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ అనంతబాబు హత్య చేసినా ఈ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వరప్రసాద్ అనే యువకునికి గుండు కొట్టిస్తే చర్యలు లేవన్నారు. నాగమ్మ అనే యువతిపై అత్యాచారం జరిగి చంపినా న్యాయం జరగలేదన్నారు. ఓటుతోనే అధికారపార్టీకి బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.




# విద్యార్థులకు పరీక్షల కిట్ అందజేత

**సత్తెనపల్లి, మార్చి 28 ప్రభాతవార్త :**

గన్నమనేని కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల కిట్స్ను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సుధీర్, ఎల్.రవి, సోల నంబి, పి. సూర్యప్రకాశరావు, మనోజ్, ఉపాధ్యాయులు మల్లికార్జునరావు, సాల్మన్రాజు, రమేష్బాబు, గన్నమనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. వెన్నాదేవి పాఠశాలలో మండల స్థాయిలో పదవ తరగతిలో ప్రథమస్థాయిలో నిలిచిన వారికి రూ.10 వేలు బహుమతిని ప్రకటించారు. క్రమశిక్షణతో చదివి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని గ్రామ పెద్దలు సూచించారు.



# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించిన మాగులూరి ఫౌండేషన్

**పెదకూరపాడు, మార్చి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నటువంటి 75 మంది విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష అవసరాల నిమిత్తం ఎన్ఆర్ఐ భానుప్రకాష్ పరీక్షా సామాగ్రి పరీక్ష అట్టలు, జామెంట్రీలు, స్కేలు, పెన్ను, పెన్సిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులందరూ మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వీరాంజనేయరావు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు మాగులూరి కృష్ణారావు, కొండవీటి ప్రసాద్, కిరణ్, కుంచనపల్లి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయానరంగంగా భారత్




## కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**బెంగళూరు, మార్చి 28:** భారత పౌర విమాన యానరంగం రానున్న నాలుగైదేళ్లలో ప్రపంచంలోనే అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. బెంగ ళూరులో జరిగిన ఆశా సదస్సులో మాట్లాడుతూ పటిష్టమైన పైరవిమానయాన నెట్‌వర్క్ ఆశా వ్యవస్థతోనే సాధ్యం అవుతుందని, అందువల్లనే భారత్ వచ్చేదశాబ్దంలోనే భారత్ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా నిలుస్తుందన్నారు. ప్రస్తుతంప్రపంచంలో మూడో అతిపెద్ద దేశీయ మార్కెట్‌గా ఉన్నామని, 144 మిలియన్లమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారన్నారు. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణీకుల రాకపోకలు రెండూ మదింపుచేస్తే ప్రపంచంలోనే ఏడో అతిపెద్ద మార్కెట్‌గా నిలిచామన్నారు. ప్రస్తుతం 20 కోట్లమంది రాకపోకలు సాగిస్తున్నట్లు తెలిపారు. భారత జనాభా 130 కోట్లు కాగా ఇప్పటికీ నాలుగునుంచి ఐదుశాతం మాత్రమే విమానయానంచేస్తున్నట్లు తేలిందని అన్నారు. ప్రస్తుతం విమానాల్లో భర్తీ శాతం 90నుంచి 95శాతంగా ఉందని, కొవిడ్‌కు ముందు కేవలం 80శాతం మాత్రమే ఉందన్నారు. అంతకుముందు మనకు విమానాలున్నా ప్రయాణీకులుండేవారు కాదని, ప్రస్తుతం మనకు ప్రయాణీకులు ఎక్కువమంది వస్తున్నారని, విమానాలు కొరతను ఎదుర్కొంటున్నామన్నారు. మనకు మరిన్ని విమానాలుకూడా అవసరం అవుతాయని, ప్రయాణీకులు ఎక్కువమంది విమానాల్లో అత్యంత త్వరగా చేరుకోగలమన్న భావన పెరగడమేనన్నారు. ప్రస్తుతం భారత్ విషేప్ రికవరీలో ఉందని మంత్రి పేర్కొన్నారు. రోజుకు 4.10 లక్షలమంది రాకపోకలు సాగిస్తున్నారని, హైసీజన్‌లో 4.55 లక్షలమంది ప్రయాణాలు చేస్తున నఆనరని అన్నారు. కొవిడ సీజన్‌కుముందు కంటే పదిశాతంపెరిగినట్లు కేంద్ర మంత్రి సింధియా వివరించారు. భారత్ గడచిన 65 ఏళ్లలో ఇప్పటివరకూ 74 ఎయిర్‌పోర్టులు నిర్మించిందని, గడచిన తొమ్మిదేళ్లలోనే 74 ఎయిర్‌పోర్టులు వచ్చాయన్నారు. వాటర్‌డ్రోమ్స్, హెలిపోర్టులు కూడా రెట్టింపు అయ్యాయని, 74 నుంచి 148కి పెరిగాయన్నారు. రానున్న నాలుగైఏళ్లలో మనం 200 నుంచి 220 ఎయిర్‌పోర్టులు, వాటర్‌డ్రోమ్‌లు, హెలిపోర్టులునిర్మించుకోగలుగుతామన్నారు. ఇంజనీరింగ్ నైపుణ్యం, మావనవనరుల సామర్థ్యంతోనే వైమానికరంగం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉడాన్ పథకంతో 11.5 మిలియన్లమంది ఇప్పటివరకూ ప్రయాణించినట్లు తెలిపారు. ఇపుడు 11 ఎయిర్‌లైన్‌సంస్థలు ఉడాన్‌తో భాగస్వాములయ్యాయని, మరో మూడు కొత్త ప్రాంతీయ ఎయిర్‌ట్రాన్స్‌పోర్టు కంపెనీలుకూడా తోడువుతున్నట్లు తెలిపారు. 2030 నాటికి డ్రోన్లపరిశ్రమ రంగం మూడు లక్షలకోట్లకు పెరుగుతుందని ఆయన అన్నారు. అంతకుముందు డ్రోన్ల ఉత్పత్తికిగాను 72 అనుమతులు అవసరం అయ్యేవని ఇపుడు కేవలం ఐదురంగాలనుంచి అనుమతులు స్వీకరిస్తే సరిపోతుందన్నారు. ఇందుకోసం 120 కోట్ల ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలనుకూడా ప్రకటించామని ఇపుడు మూడు వేలకోట్ల టర్నోవర్‌కు ఈరంగంచ ఏరిందన్నారు. రానున్న ఐదేళ్లలో డ్రోన్ల పరిశ్రమరంగం 77వేల కోట్లకు పెరగుతుందని ఆయన అంచనావేసారు. 2030 నాటికే మూడులక్షలకోట్ల టర్నోవర్‌కు చేరుతుందని, సుమారు మూడునుంచి నాలుగులక్షలమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అలాగే భారత్‌లో హెలికాప్టర్ రవాణాను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. భారత్ లాంటి దేశంలో 280 హెలికాప్టర్లు ఉన్నాయని, బ్రెజిల్, అమెరికాల్లో అయితే నాలుగు వేలకుపైగా హెలికాప్టర్లున్నాయన్నారు. ఇప్పటికే హెలికాప్టర్ ఎమర్జెనీ సర్వీసులు ప్రారంభించామన్నారు. రోడ్డు రవాణా శాఖ సౌజన్యంతో రానున్న కాలంలో ఎక్స్‌ప్రెస్‌వేలన్నింటిౌ ఫైనా హెలిపాడ్లు ఉంటాయని, ఆశా వ్యవస్థకోసం రానున్న కాలంలో వెర్టిపోర్టులు కూడా నిర్మాణం అవుతాయన్నారు.

# ఆ బంగ్లాలో ఎన్నో జ్ఞాపకాలున్నాయి



## లోక్‌సభ సెక్రటేరియట్‌కు రాహుల్ సమాధానం

**న్యూఢిల్లీ, మార్చి 28:** అనర్హత వేటుకు గురైన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాలంటూ లోక్‌సభ సచివాలయం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపై రాహుల్ మంగళవారం స్పందించారు. అధికారుల ఆదేశాలను తాను తప్పకుండా పాటిస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభ సచివాలయ అధికారులు ఆయన లేఖ రాశారు. "12-తుగ్లక్‌లేన్‌లోని నా నివాసాన్ని రద్దు చేస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ పంపిన లేఖ అందింది. అందుకు కృతజ్ఞతలు. ప్రజల తీర్పుతో నాలుగు సార్లు లోక్‌సభ సభ్యుడిగా ఎన్నికై నేను ఈ బంగ్లాలో ఉన్నాను. ఇక్కడ నాకు చాలా ఆనందకర జ్ఞాపకాలున్నాయి. నా హక్కులకు భంగం కలుగకుండా, లేఖలో పేర్కొన్న విధంగా వ్యవహరించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను అది నా బాధ్యత. బంగ్లాను ఖాళీ చేస్తా" అని రాహుల్ తన లేఖలో వెల్లడించారు. పరువు నష్టం కేసులో రెండేళ్ల జైలు శిక్షపడడంతో రాహుల్ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఇటీవల లోక్‌సభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసింది.

దీంతో నిబంధనల ప్రకారం, నెల రోజుల్లోపు అధికారిక నివాసాన్ని ఖాళీ చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే 12-తుగ్లక్‌లేక్‌లోని అధికార బంగ్లాను ఏప్రిల్ 22లోగా ఖాళీ చేయాలంటూ రాహుల్‌కు లోక్‌సభ హౌసింగ్ కమిటీ సోమవారం నోటీసులు జారీచేసింది. ఈ నోటీసులపైనే రాహుల్ స్పందించారు. మరోవైపు లోక్‌సభ సభ్యుడిగా రాహుల్‌కు ఉండే ప్రయోజనాలన్నింటినీ కూడా అధికారులు పునఃపరిశీలిస్తున్నారు.

# జపాన్‌లో భారీ భూకంపం రిక్టరు స్కేలుపై 6.1 తీవ్రత

**టోక్యో, మార్చి 28:** జపాన్‌లో మంగళవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై తీవ్రత 6.1గా నమోదైంది. ఉత్తర జపాన్‌లోని అమోరిలో 20 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. అయితే భూకంపం కారణంగా ఏమైనా ప్రాణ, ఆస్తినష్టం సంభవించిందా? అనే విషయాలపై మాత్రం ఇంకా ఎలాంటి సమాచారం లేదు. భూకంప తీవ్రత భారీగా నమోదైనప్పటికీ అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. 20 కిలోమీటర్లలోతున ఈ భూకంపం సంభవించిందని జపాన్ భూకంప అధ్యయన కేంద్రం తెలిపింది. జపాన్‌లోని ఉత్తర హోఖ్యాయిడో ద్వీపంలో నెలరోజుల్లోనే రెండోసారి భూకంపం సంభవించింది. ఈనెల 25వ తేదీ ఇదే ద్వీపంలో భూకంపంసంభవించింది. రిక్టర్‌స్కేలుపై 6.1తీవ్రత నమోదయింది. అంతకుముందు ఇదేనెలలో ఫుకుషిమాకు తూరుప్రప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అదేప్రాంతంలో 11 ఏళ్లక్రితం జపాన్‌లో అతిపెద్ద భూకంపంసంభవించింది. ఈ భూకంపం వల్ల వేలాది కుటుంబాలకు నీళ్లు, విద్యుత్ లేకుండా పోయిందని అప్పట్లో జపాన్ ప్రభుత్వంప్రకటించింది. ఈ ఏడాదిజనవరి21వ తేదీ నైరుతి జపాన్‌లో భూకంపం వణికించింది. రిక్టర్‌స్కేలుపై 6.6 తీవ్రత నమోదయింది. 13 మంది తీవ్ర గాయాలు పాలయ్యారు. క్యూషు కోస్తాకు 45 మైళ్ల లోతున ఈ భూకంపం సంభవించిందని సీస్మలాజికల్ కేంద్రం అధికారులు ప్రకటించారు. జపాన్‌లో భూకంపాలు మామూలే అన్నట్లుగా మారింది. జపాన్ పసిఫిక్‌ప్రాంతంలో రింగ్ ఆఫ్‌ఫైర్‌గా ఉండటంతో ఎక్కువ భూకంపాలకు ఆస్కారం ఉంటుందని ఆగ్నేయాసియా ప్రాంత దేశాల్లో కూడా పసిఫిక్ బేసిన్‌లో ఈభూకంపాలు తరచు వస్తుంటాయని సీస్మాలాజికల్‌కేంద్రం ప్రకటించింది. ఇందుకోసం భవనాలను భూకంపాలను తట్టుకునేట్లుగా నిర్మించాలని జపాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అలాగే భూకంపాలను ఎదుర్కొనేందుకు సిద్ధంచేస్తూ దేశంలో తరచూ మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహిస్తోంది.



# 18 ఔషధ కంపెనీల లైసెన్సులు సస్పెన్షన్

## 26 కంపెనీలకు ఆరోగ్యశాఖ షోకాజ్ నోటీసులు జారీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశంలో 18 ఫార్మాకంపెనీలు నాసి రకం మందులు ఉత్పత్తిచేస్తున్నట్లు విచారణలో రుజువుకావడంతో ఈ కంపెనీల లైసెన్సులను డిసిజిఐ రద్దుచేసింది. మొత్తం 26 కంపెనీలకు కేంద్ర ఆరోగ్యశాఖ ఇప్పటికే నోటీసులు జారీచేసింది. భారత్‌లో తయారయి విదేశీ మార్కెట్లలో విక్రయిస్తున్న మందులు ప్రమాదకరణంగాను, ప్రాణహాని కలిగిస్తున్నట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. భారత డ్రగ్ కంట్రోలర్ మొత్తం 76 కంపెనీల్లో తనిఖీలునిర్వహించారు. ఆకస్మిక తనిఖీలుకూడా కేంద్ర రాష్ట్ర బృందాలునిర్వహించాయి. అలాగే 20 రాష్ట్రాల్లో కఠిన చర్యలు కూడా తీసుకున్నాయి. ఈ కార్యాచరణ మొత్తం 15 రోజులపాటు కొనసాగింది. అనేక దేశాలనుంచి భారత్ తయారీ మందులు వాడినందువల్ల మరణాలు, తీవ్రస్థాయి అనారోగ్యం పాలయినట్లు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. గతనెలలోనే గుజరాత్‌కేంద్రంగా ఉన్న ఫార్మాకంపెనీ జైడస్ లైఫ్‌సైన్సెస్ తాము ఉత్పత్తిచేసిన 55 వేల సీసాల జెనరిక్ మందును రీకాల్‌చేసింది. ఈ ఔషధాన్ని గౌట్ వ్యాధినివారణ చికిత్సలో వాడతారు. ఈ ఔషధం అమెరికా ఎఫ్‌డిఎప్రమాణాలకు లోబడి లేదని తేల్చింది. అలాగే ఢిల్లీ సమీపంలోని నోయిడాకు చెందిన ఫార్మాకంపెనీలో ముగ్గురు సిబ్బందిని కూడా అరెస్టుచేసారు. ఉజ్బెకిస్తాన్‌లో గత ఏడాది వారు తయారుచేసిన దగ్గుమందు వినియోగించడంవల్ల 18 మంది చిన్నారులు చనిపోయారని నిర్ధారణకు వచ్చారు. ఈ ముగ్గురు కల్తీ,నాసికరం మందులు తయారీ, విక్రయాలుచేస్తున్నట్లు డిసిజిఐ నిర్ధారించింది. కేంద్రం, ఉత్తరప్రదేశ్ డ్రగ్ అధికారులు మారియన్ బయోటెక్ ఉత్పత్తుల శాంపిల్స్‌ను తనిఖీచేసారు. వాటిలో 22 ఔషధాలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేవని, కల్తీ లేదా ప్రమాదకరంగా ఉన్నట్లు తేల్చింది. ఫిబ్రవరిలోకూడా చెన్నై కేంద్రంగా కొనసాగుతున్న ఒక ఫార్మా కంపెనీ తయారీ కంటి చుక్కలమందుపై అమెరికా ఆరోగ్యశాఖ అధికారులు ఫిర్యాదులుచేసారు.

దీనితో కంపెనీ ఉత్పత్తిని సస్పెండ్‌చేసారు. ఈచుక్కలమందులో బ్యాక్టీరియాను నివారించగలిగే లక్షణాలు లేవని, కల్తీ ఉందని అమెరికా వెల్లడించింది. దీనివల్ల కొందరికి కంటిచూపి నశించిందని, ఒకరు చనిపోయినట్లు తేల్చింది. చెన్నై కంపెనీ గ్లోబల్ ఫార్మా ఎజ్రికేర్ ఆర్టిఫిషియల్ టియర్స్ కంటిచుక్కలమందును ఉత్పత్తిచేసింది. దీన్ని వినియోగించిన అమెరికాలో కొందరు బాధితులకు స్యూడోమోనాస్ ఏరూగినోసా సంక్రించి 55 మందికి కంటిచూపుపై తీవ్ర ప్రభావంచూపించిందని అమెరికా భారత్‌కు స్పష్టంచేసింది.

# మా జోలికొస్తే అమెరికాను కూడా ధ్వంసం చేయగలం

## రష్యా హెచ్చరిక

**మాస్కో, మార్చి 28:** తమ దేశ ఉనికికి ప్రమాదమని భావిస్తే..అమెరికాసహా ఎలాంటి శక్తినైనా ధ్వంసం చేయగల అత్యాధునిక ఆయుధాలు తమ దగ్గర ఉన్నాయని రష్యా హెచ్చరించింది. యుద్ధం వస్తే..క్షణాల్లో క్షిపణులతో దాడి చేసి ప్రతిఘటించేందుకు కూడా సమయం ఇవ్వబోమన్న భ్రమల్లో అమెరికా రాజకీయ నాయకులున్నారని రష్యా ఎద్దేవా చేసింది." రష్యా ఓపిగ్గా ఉంది. సైనికశక్తితో ఇతరులను కవ్వించాలని అనుకోవడంలేదు. అయితే, ఉనికికే ముప్పు ఎదురైతే..అమెరికాసహా ఎలాంటి వ్యతిరేక శక్తులనైనా ధ్వంసం చేయగల సత్తా మాకుంది" అని రష్యా భద్రతామండలి కార్యదర్శి నికోలోయ్ పత్రుషేవ్ హెచ్చరించారు. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ(ఐఎఇఎ) అధిపతి రఫెల్ గ్రాసీ కలిశారు. జపోరిజియా అణు విద్యుత్ కేంద్రంలో నెలకొన్న ప్రమాదకర పరిస్థితిపై జెలెన్‌స్కీకి వివరించారు. ప్లాంటులో పరిస్థితి మెరుగుపడటంలేదని, ఆ ప్రాంతమంతా సైనికులతో ఉండటం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. ఇటీవల ఆ విద్యుత్ కేంద్రానికి పలుమార్లు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, డీజిల్ జనరేటర్లపై ఆధారపడాల్సి రావడాన్ని ప్రస్తావించారు. ఈవారంలో ప్లాంటును రఫెల్ గ్రాసీ సందర్శించనున్నారు. ప్రస్తుతం జపోరిజియా అణు విద్యుత్ కేంద్రం రష్యా సైన్యం ఆధీనంలో ఉందన్నది గమనార్హం.

# 68.34 కోట్లకుపెరిగిన వైరస్ కేసులు 68.27 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 28:** ప్రపంచదేశాలో కరోనా కేసులు ఇప్పటికీ పెరుగుతున్నాయి. వివిధ రకాల వేరియంట్లు వెలుగులోకి వస్తూ ప్రజలను మరింత ఆందోళనకు గురిచేస్తున్నాయి. మంగళవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.27 లక్షలమంది చనిపోయారు. మరో 40,096మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 24.76 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 20.29 లక్షలమందిచనిపోయారు. మరో 6451 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.33 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.43 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.20 లక్షలమందిచనిపోయారు. మరో 7307 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.58 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.40 లక్షలమంది చనిపోయారు. మరో 15,555 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,172 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.63 కోట్లమందికిపైగా కోలుకోగా మరో 5.21కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,646మంది చనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,70,083 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,606 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,28,243 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# సౌదీలో ఘోర రోడ్డు ప్రమాదం

## మక్కాకు వెళుతుండగా ఈ ఘోర ఘటన

## మంటల్లో 20 మంది మృతి, 30 మందికి గాయాలు

**రియాద్, మార్చి 28:** సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హజ్ యాత్రకు బయల్దేరిన భక్తుల బస్సు ఓ వంతెనను ఢీకొట్టింది. ఈ



దుర్ఘటనలో 20మంది చనిపోగా, మరో 30 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో మరికొందరి పరిస్థితి కూడా విషమంగానే ఉందని అక్కడి అధికారులు తెలిపారు. హజ్ యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు యెమెన్ సరిహద్దుల్లోని నైరుఇ ఆసిర్ ప్రావిన్స్ దగ్గర బ్రేకులు ఫెయిలవడంతో వంతెనను ఢీకొట్టింది. బస్సు వంతెనను ఢీకొట్టడంతో ఒక్కసారిగా బస్సులో మంటలు చెలరేగాయి. బస్సులోని ప్రయాణికులంతా ప్రాణభయంతో అరుపులు, కేకలు పెట్టారు. చూస్తుండగానే బస్సు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. లోపలున్న ప్రయాణికులు కొంతమంది చనిపోగా, కొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు ప్రయత్నించి గాయపడ్డారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందం స్పాట్‌కి చేరుకుంది. క్షతగాత్రుల్ని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించింది. చనిపోయిన వాళ్ల వివరాలను సేకరించి బంధువులకు అప్పగించింది. ప్రయాణికులంతా ఉమ్రా చేయడానికి మక్కాకు వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. రంజాన్ పవిత్ర మాసంలో ఇంతటి ప్రమాదం జరగడం, ప్రాణనష్టం సంభవించడంపై అధికారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# అణ్వాయుధాలు పెంచుతామని కిమ్ బెదరింపు!

**ప్యాంగ్యాంగ్, మార్చి 28:** ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరోసారి బెదిరింపులకు తెగబడ్డాడు. ఈ మేరకు కిమ్ మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తిని పెంచాలని, శక్తిమంతమైన ఆయుధాలను తయారు చేయాలని పిలుపునిచ్చాడు. గతంలో ఆయన మరిన్ని ఆయుధాలు పెంచుతానంటూ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు దాన్నే నిజం చేస్తూ కిమ్ ఇలా అణ్వాయుధ సంస్థ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే తన అణ్వాయుధాలను ఎప్పుడైనా ఎక్కడైనా ఉపయోగించడానికి రెడీగా ఉండాలని చెప్పారు. మరింత



ముందుచూపుతో అణు ఆయుధాలను తయారుచేసేలా అణు పదార్థాల ఉత్పత్తిని పెంచాలని ఆదేశించారు. మనం ఆయుధాలను దోషరహితంగా ముందుచూపుతో సిద్ధం చేస్తే శత్రువు మనకు భయపడతాడని అన్నారు. తద్వారా దేశ సార్వభౌమాధికారాన్ని, వ్యవస్థను, ప్రజలను రెచ్చగొట్టే సాహసం చేయలేదని చెప్పారు. గతేడాది ఉత్తరకొరియా తిరుగులేని శక్తిగా ప్రకటించుకుంది. ప్రస్తుతం మరిన్ని అణ్వాయుధాల ఉత్పత్తికి పిలుపునిచ్చి తన మాటను నిజం చేసుకుంది. అమెరికా, దక్షిణ కొరియా ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించాలని షెడ్యూల్ ఖరారు చేసుకున్న నేపథ్యంలోనే ఉత్తరకొరియా నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. కాగా, ఇటీవలే ఉత్తరకొరియా తన అణ్వాయుధాలను వైవిధ్యపరిచేలా సరికొత్తగా నీటి అడుగున అణుదాడి చేసే డ్రోన్ సంబంధిత పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. ఇది సముద్రంలో సునామీ సృష్టించి తీర ప్రాంతాలను తుడిచిపెట్టేలా చేయడం లేదా నౌక స్థావరాలను ముంచేయడం వంటి విధ్వంసాలను సృష్టిస్తుంది.

# సావర్కర్‌పై కాంగ్రెస్, శివసేన మధ్య రాజీ

## ఎన్సీపి అధినేత శరద్‌పవార్ సూచనతో..

**ముంబయి, మార్చి 28:** మహారాష్ట్రలోని మహా వికాస్ అఘాడీ(ఎంవిఎ)లో భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్ వర్గం) మధ్య హిందూ సిద్ధాంతకర్త సావర్కర్ అంశం విభేదాలకు కారణమైంది. "మా దేవుడైన సావర్కర్‌ను అవమానిస్తే సహించబోం" అంటూ మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్‌థాక్రే ఆగ్రహం వ్యక్తం చేశారు. సావర్కర్‌ను ఉద్దేశిస్తూ రాహుల్ చేసిన వ్యాఖ్యలపై ఉద్ధవ్ ఆ విధంగా



స్పందించారు. ప్రస్తుతం ఈ వివాదం సమసిపోయినట్లేనని తెలుస్తోంది. "మేం రాహుల్‌గాంధీతో మాట్లాడాం. మా పోరాటం మోడీతో..సావర్కర్‌తో కాదు" అని ఉద్ధవ్ వర్గం శివసేన నేత సంజయ్‌రౌత్ అన్నారు. దీనిపై ఉద్ధవ్‌కు రాహుల్ ఫోన్ చేశారని తెలిపారు. సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో మంచి విషయాలు చర్చించుకున్నాం. మా బంధం మెరుగ్గా ఉంది అని రౌత్ అన్నారు. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశం గురించి రౌత్ ప్రస్తావించారు. అంతకుముందు పార్లమెంట్‌లోని ఖర్గే చాంబర్‌లో జరిగిన ప్రతిపక్షాల సమావేశంలో ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్ కాంగ్రెస్ నేతలకు సావర్కర్ విషయంలో కొన్ని సూచనలు చేశారు. మహారాష్ట్రలో సావర్కర్‌ను ప్రజలు ఆరాధిస్తారని, ఆయన్ని విమర్శించడం వల్ల ప్రతిపక్షాల కూటమికి ప్రయోజనం ఉండదని పవార్ సూచించారు. సావర్కర్ ఆర్‌ఎస్‌ఎస్ సభ్యుడు కాదని కూడా పవార్ గుర్తు చేశారు. ప్రతిపక్షాలు పోరాడాల్సింది మోడీతో, బిజెపితోనేనని రాహుల్‌కు పవార్ సూచించినట్లు తెలుస్తోంది. ఖర్గే చాంబర్‌లో జరిగిన సమావేశానికి 17 పార్టీల సభ్యులు హాజరు కాగా, రాహుల్ వ్యాఖ్యల నేపథ్యంలో శివసేన ఉద్ధవ్ వర్గం నేతలు హాజరు కాలేదు. రాహుల్, సోనియా ఆ సమావేశంలో పాల్గొన్నారు.

# అగ్రదేశాల మధ్య అణు తూటాల రగడ

**వాషింగ్టన్, మార్చి 28:** ఉక్రెయిన్‌కు డిప్లీటెడ్ యురేనియంతో చేసిన తూటాలను సరఫరా చేస్తామన్న బ్రిటన్ ప్రకటన ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై రష్యా అధ్యక్షుడు పుతిన్ నిప్పులుచెరిగారు. ఉక్రెయిన్‌కు అణు పరికరాలను అందిస్తున్నారని ఆరోపించారు. బ్రిటన్ గనుక వీటిని ఉక్రెయిన్‌కు అందిస్తే



తమదైన శైలిలో స్పందిస్తానని హెచ్చరించారు. యురేనియం అని పేరున్నంత మాత్రాన అవి అణ్వస్త్రాలు కావని బ్రిటన్ స్పష్టం చేస్తోంది. అవి పూర్తిగా సంప్రదాయ ఆయుధాలేనని వాదిస్తోంది. అణుఇంధనం, ఆయుధాల తయారీకి ఉపయోగించే శుద్ధ యురేనియం తయారీలో ఉప ఉత్పత్తిగా డిప్లీటెడ్ యురేనియం వస్తుంది. ఇది శుద్ధ యురేనియం కన్నా చాలా తక్కువ శక్తిని కలిగి ఉంటుంది. అణుబాంబులో జరిగే విచ్ఛిత్తి ప్రక్రియను ఇది కలిగించలేదు. ఈ పదార్థం చాలా మందంతె, సీసం కన్నా దృఢంగా ఉంటుంది. ఈ లక్షణాల దృష్ట్యా దీన్ని శతఘ్ని, ట్యాంకు గుళ్ల తయారీలో వాడుతున్నారు. 1970 నుంచి అమెరికా డీయూతో కవచ ఛేదక తూటాలను తయారుచేయడం మొదలుపెట్టింది. ట్యాంక్ కవచాల తయారీలోనూ వాడుతోంది. ట్యాంక్ కిల్లర్‌గా పిలిచే ఎ10 విమానాలు ఈ తూటాలనే ప్రయోగిస్తున్నాయి. డీయూ ప్రధానంగా ఆల్ఫా రేణువులను వెలువరిస్తుంది. చర్మం గుండా చొచ్చుకెళ్లే అంత శక్తి వాటికి ఉండదు. అందువల్ల డీయూ చర్మానికి తగిలినా పెద్ద ప్రమాదంగా పరిగణించాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. కాలినగాయాలు, తీవ్ర రేడియోధార్మిక ప్రభావం వంటివి చాలా అరుదని పేర్కొన్నారు. అయితే ఈ పదార్థంలో రసాయన విషతుల్యత ఎక్కువ. అందువల్ల దాని విషయంలో జాగ్రత్తలు అవసరమని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ హెచ్చరిస్తోంది. రేడియోధార్మిక ముప్పుగా కన్నా విషతుల్య రసాయనంగా దీన్ని ఎక్కువగా ఈ సంస్థ పరిగణిస్తోంది. శరీరంలోకి ప్రవేశించే డీయు రేణువలు చాలా వరకు విసర్జితాల ద్వారా బయటకు వెళ్లిపోతాయి. కొన్ని మాత్రం రక్తంలో కలిసే అవకాశం ఉంది. ఫలితంగా మూత్రపిండాలు దెబ్బతినవచ్చు. డీయూ తూటాలను గ్లౌజులు ధరించి మాత్రమే తాకాలని నిపుణులు చెబుతున్నారు. డీయూ షెల్స్‌ను 1991, 2003లో జరిగిన గల్ఫ్ యుద్ధాల్లో, కొసావోలో ఉపయోగించారు. వీటివల్ల ఆయా ప్రాంతాల్లో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. 2003లో ఇరాక్‌పై అమెరికా సాగించిన యుద్ధంలో దాదాపు 10 వేల రౌండ్ల డీయూ తూటాలు వాడినట్లు కథనాలు వచ్చాయి. జనావాసాల వద్ద కూడా వీటిని ప్రయోగించినట్లు తెలిపాయి. ఇరాక్‌లోని 300 ప్రదేశాల్లో డీయూ తూటాల అవశేషాలను గుర్తించారు. వీటిని శుభ్రం చేయడానికి అప్పట్లోనే కనీసం 30 మిలియన్ డాలర్లు అవుతుందని అంచనా వేశారు. డీయూ ఆయుధాల్లో చాలా వరకు అవెకా ఆయుధాల్లో చాలా వరకు అమెరికా ప్రయోగించగా మిగిలినవి సంకీర్ణ సేనలు వాడినట్లు భావిస్తున్నారు. ఇరాక్ యుద్ధంలో అమెరికా 300 టన్నుల డీయూ వాడినట్లు రష్యా అధికారులు ఆరోపించారు. దీనివల్ల ఇరాక్‌లోని ఫలూజా నగరంలో హిరోషిమా, నాగసాకీని మించిన స్థాయిలో రేడియేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ నగరం రెండో చెర్నోబిల్‌గా మారిందన్నారు. మరోవైపు తాము ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక ఆరోగ్య సమస్యలకు డీయూ ఆయుధాలే కారణమా అని అమెరికాలో పలువురు మాజీ సైనికులు సందేహాలు లేవనెత్తుతున్నారు. ఇరాక్, కొసావోలో క్యాన్సర్ కేసులు బాగా పెరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.




# పక్కా ప్రణాళిక రచించి..మ్యాపుతో వచ్చి అమెరికాలో మరోసారి కాల్పులు, ఆరుగురు మృతి

**నాష్‌విల్, మార్చి 28:** అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి కాల్పులు కలకలం సృష్టించాయి. టెన్నిస్సే రాష్ట్రంలోని నాష్‌విల్‌లోని ఓ మిషినరీ పాఠశాలలో సోమవారం జరిగిన కాల్పుల్లో ముగ్గురు పిల్లలు సహా ఆరురుగు ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటనలో నిందితురాలు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ కాల్పులకు తెగబడేందుకు ఆ వ్యక్తి ముందుగానే సిద్ధమైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తి పేరు ఆడ్రే హాలే(28) అని పోలీసులు గుర్తించారు. ఆ వ్యక్తి లింగమార్పిడి చికిత్స చేయించుకున్నట్లు తెలుస్తోంది. దాంతో పోలీసులు హాలేని 'ఆమె' అని సంబోధిస్తుండగా, లింక్డిన్ ప్రొఫైల్ మాత్రం పురుషుడిగా సూచిస్తోంది. ఇది ఆకస్మికంగా జరిగిన షూటింగ్ కాదని పోలీసులు వెల్లడించారు. భారీస్థాయిలో కాల్పులకు ప్రణాళిక రచించినట్లు ఆ వ్యక్తి వద్ద లభించిన మెనిఫెస్టో, మ్యాప్‌ను బట్టి తెలుస్తోందన్నారు. తన ప్రణాళికలో పాఠశాల ఒకటని, ఇంకా పలు ప్రాంతాల్లో కాల్పులు జరపాలనుకున్నట్లు చెప్పారు. ఒకపక్కగా ఉన్న ప్రవేశ ద్వారం నుంచి పాఠశాలలోకి ప్రవేశించి, కాల్పులు జరుపుతూ భవనంలోకి వెళ్లినట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1569 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,07,525

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1569 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,07,525కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో 4,41,65,703 మంది కోలుకోగా 10,981 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

# వడదెబ్బతో విద్యార్థి మృతి - రూ.115 కోట్లు పరిహారం చెల్లించిన యాజమాన్యం

**వాషింగ్టన్, మార్చి 28:** వడదెబ్బ తగిలి దాహంతో ఉన్న విద్యార్థికి గుక్కెడు నీళ్లు ఇవ్వడానికి యూనివర్సిటీ యాజమాన్యం నిరాకరించింది. దప్పిక తీర్చుకోవడం కోసం నీళ్లు అందించమని ప్రాధేయపడిని ఒక్క చుక్క కూడా అందించలేదు. దీంతో విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. తమ కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమంటూ బాధిత కుటుంబం భారీ నష్టపరిహారం కోరింది. వివరాల్లోకి వెళితే అమెరికాలోని కెంటకీ యూనివర్సిటీలో 2020లో రెజ్లింగ్‌కు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి బ్రేస్ అనే 20 యేళ్ల యువకుడు పాల్గొన్నాడు. రెజ్లింగ్ శిక్షణలో వడదెబ్బకు గురైన బ్రేస్ అస్వస్థతకు గురయ్యాడు. దాహం తీర్చుకోవడం కోసం నీళ్లు అడిగితే అక్కడున్న కోచ్‌లు నిరాకరించారు. ఇదంతా శిక్షణలో భాగమని, బ్రేస్‌కు మరెవ్వరూ నీళ్లివ్వద్దంటూ కోచ్‌లు అడ్డుకున్నారు. డీహైడ్రేషన్‌కు గురైన బ్రేస్ మరణించాడు. కుమారుడి మరణానికి యూనివర్సిటీ యాజమాన్యమే కారణమని, తమ కుమారుడి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే మృతి చెందాడంటూ కుటుంబసభ్యులు కోర్టులో దావా వేశారు. దీంతో సదరు యూనివర్సిటీ 14 మిలియన్ డాలర్ల పరిహారం చెల్లించేందుకు అంగీకరించింది. అంటే భారత్ కరెన్సీలో రూ.115 కోట్లు.

# కుప్పంలో 715 కోట్లతో రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

**- యామిగానిపల్లి.. మాదనపల్లి వద్ద 1టిఎంసిల నీళ్ల స్టోరేజ్**

**- 838 ఎకరాల భూసేకరణకు హెచ్ఎన్ఎస్ఎస్ అధికారుల అంచనా !!**

**కుప్పం మార్చి 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే చిట్టచివరి నియోజకవర్గమైన కుప్పంలో అధిక భాగం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న విషయం విదితమే. ఇక్కడ ఎలాంటి శాశ్వత జలవనరులు లేవు. కర్ణాటక మీదుగా కుప్పం నుంచి తమిళనాడు దాకా ప్రవహించే పాలారు నది కేవలం ఎగువన ఉన్న కర్ణాటక ప్రాంతంలో కురిసే వర్షాలపై ఆధారపడి ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో కుప్పం ప్రాంతంలో శాశ్వతంగా సాగు,తాగునీటి అవసరాలకు తీర్చేందుకు గత ప్రభుత్వ హయాంలో సుమారు 463కోట్లతో హంద్రీ-నీవా కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు దాదాపు 75శాతంకు పైగా చేపట్టారు. అయితే ఈ పనులు అసంపూర్తిగా ఉన్న నేపథ్యంలో ఇటీవలే కొత్తగా సుమారు 60కోట్ల అంచనా వ్యయంతో మరలా పనులు పున:ప్రారంభించారు. కాగా హంద్రీ-నీవా కాలువలకు చేరే కృష్ణాజలాలను కుప్పం ప్రాంతంలో సాగు,తాగునీటి అవసరాల కోసం నిల్వ ఉండేందుకు రాష్ట్ర అటవీ,గనులశాఖ మంత్రి డా|| పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో ప్రస్తుతం హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ఉన్నతాధికారులు కుప్పం ప్రాంతంలో రెండు రిజర్వాయర్లను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఈ రిజర్వాయర్ల నిర్మాణంకు ప్రభుత్వం అనుమతి ఇస్తే వాటిని నిర్మించితే కుప్పం ప్రాంత ప్రజలకు నీటి కష్టాలు తీరుతాయనడంలో సందేహం లేదు. కుప్పం నియోజకవర్గంలోని గుడుపల్లె మండలం యామిగానిపల్లి వద్ద 0.71 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మాణంకు ప్రతిపాదనలు రూపొందించారు. ఇక్కడ సుమారు 498 ఎకరాల మేర భూసేకరణ చేయాల్సి ఉంటుందని అంచనా వేశారు. అలాగే శాంతిపురం మండలం మాదనపల్లి వద్ద 0.354టిఎంల నీటి నిల్వ సామర్థ్యంతో మరో రిజర్వాయర్ నిర్మాణంకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇక్కడ సుమారు 340 ఎకరాల దాకా భూసేకరణ చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించారు. కాగా రెండు చోట్ల రిజర్వాయర్ల నిర్మాణంకు సుమారు 715కోట్ల రూపాయలతో అంచనాలను సిద్ధం చేశారు. ఈ అంచనాలను రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు పంపించారు. కాగా కుప్పం బ్రాంచ్ కెనాల్ కాలువ పెద్దపంజాణి మండలం అప్పినపల్లి నుంచి మొదలై 143కి.మీ.ల మేర కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం చెరువు వరకు కొనసాగుతుంది. ఈ హంద్రీ-నీవా కాలువల ద్వారా వచ్చే నీటినే యామిగానిపల్లి, మాదనపల్లి రిజర్వాయర్ల వద్ద నిల్వ ఉంచి రైతులకు, ప్రజలకు సాగు, తాగునీటి అవసరాలకు తీర్చేలా ప్రతిపాదనలు ప్రభుత్వం వద్దకు చేరాయి. ఈ రిజర్వాయర్ల నిర్మాణంపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.



# తామరలు, ఎర్రగన్నేరు, సన్నజాజులతో దుర్గమ్మకు పుష్పార్చనలు



**- పుష్పార్చన, చండీహోమాల్లో పాల్గొన్న దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు**

**ఇంద్ర కీలాద్రి, మార్చి 27, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో సోమవారం వసంత నవరాత్రుల్లో ఏడవ రోజు సందర్భంగా చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి స్వామివార్ల మందిరం ఎదురుగా శ్రీశ్రీశ్రీ అమ్మవారికి కాగడా మల్లెలు, జాజులు మరియు మరువములతో అమ్మవారికి ప్రత్యేక పుష్పార్చనలు ఆలయ వైదిక సిబ్బంది ఆధ్వర్యములో శాస్త్రోక్తముగా అర్చకస్వాములు నిర్వహించారు. ఈ పుష్పార్చన, ఛండీహోమం మరియు ఆలయంలోని నిర్వహించే ఇతర పూజాధికాల్లో దేవదాయ శాఖ మంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి దంపతులు స్వయముగా పాల్గొన్నారు. వీరితో పాటు ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు మరియు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీకృష్ణ, చింకా శ్రీనివాస్ ఈ విశేష పుష్పార్చనలో పాల్గొన్నారు.

**అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా దంపతులు రాగా ఆలయ పాలక మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలక మండలి సభ్యులు నంబూరి రవి, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్, ఈవోలు ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.



గవర్నర్‌తో సమాచార శాఖ(ఆర్‌టిఐ) చీఫ్ కమీషనర్ ఆర్ మహబూబ్ బాషా ,ఇతరసభ్యులు

# గవర్నర్‌ను కలిసిన సమాచార శాఖ చీఫ్ కమిషనర్ ఆర్ మహబూబ్ బాషా

**విజయవాడ,మార్చ28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను రాష్ట్ర సమాచారశాఖ(ఆర్‌టిఐ) చీఫ్ కమీషనర్ఆర్ మహబూబ్ బాషా,సభ్యులు మంగళవారం విజయవాడ రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఏపీ సమాచార శాఖ నిర్వహిస్తున్న గురుతర బాధ్యతను ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆర్ మహబూబ్ బాషా గవర్నర్‌కు వివరించారు.ఆర్‌టిఐ యాక్ట్ పరంగా ఆయా అంశాల్లో తీసుకుంటున్న చర్యలను వివరించారు.ఆయనను పుష్పగుచ్ఛమందించి,చిరు సత్కారం చేసారు.సమాచారశాఖ కమీషనర్ కట్టా జనార్ధనరావు,ఐలాపురం రాజా,ఆర్.శ్రీనివాసరావు, యు.హరిప్రసాద్‌రెడ్డి, కె.చెన్నారెడ్డి,.పి.శ్యామూల్ జోనాథన్,లా సెక్రటరీ జి.శ్రీనివాసులు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# మేం వెళ్తున్నాం..

**- కలకలం రేపిన భార్యాభర్తల సెల్ఫీ వీడియో - ఆర్థిక ఇబ్బందులు తాళలేక తనువులు చాలిస్తామంటూ వెల్లడి - కొడుకు, కూతుర్లను చూసుకోవాలంటూ బంధువులకు వినతి - గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులు**

**(విశాఖ క్రైమ్‌గ్రాజువాక (ప్రభాతవార్త)** ఆర్థిక ఇబ్బందులు భరించలేక భార్యాభర్తలు సెల్ఫీవీడియో తీసుకొని గుండెలదిరేలా ఏడ్చారు.. బంధువులను తమ పిల్లల బాగోగును అప్పగిస్తూ కన్నీటి సంద్రంలో మునిగారు. భార్యాభర్తలిద్దరూ ఆత్మహత్యకై సిద్దమౌతు మేం వెళ్తున్నామంటూ తీసుకొన్న సెల్ఫీ వీడియో విశాఖలో కలకలం రేపింది. హృదయవిదారకమైన ఆ వీడియో చూసిన ప్రతీ ఒక్కరూ కన్నీరు పెట్టుకొన్నారు. గాజువాక వడ్లపూడి తిరుమల నగర్‌లో చిత్రాడ వరప్రసాద్(47), భార్యమీరా (41) కుమారుడు కృష్ణసాయితేజ (19)తో నివాసం ఉంటుండగా, కూతురు లక్ష్మీకి వివాహం జరిగింది. కాగా వరప్రసాద్ స్టీల్ ప్లాంట్‌లో ఉద్యోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులతో భార్య భర్తలిద్దరూ ఇబ్బందులు నేపథ్యంలో మానసికంగా కృంగిపోతూ వచ్చారు. ఈ నేపథ్యంలో ఉన్నటుండి చిత్రాడ వరప్రసాద్ భార్య మీరాతో కలిసి సెల్ఫీ వీడియో తీసి బంధువులకు, కుటుంబ సభ్యులకు పంపించారు. ఆర్థిక ఇబ్బందులు వల్ల ఆత్మహత్య చేసుకుంటామని సెల్ఫీ వీడియో తీసి మొబైల్ స్విచ్ ఆఫ్ చేశారు. విషయం తెలుసుకున్నారు కుమారుడు సాయితేజ దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

**ఏలేరు కాలువ వద్ద బ్యాగు, దుస్తులు, చెప్పులు లభ్యం:** భార్యాభర్తల సూసైడ్ సెల్ఫీ వీడియో నేపథ్యంలో అటు బంధువులు, ఇటు పోలీసులు వారి ఆచూకీ



కనిపెట్టడానికి అన్నిచోట్ల గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి జిల్లాలోని ఏలేరు కాలువ వద్ద దంపతుల బ్యాగు, దుస్తులు, చెప్పులు లభ్యమయ్యాయి. దీంతో పోలీసులు భార్యాభర్తల కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉండగా ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకొంటామని సెల్ఫీ వీడియో తీసుకొన్న భార్యాభర్తలు ఎక్కడికైనా వెళ్లి ఉండవచ్చనే అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# వేమూరి బలరామ్‌కు ప్రతిష్టాత్మక లక్ష్మీనారాయణజైనీ జాతీయ సాహిత్యపురస్కారం

**- రూ.లక్ష నగదు పురస్కారం, జ్ఞాపిక**

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత నవలా రచయిత, చలనచిత్రదర్శక,నిర్మాత జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అధినేత ప్రభాకర్ జైనీ ప్రతిష్టాత్మకంగా తన తండ్రి పేరిట లక్ష్మీనారాయణ జైనీ పేరిట ఇచ్చే సాహిత్యపురం ఈ ఏడాది ప్రఖ్యాత సంపాదకులు వేమూరి బలరామ్ రచించిన స్వాతి చినుకులు గ్రంథానికి లభించింది.ఈ అవార్డు కింద రూ.లక్షనగదు, విలువైన జ్ఞాపికను అందజేస్తారు. విజయవాడలోని హోటల్ ఐలాపురం సభా ప్రాంగణంలో జరుగుతుంది.చలనచిత్ర ప్రముఖులు,ప్రభుత్వ అధికారులు హాజరవుతారని జైనీ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ పురస్కార కమిటి కన్వీనరు కలిమిశ్రీ తెలిపారు.ఇదే వేదికపై నుంచి బలరామ్ జీవితంపై అతడే ఒక సైన్యం బయోఫిక్ చిత్రం ప్రభాకర్ జైనీ ధర్శకత్వంలో చిత్రీకరణను ప్రారంభిస్తారు..విజయలక్ష్మిజైనీ ఈ చిత్రానికి నిర్యాతగా వ్యవహరిస్తారు.

# పెన్షన్లు చెల్లింపుల్లో జాప్యాన్ని నివారించండి విశ్రాంత ఉద్యోగుల సంఘం

**తిరుపతి (విద్య), మార్చి 28, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఏజీ ఆఫీస్ అమరావతి వారు పెన్షన్ అధాలత్ పేరుతో తిరుపతి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగినటువంటి పెన్షన్ అధాలత్ మొక్కుబడి కార్యక్రమంగా మిగిలిపోయిందని ఆర్జెయుపి రాష్ట్ర అధ్యక్షులు గోపాల్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ వారి సమావేశం కార్యాలయంలో జరిగిన పెన్షన్ అధాలత్ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 35 సంవత్సరాల ప్రభుత్వ యంత్రాంగంలో మమైకమే చిత్తశుద్ధితో పని చేసే రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్లు, పెన్షన్ బెనిఫిట్స్ చెల్లింపుల్లో చివర ఏమైనా జాప్యం జరుగుతున్నదని ఏజీ అధికారులు పంపించిన ఖజానా అధికారులు సత్వరమే పరిష్కారం చేయటం లేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదీనంలో 2022 పిఆర్సి రివైజ్డ్ ఫిక్సేషన్ కోసం, కమ్యూటేసిన్ కోసమే పంపించిన పెన్షనర్ల యొక్క పెన్షన్ ప్రపోజల్స్ మూడు నెలలైనా ఏజీ ఆఫీస్ నుండి రావటం లేదు. వివరాల కోసం వారు ఇచ్చినటువంటి టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసిన సమాధానం చెప్పే వాళ్లు లేరు. చట్టం ప్రకారం పెన్షనరు పెన్షన్ కోసం దరఖాస్తు చేసినటువంటి 45 రోజుల్లో అతనికి పెన్షన్ చేరాలి ఈ రూల్స్ ఏమీ పాటించకనే వేలాది పెన్షనర్లు పెన్షన్ ప్రపోజల్స్ పంపిన ఏజీ ఆఫీస్ నుండి పెన్షన్ మంజూరు అయినట్టు రావడంలో జరుగుతున్న ఆలస్యం పైన విచారం వ్యక్తం చేసారు. 2022 పిఆర్సి పరిధిలో వస్తున్న 2018 జూలై మరియు 2021 డిసెంబర్ మధ్యకాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులు ఉపాధ్యాయులు నూతన వేతనాలు ప్రకారం వారికి రావాల్సిన అర్జిత సెలవులు, అర్ధ జీతం సెలవులు కొత్త వేతనాలు ప్రకారం లక్షలాది రూపాయిలు రావాల్సి ఉందని దానిపైన ఎలాంటి స్పందన లేకుండా ట్రెజరీ అధికారులు ఉన్నారని దీనికి సంబంధించిన ఉత్తర్వులని ప్రభుత్వం వారు వెంటనే విడుదల చేయాలని గోపాల్ కోరారు.



విశ్రాంతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జయరామ నాయుడును శాలువ కప్పి సన్మానిస్తున్న దృశ్యం

# గ్రానైట్ తవ్వకాలపై స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

**విజయవాడ. మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:**గ్రానైట్ తవ్వకాలపై హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసింది.ఇదే కేసులో ఏపీ వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ,ఎంపీ అవినాష్‌రెడ్డి బంధువులు ప్రతాప్‌రెడ్డి,శ్వేతారెడ్డి, జీవీ దినేష్‌రెడ్డి,శివపార్వతికి నోటీసులు పంపించింబది.ఈ కేసులో కౌంటర్లు దాఖలు చేయాలని మంత్రి విడదల రజని,ఇతరులను ఏపీ హైకోర్టు ఆదేశించింది.చిలకలూరిపేట మండలంలోని మురికిపాడులో 21.50 ఎకరాల స్దలంలో తమకు తెలియకుండా గ్రానైట్ తవ్వకాలకు ఎన్‌వోసీ ఇవ్వడంపై హైకోర్టులో ఆ ప్రాంత రైతులు పిటిషన్ దాఖలు చేసారు.ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన భూముల్లో డికె పట్టాలు రద్దు చేయకుండా తవ్వకాలు జరిపారని అభియోగించారు.పిటిషనర్ తరపున న్యాయవాది వివి లక్ష్మీనారాయణ వాదనలు విన్పించారు. ఈ వాదనలు విన్న న్యాయస్దానం గ్రానైట్ తవ్వకాలపై స్టేటస్ కో విధించింది. ఎన్‌వోసీ ఇచ్చిన తహసీలాద్ధర్‌తో సహా పలువురికి నోటీసులు పంపింది.

# హస్తినకు వెళ్లే యోచనలో సిఎం జగన్

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఈ నెలలో మరో పరా యయం దేశ రాజదాని ఢిల్లీ(హస్తిన)కు వెళ్ళనున్నట్లు సమాచారం. ప్రస్తుతం సీఎం జగన: విశాఖలో జీ20 వర్కింగ్ గ్రూప్ తొలి సమావేశానికి హాజరయ్యారు వివిధ అంశాలపై ఈ సమావేశంలో జీ20 దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.వారికి ఏపీ ప్రభుత్వ విందు ఏర్పాటు చేసింది.ఈ సమావేశంలో సీఎం జగన్మోహనరెడ్డిడ పాల్గొన్నారు.జీ 20 దేశాల ప్రతినిధులతోను సీఎం జగన్ ముఖాముః మాట్లాడారు.ఈ సమావేశంలో ఉండగా సీఎం జగన్ ఢిల్లీ పర్యటన ఈ నెల మరో పర్యాయం ఖరారైనట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది.ఈ నెల 29నే ఢిల్లీ వెళ్తారనే సమాచారం బయటకు వచ్చినా దీనిపై సీఎంవో స్పష్టత ఇవ్వలేదు.సీఎం జగన్ 31వ తేదిలోపు ఢిల్లీ వెళ్ళి మళ్ళీ ప్రధానిని కలిసే అవకాశం ఉందంటున్నారు.సీఎం జగన్ ఈ నెల15నే ప్రధాని నరేంద్రమోడీని, హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు.

# జగన్ వద్ద రెండు బటన్‌లు - ఒక బటన్ ద్వారా ప్రజలకు 10 రూపాయలు వేసి, బల్లకింద ఉన్న రెండో బటన్‌తో 100 రూపాయలను లాగేస్తున్నారు

## యాదవుల మాటా మంతిలో నారా లోకేష్

**సోమందేపల్లి, మార్చి 28 ప్రభాతవార్త** యువగళం పాదయాత్రలో భాగంగా సోమందేపల్లి మండల కేంద్రానికి మంగళవారం సాయంత్రం నారా లోకేష్ అరంగేట్రం చేశారు. ఈ సందర్భంగా వెలగమాకులపల్లి క్రాస్ వద్ద ఆయనకు టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కియా అనుబంధ పరిశ్రమల వద్ద ప్రజలకు అభివాదం చేస్తూ ఆయన ముందుకు వెళ్లారు. గుడిపల్లి ఆర్చ్ వద్ద స్థానికులతో మాటా మంతి కలుపుతూ త్వరలోనే రామన్న రాజ్యం వస్తుందని ప్రజల కష్ట సుఖాలు తీరుస్తామని హామీ ఇస్తూ ముందుకు సాగారు. అనంతరం నల్లగొండ్రాయుని పల్లి వద్ద యాదవులతో ప్రత్యేక సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిల అభ్యున్నతికి కట్టుబడిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. జగన్‌రెడ్డి దగ్గర రెండు బటన్‌లు ఉన్నాయని, ఒక బటన్ ద్వారా ప్రజలకు 10 రూపాయలు వేసి, బల్లకింద ఉన్న రెండో బటన్‌తో 100 రూపాయలను లాగేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ నాలుగు సంవత్సరాల్లో ఏపికి ఏం చేశావ్.. ఏం తెచ్చావ్.. ఏం సాధించావో ఆచరణలో చూపాలన్నారు. బూతులుమాట్లాడటానికే మీ పార్టీ నాయకులను గొప్పొల్లుగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. పెనుకొండలో ఓ మాజీ మంత్రి గతంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి అంట ఏం అభివృద్ధి చేశావని నేను ప్రశ్నిస్తే ఆయన రెండు బూతులు తిడతాడు. రోడ్లు వేశావా అని అడిగితే మరో రెండు బూతులు తిడతాడు.. ఈ నాలుగేళ్లలో ఏంచేశావయ్యా.. అని అడిగితే మరోనాలుగు బూతులు తిడతాడు. గతంలో యాదవులకు టిడిపి పార్టీ అన్ని విధాలా సహకరించిందని చట్ట సభల్లో అవకాశాలు కల్పించారని, భవిష్యత్తులో యాదవులకు ప్రత్యేక పీట వేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యాదవులు మాజీ ఎమ్మెల్సీ మడకశిర తిప్పేస్వామి ఆధ్వర్యంలో వందలాది మంది మెమోరాండంను అందించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 20వేల నుంచి 40-45 వేల వరకు యాదవులు ఉన్నారని, ప్రతి జిల్లాలో ఒక ఎంపి, రెండు ఎమ్మెల్యే స్థానాలు యాదవులకు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని తప్పకుండా మీ వినతులను పరిశీలిస్తామని అదే రీతిలో యాదవులకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర స్థాయి నాయకులు జిట్టా రామ్మోహన్, వెంకటేషులు, నాగేశ్వర్‌రావు, మహేష్ యాదవ్, ప్రభాకర్‌యాదవ్, శ్రీరాములుతోపాటు వందలాది మంది యాదవులు ఉన్నారు.



వెలగమాకులపల్లి వద్ద కియా అనుబంధ పరిశ్రముల వద్ద అభివాదం చేస్తున్న నారా లోకేష్

# స్త్రీమూర్తిగా భువిపై అవతరించిన విశ్వజనని జిల్లెళ్లమూడి అమ్మ

**- గెంటేల వెంకటరమణ**

**- వైభవంగా ప్రారంభమైన జిల్లెళ్ళమూడి అమ్మ శతజయంతి ఉత్సవాలు**



**జగ్గయ్యపేట, మార్చి 28, ప్రభాతవార్త :**ఆధ్యాత్మికతలోని మాధుర్యాన్ని బిడ్డల ఆకలి తీర్చే తల్లిగా, అతి సులువైన తేలికపాటి మాటలతో తత్వబోధ చేసే విశ్వజనని జిల్లెళ్ళమూడి అమ్మ స్త్రీమూర్తిగా భువిపై అవతరించిన బ్రహ్మజ్ఞాని అని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత గెంటేల వెంకటరమణ అన్నారు. విశ్వజనని జిల్లెళ్ళమూడి అమ్మవారి (బ్రహ్మాండం అనసూయాదేవి) శతజయంతోత్సవాలు బాపట్ల జిల్లా జిల్లెళ్ళమూడిలో మంగళవారం శ్రీవిశ్వజనని పరిషత్ ట్రస్టు ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో విశిష్ట అతిధిగా తత్వదర్శి, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్ భక్తబృందం పెద్దసంఖ్యలో వేకువఝామునే జిల్లెళ్ళమూడి చేరుకుని వేడుకల్లో భాగస్వాములయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో శతజయంతోత్సవాలు ప్రారంభం కాగా విశ్రాంత స్టేట్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎల్‌వి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో వెంకటరమణ ప్రసంగించారు. స్త్రీమూర్తిగా భువిపై అవతరించిన విశ్వజనని జిల్లెళ్ళమూడి అమ్మ అంటూ కీర్తించారు. నాటి కాలంలో సమాజంలో వేళ్ళూనుకున్న మూఢాచారాలను, చాదస్తాలను వ్యతిరేకిస్తూ ప్రేమ మూర్తిగా అందరి హృదయాలలో అమ్మగా నిలిచిపోయారన్నారు. విశ్వమంతటా వ్యాపించిన మహా చైతన్యమే ప్రతి ఒక్కరిని నడిపిస్తుందని, అన్ని నేనులు నేనైన నేను అంటూ నేను అనే పరమతత్వాన్ని భక్తులకు అందించారన్నారు.

విధి వర్షం లాంటిది అంటూ అది కొందరికి సంతోషాన్ని, మరికొందరికి దుఃఖాన్ని ఇస్తుందని, పొంగు క్రుంగు అనే వాటిని ఏవిధంగా స్వీకరించాలో విశదపర్చిన బ్రహ్మజ్ఞానిగా అమ్మ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందించిన జ్ఞానంతో తరించిన వారు అసంఖ్యాకులుగా ఉన్నారని శ్లాఘించారు. తిధులు, నక్షత్రాలు విధిని మార్చలేవని, పెట్టింది ముహూర్తం కాదని, జరిగింది ముహూర్తమని అమ్మచేసిన బోధ ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. సభాధ్యక్షులు ఎల్‌వి ప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ వరకు థర్డ్‌క్లాస్‌లో పాస్ అయిన తాను అమ్మ అనుగ్రహంతో సివిల్ సర్వీస్‌లోకి ప్రవేశించానని అన్నారు. సివిల్స్‌లో 17వ ర్యాంక్ సాధించటంలో కూడా అమ్మవారి ఆశీస్సులున్నాయని, తనను ఎన్నోవిధాలుగా అమ్మ ఆదుకోబట్టే తాను నేడు ఈస్థితిలోవున్నానంటూ అమ్మతో తనకుగల అనుబంధాన్ని సభలో వ్యక్తపర్చారు.

# జగ్గయ్యపేట బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా మన్నె శ్రీనివాసరావు నియామకం

**జగ్గయ్యపేట, మార్చి 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కన్వీనర్‌గా మన్నె శ్రీనివాసరావు నియామకయ్యారు. వత్సవాయి మండలం మంగొల్లు గ్రామానికి చెందిన శ్రీనివాసరావు జిల్లా, రాష్ట్ర పార్టీ బాధ్యతలను నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చెయ్యటంలో అవిశ్రాంతంగా కృషిచేశారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు రాష్ట్ర కార్యాలయం నుండి శ్రీనివాసరావును నియమిస్తూ ఆదేశాలు జారీచేశారు. రాష్ట్రభారతీయ జనతాపార్టీ రాష్ట్రీయ సదస్యతా అభియాన్ సభ్యునిగా ప్రస్తుతం కొనసాగుతున్న శ్రీనివాసరావు తనపై విశ్వాసంతో బాధ్యతలు అప్పగించిన వీర్రాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ తన వంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తానని పేర్కొన్నారు.

# నలుగురికి జైలుశిక్ష విధించిన మేజిస్ట్రేట్

**- త్రీటౌన్ పోలీసులను అభినందించిన డీయస్పీ, ఎస్పీ**



**ఆదోనిటౌన్, మార్చి28, ప్రభాతవార్త ;** పట్టణంలోని త్రీటౌన్‌లో గత నెల 9వ తేదీన షికారీ గ్యాంగ్‌లో నలుగురిని అరెస్టు చేసిన విషయం విధితమే. ఫస్ట్‌క్లాస్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ నలుగురికి జైలుశిక్ష విధించారని త్రీటౌన్ సీఐ శ్రీరామ్ మంగళవారం విలేకరులకు తెలిపారు. వారిలో ఏ1 ముద్దాయి షషకారీ ప్రేమేష్, ఏ2 షషకారీ వర్షంలకు మూడు సంవత్సరాల జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా విధించారని చెప్పపరు. వీరిద్దరూ దారిలో దోపిడీ, దొంగతనం, బెదిరించడం, ఎదురు తిరిగితే పొడవడం, గాయపరచడం కేసులో శిక్ష పడినట్లు తెలిపారు. మరొక కేసులో ఏ1 షికారీ ప్రేమేష్, ఏ2 షికారి వర్షం, ఏ3 వర్నానాయక్, ఏ4 శ్రీనాయక్ ముద్దాయిలకు ఒక సంవత్సరం ఆరు నెలల జైలుశిక్షతో పాటు రూ.10 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ నలుగురు బైకులను దొంగతనం చేసినందుకు 2వ కేసులో ఫస్ట్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముద్దాయిలకు జైలుశిక్ష, జరిమానా విధించాడన్నారు. గత నెలలో లారీ డ్రైవర్, క్లీనర్‌పై దాడి చేసిన కేసులో ఇంత పెద్ద నేరగాళ్లను పట్టుకొని, ఈ కేసులో కేవలం నెలన్నర వ్యవధిలోనే కేసును చేధించి వారి వద్ద నుంచి 14 బైకులు, 60 స్మార్ట్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటి విలువ రూ.24,15,600 ఉందని, అలాగే వారి వద్ద 10 ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకుని, గత నెల 9వ తేదీన ముద్దాయిలను జైలుకు పంపించడం జరిగిందన్నారు. ముద్దాయిలకు శిక్షపడే విధంగా సాక్షులను త్వరితగతిన హాజరుపరిచి సరైన ఆధారాలు కోర్టుకు అందజేసిన త్రీటౌన్ సీఐ శ్రీరామ్, సిబ్బందిని జిల్లా ఎస్పీ సిద్దార్ధ కౌశల్, డీయస్పీ వినోద్‌కుమార్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి దొంగతనాలు, దోపిడీలు చేసే దొంగలకు నేరాలకు పాల్పడకుండా ఇలా కోర్టు ద్వారా శిక్షపడేలా చేయడం వల్ల దొంగతనాల, దోపిడీలు జరగడానికి ఆస్కారం ఉండదని ప్రజలు, బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రధాని మోడీకి చంద్రబాబు లేఖ

విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి: ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన పేరుతో ప్రత్యేకంగా రూ.100 నాణెం విడుదల చేసే అంశంపై ధన్యవాదాలు తెలుపుతూ ప్రధాని నరేంద్రమోడీకి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడునారా లేఖ రాసారు.శతజయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం విడుదల చేయడంపై టీడీపీ పొలిట్ బ్యూరో మీకు ధర్యవాదాలు తెలిపింది, నాణెం విడుదల విషయంలో చొరవ తీసుకున్న కేంద్రానికి,మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని లేఖలో ప్రధానికి చంద్రబాబు తెలిపారు.నేడు హైదారాబాద్‌లోని ఎన్టీఆర్ భవనంలో నిర్వహించిన పొలిట్ బ్యూరో సమావేశం మీ నిర్ణయాన్ని స్వాగతించింది.నాణేన్ని విడుదల చేయడానికి 2023 మార్చి 20న గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు మీ నాయకత్వంలోని భారత ప్రభుత్వానికి ధన్యవాదాలను పొలిట్ బ్యూరో తెలిపిందని చంద్రబాబు తన లేఖలో మోడీకి వివరించారు.తెలుగు ప్రజల తరపున, వ్యక్తిగతంగా తన తరుపున మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని లేఖలో వివరించారు.మాజీ కేంద్రమంత్రి,బిజెపి జాతీయ కార్యదర్శి దగ్గుబాటి పురంరేశ్వరి ప్రధానితో నేరుగా సంప్రదించి ఎన్టీఆర్ నాణెం విడుదలకు కీలక ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే!

# ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించాలన్నది మా ఉద్దేశం: సిఎం జగన్

**ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి**

**విశాఖపట్నం, మార్చి 28,ప్రభాతవార్త** జి-20 రెండో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వర్కింగ్ గ్రూప్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన సిఎం విశాఖలో మీరు గడిపిన సమయం మీకు మధురానుభూతిని మిగులుస్తుందని భావిస్తున్నాని అతిధులనుద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.ప్రతి ఒక్కరికి ఇల్లుకల్పించాలన్నది మా ఉద్దేశ్యం. మేం అధికారంలోకి వచ్చాక...30 లక్షల మందికి ఇళ్ళపట్టాలు ఇచ్చామన్నారు. 22 లక్షల ఇల్లు కడుతున్నామని, ఈ ఇళ్ళకు కనీసం మౌళిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం ముమ్మరంగా చర్యలు చేపడుతుందని, దీనిపై సరైన చర్చలు జరిపి సస్టయినబుల్ పద్దతులను సూచించాలని కోరారు. దీనిపైసరైన మార్గనిరేదశకత్వం అవసరంని, దీనివల్ల మంచి ఇళ్లు పేదలకు సమకూరుతాయన్నారు. దీనిపై మీ నుంచి మంచి ఆలోచనలు కావాలని, సమస్యలకు మంచి పరిషా ్కరలు చూపగలిగాలన్నారు. ఈ అంశంపై మీరు చక్కటి చర్చలు చేయాలని మీరు ఇక్కడ గడిపే సమయం చెరిగిపోలేని జ్ఞాపకంగా ఉంటుందని ఆశిస్తున్నానని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట,మార్చి28,(ప్రభాతవార్త):** పట్టణంలోని 20వ వార్డులో వైఎస్ఆర్ ఆసరా పథకం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవిందరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ 20వ వార్డులో మూడు సంవత్సరాలకు ఒక కోటి యాభైలక్షలు పైగా డ్వాక్రా మహిళలకు జగనన్న



ఆసరా పథకం ద్వారా ఇవ్వటం జరిగిందని అన్నారు. అనంతరం ముఖ్యమం త్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తులాబందుల మణిదీప్, జిలాని, బడేబాయ్, వసీమ్, దరియావలి, మాలతి, శ్యాం, మరియు ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాలో న్నారు.

## 10,11,12 వార్డులలో ఆసరా పథకం కార్యక్రమం

**చిలకలూరిపేటటౌన్,మార్చి28,(ప్రభాతవార్త):** పట్టణంలో 10,11,12 వార్డులలో ఆసరా పథకానికి సంబందించిన కార్యక్రమాన్ని 6వ సచివాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర మ్న్ షేక్ రఫాని అధ్యక్షత వహించారు. 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా పథకం క్రింద మూడు సంవత్సరాలలో



కోటి యాభేలక్షలకు పైగా లబ్దిని జగనన్న ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పురపాలక సంఘాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ఎడ్ల ఇందిరా, అక్కిరెడ్డి, మాలతి, శ్యాం, ఆర్పిలు, డ్వాక్రా సంఘాల మహిళలు, ఆర్పీలు, సచివాలయ సిబ బ్బంది పాల్గొ న్నారు.

## రాష్ట్రంలో గంజాయి పండిస్తున్నారు

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా పండిస్తున్నారని, గురజాల, విశాఖపట్నం వంటి ప్రాంతాలలో గంజాయి తోటలను అధికారులు గుర్తించారని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. గతంలో ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా ఉండేదన్నారు. మన రాష్ట్రం నుండి బియ్యం ఇతర రాష్ట్రాలతో పాటు దేశాలకు ఎగుమతి జరిగిందన్నారు. ప్రస్తుతం మాత్రం గంజాయి పంట ఎగుమతి అవుతుందని విమర్శించారు. అధికారపార్టీ నాయకులు గుట్కా, మైనింగ్, ఇసుక, మట్టి అమ్ముకుంటున్నారన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో కాంట్రాక్ట్ ఉద్యోగి గంజాయి సరఫరా చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని



ప్రశ్నించారు. మాజీ సిఎం చంద్రబాబు ఏపిని నెంబర్-1 గా నిలిపారని తెలిపారు. తక్షణమే ఇటువంటి సంఘటనలపై ముఖ్యమంత్రి, గవర్నర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రసాభాసగా మారిన సమావేశం

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** బైపాస్ రోడ్డుపై జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీటింగ్ రసాభాసగా సాగింది. రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా అధికారులు ఎందుకు మీటింగ్ పెట్టారని ప్రశ్నించారు. రైతులు కోర్టులకు వెళ్ళిన తర్వాత పిలిపించి మాట్లాడుతున్నారన్నారు. స్పష్టమైన హామీ ఇచ్చే వరకు భూముల్లో అడుగు పెట్టవద్దన్నారు. ఎలైన్‌మెంట్‌కు రైతులు వ్యతిరేకించినా ఎందుకు అధికారులు స్పందించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లపాటి రామారావు, గోపాల్‌రావు, కామినేని రామారావు, కేసానుపల్లి, జొన్నలగడ్డ, ఇస్సపాలెం, గుంటగార్లపాడు, రావిపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన జరుగుతుందని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్‌కుమార్, వర్కింగ్ అధ్యక్షులు గోదా జాన్‌పాల్ అన్నారు. ఈ నెల 30న ఛలో శృంగ వృక్షం పిలుపునిస్తున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో ఏ ప్రజలైతే వైకాపాకు మెజార్టీని ఇచ్చారో అదే ప్రజలపై దాడులు జరుగుతున్నాయన్నారు. దళిత, బలహీన వర్గాల వారిపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి ఓటమి ఏ విధంగా జరిగిందో అదే ఫలితాలు రాబోయే ఎన్నికల్లో కూడా వస్తాయన్నారు. నూకాలమ్మ జాతరలో ఒక బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని హత్య చేశారని తెలిపారు. ఈ కేసులో అధికారపార్టీకి చెందిన మంత్రి నిందితులను తప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, బ్రహ్మం, సీతయ్య, వెంకటేష్, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నియోజకవర్గ కన్వీనర్‌గా రంగిశెట్టి రామకృష్ణ

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** బిజెపి నియోజకవర్గ కన్వీనర్‌గా రంగిశెట్టి రామకృష్ణ నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఈ మేరకు ఆయనకు నియామకపత్రాలను అందజేశారు. సోమవారం నియోజకవర్గ కన్వీనర్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజుకు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలను రంగిశెట్టి రామకృష్ణ తెలియజేశారు.

## బాలుని పొట్ట నుండి తాళాలు తొలగించిన డాక్టర్ నిఖిలేష్

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :** బాలుని పొట్ట నుండి తాళం చెవులను డాక్టర్ యండమూరి నిఖిలేష్ వెలికితీశారు. వివరాలను వైద్యశాలలో మంగళవారం జరిగిన సమావేశంలో డాక్టర్ తెలియజేశారు. వినుకొండలోని ఇందిరానగర్‌కు చెందిన ఉప్పు బ్రహ్మం కుమారుడు ఆరు సంవత్సరాలు ఉన్న అరవింద్ ఆటలాడుతూ తాళం చెవిలను రెండు వారాల క్రితం మింగాడు. అశ్వార్ హాస్పటల్ చైర్మన్ డాక్టర్ నిఖిలేష్‌ను





బాలుని తల్లిదండ్రులు సంప్రదించారు. కడుపునొప్పి అధికంగా ఉండటంతో పరీక్షలు నిర్వహించగా పొట్టలో తాళాలు ఉన్నట్లు గుర్తించారు. తాళం చెవిలను శస్త్ర చికిత్స నిర్వహించి తొలగించారు. ఇటువంటి సందర్భంలో పేరుకు రంధ్రాలు పడే అవకాశం ఉంటుందని, ప్రాణపాయానికి కూడా దారి తీస్తుందన్నారు. పిల్లలు ఏవైనా మింగినప్పుడు వైద్యులను సంప్రదించాలని డాక్టర్ యండమూరి నిఖిలేష్ తెలియజేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట, మార్చి 28 ప్రభాతవార్త :**

రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పూనూరి కృష్ణకుమారి ఆధ్వర్యంలో సొలస గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కోటప్పకొండ ఆర్యవైశ్య అన్నదాన సత్రం ఛైర్మన్ ప్రవల్లిక సత్యం, చేగు వెంకటేశ్వరరావులు పాల్గొని 200 మందికి ఉచితంగా మందులు అందజేశారు. డాక్టర్ రజితవర్మ, డాక్టర్ బి.సాధిరెడ్డి, డాక్టర్ బి.నరేంద్ర పాల్గొని వైద్యసేవలను అందించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, శ్రీనివాసరావు, కృష్ణ, కృష్ణచైతన్య, షకీరా, బలచంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. డాక్టర్ అంజిరెడ్డి హాస్పటల్స్ సిబ్బంది వైద్యసేవలను అందించారు.



# దేశ చరిత్రలో నిలిచిపోయే వైద్య విధానం ఫ్యామిలి డాక్టర్

**చిలకలూరిపేట,మార్చి28,(ప్రభాతవార్త):** పేదలకు వరం ఫ్యామిలి డాక్టర్ దేశ చరిత్రలోనే నిలిచిపోయే వైద్యవిధానం అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని అన్నారు. సోమవారం సాయంత్రం ఫ్యామిలి డాక్టర్ వైద్యవిధానాన్ని అధికారికంగా ప్రారంభించబోతున్న నేపద్యంలో పల్నాడు జిల్లాకు సంబందించిన 104 సంచార వాహనాలను చీరాల రోడ్‌లో ఉన్న ప్రభుత్వ ఆసుప త్రి ప్రాంగణంలో మంత్రి విడదల రజిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో రాష్ట్రంలో ఈ కార్యక్రమం ప్రారంభం కానున్నదని ఆమె తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలి డాక్టర్ వైద్యవిధానం మన దేశ చరిత్రలోనే ఒక గొప్ప మైలురాయిగా నిలవబోతుందని, ఇందుకోసం ఇప్పటికే నూతన 104 వాహనాలను సమకూర్చామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 260 వాహనాలను సోమవారం జిల్లాల వారిగా ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 676 వాహనాలను ఉన్నాయని ఈరోజు 260 వాహనాలను అదనంగా విడుదల చేయటమైనదని అన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానం ట్రయల్‌రన్ విజయవంతంగా జరుగుతుందని చెప్పారు. దేశచరిత్రలో ఇది ఒక గొప్ప కార్యక్రమంగా ఖచ్చితంగా మిగిలిపోతు ందని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లను జగనన్న అందుబాటులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానంలో ఈ విలేజ్‌క్లీనిక్‌లు కీలకంగా మారనున్నాయన్నారు. ప్రతి వైఎస్ఆర్ విలేజ్‌క్లీనిక్ పరిధిలోని ప్రతి వైఎస్ఆర్ విలేజి క్లీనిక్ ఫరిదిలోని ప్రతి పిహెచ్‌సిలో ఇద్దరు డాక్టర్లు అందుబాటలో ఉండేలా నియామకాలు పూర్తి చేశామని తెలిపారు. వీరిలో ఒక డాక్టర్ ఖచ్చితంగా గ్రామలలో వైద్యసేవలు అందిస్తుంటారన్నారు.ముందే నిర్ణయించుకున్న షెడ్యుల్ ప్రకారం వైద్యులు గ్రామలలో 104 వాహనం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రతి గ్రామానికి నెలలో రెండుసార్లు వచ్చేలా కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఆయా గ్రామాలలో ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడం, ఉచితంగా చికిత్స అందించడం వైద్యుల విధి అన్నారు. ఏకంగా 14 రకాల టెస్ట్‌లను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రస్తుతానికి 67రకాల మందులు కూడా ఉచితంగానే అందచేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మందుల సంఖ్య 105కు చేరబోతుందని చెప్పారు. గర్బిణులు, బాలింతలు, శిశువులకు కూడా ప్రత్యేక వైద్యసేవలు ఫ్యామిలి డాక్టర్ వైద్య విధానంలో అందుతాయని తెలిపారు. డాక్టర్లు వారి పరిధిలోని పాఠశాలలు,అంగన్‌వాడి కేంద్రాలకు కూడా వచ్చి వైద్య సేవలు అందిస్తారని, మంచంపైనే వైద్యసేవలు పొందుతున్న వారి ఇళ్లకు నేరుగా వైద్యులు వెళ్లి తగిన చికిత్స అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యవివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేస్తారని తెలిపారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు వ్యవస్థ ద్వారా ఆరోగ్య వివరాల న్నింటిని పదిలపరుస్తారని పేర్కొన్నారు.కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యరంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి నిలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు డియంహెచ్‌ఓ శోభారాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## వైసిపి నాయకుడు మారబోయిన నాగరాజుకు పరామర్శ

**చిలకలూరిపేట,మార్చి28,(ప్రభాతవార్త):** వైసిపి పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మారుబోయిన నాగరాజు సతీమణి నాగమణి ఇటీవల మరణించిన విషయం విదితమే కాగా మంగళవారం రాత్రి రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని నాగరాజు నివాసానికి వెళ్లి నాగరాజును, కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఈ కార్య క్రమంలో ఆమెతోపాటు వైసిపి నాయకుడు విడదల గోపి, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని పరామర్శించారు.

## శింగరకొండలో హనుమాన్ చాలీసా నిర్వహణ

**అద్దంకి , మార్చి, 28 ప్రభాతవార్త :** సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయ అవరణలో మంగళవారం ఉదయం నైమీ శారణ్య ఫీఠాధిపతులు గౌరవనీయులు శ్రీ బాలబ్రహ్మానందసరస్వతీ హనుమాన్ చాలీసా సందర్భంగా శ్రీ ఆంజనేయ అవతార తత్వం గురించి ప్రశంగించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

## కమతేశ్వర ఆలయంలో ధ్వజస్థంభ మండల పూజ

**అద్దంకి , మార్చి, 28 ప్రభాతవార్త :**

అద్దంకి పట్టణంలోని కమతేశ్వర ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం జరిగి 40రోజులు పూర్తి అయిన సందర్భంగా మండలం పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవాదాయశాఖ ఇ.ఓ. కోటిరెడ్డి హాజరు అయ్యే పూజ యజ్ఞ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆనంతు మురళీమోహనరావు దంపతులు ఇ.ఓ.ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి బ్రహ్మానందం, చెన్నుపల్లి శ్రీనివాసాచారి, మల్లికార్జున, నరసింహాచారి, వీరా సుందరాచారి, వీరప్పయ్య, శర్మ, భుజంగరావు, సుబ్బారావుతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభామూర్తులకు ఘనంగా నివాళి

**అద్దంకి , మార్చి, 28 ప్రభాతవార్త :** వివిధ రంగాలలో తమ ప్రతిభను సాటిన ప్రతిభా మూర్తులకు మంగళవారం రాత్రి నిర్వహించిన సభలో పలువురు వక్తలు వారిని కొనియాడుతూ ఘనంగా నివాళులర్పించారు. ఎస్.బి.ఐ. రోడ్డులోని క్యూర్ అండ్ కేర్ హోమియో స్టోర్స్ అవరణలో ఎపిఎస్ఆర్‌టిసి రిటైర్డు ఎంప్లాయిస్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కొప్పోలు నరసింహారావు, ఈ కార్యక్రమం నిర్వహణకు సంబంధించి తన తండ్రి కొప్పోలు రంగయ్యగారి జ్ఞాపార్థం సహకరించారు. ఈసందర్భంగా వక్తలు, గురజాడ అప్పారావు, సావిత్రి భాయ్ పూలే, శోభన్‌బాబుల గురించి వక్తలు వారి ప్రతిభను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు. దేవపాలన, జ్యోతి చంద్రమౌళి, గాడేపల్లి దివాకర్ దత్తు, శ్రీలక్ష్మి, పిసిహెచ్ కోటయ్య, రామకోటి , కొప్పోలు నరసింహారావు, లేవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ముందుగా శోభన్‌బాబు, పూలే, గురజాడ చిత్రపటాలకు నివాళులర్పించారు.

## గ్రానైట్ కూలీ మృతి

**బల్లికురవ , మార్చి, 28 ప్రభాతవార్త :** మండలంలోని బల్లికురవ గ్రామ సీమపంలోని గ్రానైటీ కార్వీలో పనిచేస్తున్న లక్ష్మీనారాయణ (35) శ్రీకాకుళం జిల్లా నుండి వలస వచ్చి స్థానిక గ్రానైట్ క్వారీలో రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు. సోమవారం రాత్రి మద్యం మత్తులో తూగుతూ వచ్చి కింద పడిపోయాడు. గొంతు ఎండిపోయి మరణించి ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. వేమన తెలిపారు.

## జగనన్న కాలనీలోని ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం కావాలి

**గుంటూరు నగరపాలక సంస్థ, మార్చి 28, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లోని లేఅవుట్స్ వారీగా నోడల్,హౌసింగ్ అధికారులు ఇళ్ళ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని హౌసింగ్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులను నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు.కమీషనర్ తొలుత లే అవుట్స్ వారీగా ఇళ్ళ



నిర్మాణం ఏమేరకు పూర్తయింది.గ్రౌండ్‌లెవల్ ఎన్ని ఉన్నది,మౌలిక వసతులు,బిల్స్ చెల్లింపు,ఇసుక,సిమెంట్,ఇనుము లభ్యత తదితర అంశాలను అధికారులను,కార్యదర్శులను అడిగి తెలుసుకొని జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణపనులు వేగంగా జరగాలని,నిర్మాణ పనుల కాంట్రాక్ పొందిన కాంట్రాక్టర్లు అవసరమైన కార్మికులను సిద్ధంచేసుకోవాలన్నారు.లే అవుట్‌ల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తునా ్నమని లబ్ధిదారుల ఇళ్ళ నిర్మణం చేసుకునేలా సచివాలయ కార్యదర్శులు నోడల్ అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ ఎస్.ఈ.భాస్కర్,ఈఈలు సుందర్రామిరెడ్డి, కొండారెడ్డి,హౌసింగ్ ఈఈ శంకరరావు,నగరపాలక సంస్థ హౌసింగ్ డీఈఈలు,ఏఈలు పాల్గొన్నారు.

## కురుబ కురుమ కురువ'లను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త :**కురుబ కురుమ కురువ'లను ఎస్టీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో కుప్పం నుంచి కర్నూల్ వరకు 3 రోజుల నుండి ప్రయాణిస్తున్నామని, ఇందుకు అందరు తమ మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ కురుబ, కురుమ, కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జె శ్రీనివాసులు తెలిపారు. గత కొంతకాలం నుండి కర్ణాటక, తమిళనాడు, గోవా, కేరళలోని కురుబ కురుమలను ఎస్టీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో ఒత్తిడి చేయడంతో రాష్ట్ర ప్రభుత్వాలు కురుబ, కురుమలను గుర్తించి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కురుబ కురుమలను గురించి రాజకీయంగా రాజ్యసభ-1, ఎంపి-1, మంత్రి పదవి-2, ఎమ్మెల్యేలు, బిసి కమీషన్ మెంబర్, 3 కార్పోరేషన్ చైర్మనలకు అవకాశం కల్పించారన్నారు. కానీ రాయలసీమలో బిసిలలో అత్యధికమైన కురుబ కురుమ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీగా అవకావం ఇవ్వకపోవడంతో కురుబ, కురుమ యువత అసంతృప్తిగా ఉన్నదని, ఎస్టీలుగా మమ్మల్ని గుర్తించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపి యువత అధ్యక్షుడు కె.మోక్షిత్ పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డికి మెమోరాండం అందించిన ఏపి రెవెన్యూ జెఏసి

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త :** ఏపి రెవెన్యూ జెఏసి రాష్ట్ర చైర్మన్ వివిఎస్ దివాకర్ ఆధ్వర్యంలో ఏపి రెవెన్యూ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతుల సూరిబాబు, కార్యదర్శి సురేంద్ర, రాష్ట్ర కార్యవర్గం మంగళవారం సజ్జల రామకృష్ణారెడ్డిని గౌరవప్రదంగా కలసి మెమోరాండం అందించామని తెలిపారు. వారు తమ రిప్రజెంటేషన్‌లో ఉన్న సమస్యలను పరిశీలించి, సానుకూలంగా స్పందించారని రాష్ట్ర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అన్నారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో నెరవేరుస్తాని వాగ్దానం చేయగా, పుష్పగుచ్ఛం ఇచ్చి అసోసియేషన్ సభ్యులు తమకు కార్పోరేషన్ ఏరా ్పటు చేసి ప్రతి నెలా సక్రమంగా జీతాలు అందేలా చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా వుండాలి

**అద్దంకి , మార్చి, 28 ప్రభాతవార్త :**

విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా వుండాలని తమ ఉజ్వలభవిష్యత్తును కాపాడుకుంటూ ఉన్నతంగా ఎదగాలని అద్దంకి పట్టణ సి.ఐ. ఎం.రోశయ్య సూచించారు. అద్దంకి పట్టణంలోని హర్షిణి డిగ్రి కళాశాలలో సంకల్పం పేరుతో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు మంగళవారం జరిగింది. బాపట్ల జిల్లా ఎస్.పి. వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు సంకల్పం అనే పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాటం అనే నినాదంతో ఈ సదస్సును నిర్వహించారు.

ఈ సందర్భంగా సి.ఐ. రోశయ్య మాట్లాడుతూ కొన్ని ప్రాంతాలలోని విద్యసంస్థలలో వేళ్ళూనుకపోతున్న మారక ద్రవ్యాల వ్యసనాన్ని అరికట్టడమే లక్ష్యంగా సంకల్పం అనే పేరుతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా



పోరాటాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లాను గంజాయి, మారకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దే అందుకు బాపట్ల జిల్లా ఎస్పి వకుల్‌జిందాల్ సంకల్పం పేరుతో డ్రగ్స్‌కు వ్యతిరేక పోరాటం అనే నూతన అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సి.ఐ. వెల్లడించారు. ఈ సంకల్పాన్ని నేరవేర్చడంలో మొదట కాలేజిలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు, లక్ష్యాన్ని సాధించవచ్చుని లక్ష్యంతో ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలియజేసేందుకు ఒక డ్రాప్ బాక్స్‌ను ఏర్పాటు చేసినట్లు విద్యార్థులైన తల్లిదండ్రులైన కళాశాల యాజమాన్యం, సిబ్బంది, ఎవరైనా సమాచారాన్ని వ్రాసి ఆ బాక్స్‌లో వేస్తే ఆయా కళాశాలలో ఏర్పాటు చేస్తున్న డ్రగ్స్ వ్యతిరేక కమిటీ పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటుందని సి.ఐ. సూచించారు. డ్రగ్స్‌కు సంబంధించి పోస్టర్‌లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులు కొత్త స్నేహితులను పరిచయం చేసుకోవడానికి మత్తును అస్వాదించే అందుకు వాటిని బానిసలు కాకూడదని వీటి వాటకం వలన మెదడుపై, మానసిక, ఆరోగ్యం శరీరంలోని అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని సి.ఐ. వివరించారు. విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే దాని నుండి బయట పడటం అంత సులువు కాదని అన్నారు. డ్రగ్స్‌కు సంబంధించి సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని, ఆదే విధంగా ఎస్పి బాపట్ల హెల్ప్ లైన్ నెంబరు 8333813228కు,ఎస్.ఇ.బి టోల్‌ఫ్రీ నెంబరు 14500కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆలా తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా వుంచబడతాయని ఆయన తెలిపారు. డ్రగ్స్ లేని సమాజాన్ని స్థాపిస్తామని ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## శేషయ్యకు చైతన్య పరామర్శ

**అద్దంకి , మార్చి, 28 ప్రభాతవార్త :**

పట్టణంలోని కాకానిపాలెంకు చెందిన పి. శేషయ్య ఒంగోలు లోని లక్ష్మీసూపర్‌స్పెషల్టీ హస్పటల్‌లో చికిత్స పొందుచుండగా అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య మంగళవారం పరామర్శించారు, ఆయన వెంట సందిరెడ్డి రమేష్, కన్నెబోయిన బాలవీరయ్య, తదితరులు వున్నారు.

## నేడు అద్దంకి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం

**అద్దంకి , మార్చి, 28 ప్రభాతవార్త :**

అద్దంకి మున్సిపాలిటీ బడ్జెట్ సమావేశం బుధవారం మున్సిపల్ సమావేశ హాలులో చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ టి. రవికుమార్ తెలియజేశారు.

## గుడిపాడులో గడప గడపకు మనప్రభుత్వ కార్యక్రమం

**కొరిశపాడు , మార్చి, 28 ప్రభాతవార్త :**

ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని పి. గుడిపాడు గ్రామములో రెండవ రోజున గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బాచిన కృష్ణచైతన్య



గ్రామములో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, ఆయా గృహాల వారికి ప్రభుత్వం నుండి వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ సర్పంచ్ తాడి ఆదిలక్ష్మి, ఎంపిపిసాధినేని ప్రసన్నాకుమారి, వైసిపి నాయకులు జంపు హరిబాబు, రావి శ్రీధర్, కృష్ణ, సోమారెడ్డి, రావూరు సుందరబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్ధికాభివృద్ధికి జగనన్న పథకాలు దోహదపడుతున్నాయి

**కొరిశపాడు , మార్చి, 28 ప్రభాతవార్త :**

మహిళల ఆర్ధికాభివృద్ధికి జగనన్న ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయని అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. మంగళవారం మండలంలోని మేదరమెట్ల గ్రామములో వ్యవసాయ మార్కెట్ అవరణ లో వైఎస్ఆర్ ఆసరా మూడవ విడత పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని మొత్తం 10557 గ్రూపులకు 8కోట్ల 48లక్షల 54వేల



రూపాయాల చెక్కును చైతన్య అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ప్రసన్నాకుమారి, వెలుగు ఎపిఎం అరుణ, మేదరమెట్ల సర్పంచ్ బి. ఎలిశమ్మ, వైసిపి నాయకులు జంపు హరిబాబు, మాజీ ఎంపిపి అంజిరెడ్డి, డ్వాక్రమహిళలు పాల్గొన్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14